Publsihed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily


www.prajabhoomi.com





అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 04 | సంచిక : 38 | శనివారం | ఆగస్టు 15, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 04 | Issue No : 38 | Saturday | 15 AUGUST 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana




# తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలి



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

రాష్ట్రంలో వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వల్ని, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జల వనరుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

## వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ

- నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి
- డేటా సెంటర్లకు నీటి సీటి సరఫరాపై దుష్ప్రచారం
- అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం
- జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాధాన్యతా క్రమంలో చేపట్టనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల, తాగు నీటి సరఫరా నిర్వహణ ప్రణాళిక, జలధార- జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు జల వనరుల శాఖ సీఎంకు తెలియచేసింది.

2 లో



## తమిళనాడు ప్రభుత్వం, సీఎం విజయ్‌కి సుప్రీంకోర్టులో బిగ్ రిలీఫ్!

- కరూర్ తొక్కిసలాట ఘటనలో పలువురి మృతి
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని విజయ్ ప్రభుత్వ నిర్ణయం
- ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేస్తూ మద్రాస్ హైకోర్టు తీర్పు
- హైకోర్టు తీర్పును తప్పుబట్టిన సుప్రీంకోర్టు

వివరాలు 2లో..




## ఢిల్లీ హైకోర్టు, విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

- ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు
- రంగంలోకి దిగిన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లు, డాగ్ స్క్వాడ్‌లు
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇప్పటికే ఢిల్లీ వ్యాప్తంగా భారీ భద్రత

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముంగిట తీవ్ర కలకలం రేగింది. వేడుకలకు ఒక్క రోజు ముందే ఢిల్లీ హైకోర్టుతో పాటు ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు సందేశాలు రావడం భద్రతా దళాలను తీవ్ర అప్రమత్తం చేసింది.

- మిగతా 2లో..

## హద్దులు దాటొద్దు, భాష జాగ్రత్త!


### జనసైనికులకు మరోసారి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం

- సోషల్ మీడియా వాడకంపై జనసేన శ్రేణులకు పవన్ కల్యాణ్ మార్గదర్శకాలు
- వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం వాడొద్దని స్పష్టం
- కూటమి ప్రభుత్వ స్ఫూర్తికి అనుగుణంగా వ్యవహరించాలని సూచన
- పార్టీ క్రమశిక్షణ, అంతర్గత విషయాలపై 9 కీలక మార్గదర్శకాలు జారీ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

సోషల్ మీడియా వేదికగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వైఖరిపై జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. పార్టీ నేతలు, జనసైనికులు, వీర మహిళలు పోస్టులు పెట్టేటప్పుడు, వివిధ అంశాలపై స్పందించేటప్పుడు భాష విషయంలో సంయమనం పాటించాలని, పరిధి దాటవద్దని ఆయన స్పష్టంగా దిశానిర్దేశం చేశారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం మాట్లాడటం, అసభ్య పదజాలం ఉపయోగించడం సరికాదని స్పష్టం చేశారు.

2 పేజీలో..





## సీదిరి అప్పలరాజుకు భారీ ఊరట..

- బెయిల్ మంజూరు
- సీదిరి కొడుకు చేసినన బైక్ యాక్సిడెంటులో ఒక వ్యక్తి మృతి
- కేసులో ఆధారాలు తారుమారు చేసేందుకు యత్నించారంటూ సీదిరిపై కేసు
- 23 రోజులుగా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సీదిరి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : తన కుమారుడు చేసిన బైక్ యాక్సిడెంట్ లో ఒక వ్యక్తి మరణించిన కేసులో ఆధారాలను తారుమారు చేసేందుకు యత్నించినట్టు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటూ రిమాండ్‌లో ఉన్న వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు న్యాయస్థానంలో ఊరట లభించింది. శ్రీకాకుళం జిల్లా సోంపేట కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సీదిరి అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ ప్రయాణిస్తున్న బైక్ ఢీకొని దానయ్య అనే ఒక గొర్రెల కాపరి మృతి చెందిన ఘటనలో సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారనే ఆరోపణలతో ఆయనపై కేసు నమోదైంది.

2 పేజీలో..

## అగ్నిమాపక శాఖకు అధునాతన వాహనాలు

- రూ.40 కోట్లతో 58 ఫైర్ ఫైటింగ్ వాహనాలు ప్రారంభించిన ముఖ్యమంత్రి



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: అగ్నిప్రమాదాలు, విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు అగ్నిమాపకశాఖను మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేసిన సుమారు రూ.40 కోట్ల విలువైన 58 అగ్నిమాపక వాహనాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.

సీడ్ యాక్సెస్ రోడ్డులో ఫైర్ సేఫ్టీ వాహనాలకు సీఎం జెండా ఊపారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఆ వాహనాల ప్రత్యేకతలను సీఎంకు వివరించారు. అలాగే గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులకు ఉపయోగపడేలా.

2 లో



## విద్యుత్ దీపాల అలంకరణతో నగరంకు మరింత శోభ

### ఆకట్టుకుంటున్న అసెంబ్లీ, సచివాలయ భవనాలు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ, సచివాలయ భవనాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ప్రతిబింబించేలా సచివాలయంలోని ఐదు భవనాలను ప్రత్యేక విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దారు.అసెంబ్లీ భవనాన్ని సైతం

- మిగతా 2లో..

## రేషన్ కార్డులపై 'స్మార్ట్' రాజకీయం..




- మోదీ ఫొటో ఎందుకు లేదంటూ బీజేపీ ఫైర్!
- ఆగస్టు 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- సంగారెడ్డిలో కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- కార్డుపై రేవంత్, ఉత్తమ్ ఫొటోలు మాత్రమే
- మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ ఆగ్రహం
- కేంద్రం బియ్యం ఇస్తున్నప్పుడు ప్రధాని ఫొటో ఎందుకు లేదని ప్రశ్న

ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ :

తెలంగాణలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధమైంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న సంగారెడ్డి వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు కార్డులు పంపిణీ చేయనున్నారు. అయితే పంపిణీకి ముందే కార్డులపై రాజకీయ వివాదం మొదలైంది.

**కార్డుపై ఇద్దరి ఫొటోలే..** ప్రభుత్వం విడుదల చేసిన స్మార్ట్ రేషన్ కార్డు నమూనాలో సీఎం రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలు ఉన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ బియ్యంలో కేంద్రం కీలకంగా నిధులు సమకూరుస్తున్నప్పుడు ప్రధాని ఫొటో ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు.

**బీజేపీ నేతల ఆగ్రహం :** ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రం అందిస్తున్న రేషన్ బియ్యంపై రాష్ట్ర ప్రభుత్వం తమ ప్రచారం కోసం సీఎం, మంత్రి ఫొటోలు పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. పేదలకు ఉచిత బియ్యం అందించడంలో కేంద్రం పాత్రను గుర్తించాలని డిమాండ్ చేశారు.

**'కార్డుల పంపిణీ ఆపాలి' :** మరో ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భవిష్యత్తులో ప్రభుత్వం మారితే మళ్లీ కొత్త కార్డులు ఇవ్వాల్సిన పరిస్థితి

2 పేజీలో..

## నిబంధనల ప్రకారమే శ్రీశైలం నీటి వినియోగం

### నిమ్మల రామానాయుడు

- ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య 66:34 నిష్పత్తిలోనే నీటి పంపకాలు జరగాలన్న నిమ్మల
- ఏపీ అభ్యంతరాలను ఇప్పటికే జీఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లామని వెల్లడి
- నిబంధనల ప్రకారమే రెండు రాష్ట్రాలు వ్యవహరించాలన్న నిమ్మల




ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలపై ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. నిబంధనలకు లోబడే ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం నీటిని వినియోగించుకుంటోందని ఆయన స్పష్టం చేశారు.రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల సమస్యలను పరిష్కరించుకోవడానికి గోదావరి నదీ యాజమాన్య బోర్డు (GRMB), కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (KRMB) సమావేశాలు ఎంతో కీలకమని మంత్రి పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య 66:34 నిష్పత్తిలోనే నీటి పంపకాలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ వైపు నుంచి ఉన్న అభ్యంతరాలను ఇప్పటికే జీఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. జీఆర్ఎంబీ నిబంధనల

2 లో..

# తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలి

ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు శరవేగంగా చేపట్టామని వివరించారు. ఇటీవల 14 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాలు గోదావరికి వచ్చినా ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగించినట్లు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రహదారులతో పాటు డ్యామ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల పనులు కూడా చేపట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు సమీపంలో గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్ ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి కల్లా విశాఖ వరకూ ఎడమ కాలువ బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈలోగా అనకాపల్లి వరకూ ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీటిని నింపాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పోలవరం కుడి ఎడమ కాలువల్లో 17,500 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా పనులు చేయాలని



స్పష్టం చేశారు. రెండు కాలువలకూ మంచి పేర్లను సూచించాలని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సమీపంలోని ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవటంతో పాటు పర్యాటకం గానూ తీర్చిదిద్దాలన్నారు.

**డేటా సెంటర్లకు 3.5 టీఎంసీల నీరు చాలు**

డేటా సెంటర్లకు నీటి అవసరాలపై కొందరు లేనిపోని విమర్శలు చేస్తున్నారని.. మొత్తంగా వాటికి 3.5 టీఎంసీల నీరే సరిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో తాగు నీటికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఆ తదుపరి పారిశ్రామిక అవసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ సీజన్ లో ఆరు తడి పంటలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగేలా జల ధార- జల హారతి పనుల్ని కొనసాగించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పుష్కలంగా నీటి వనరులు ఉన్న రాష్ట్రంగా గోదావరి నీటిని అటు ఉత్తరాంధ్రకు, ఇటు కృష్ణా డెల్టా ప్రాంతానికి అవసరమైనంత మేర నీరు తీసుకునే ఆస్కారం ఉందన్నారు. విశాఖ నుంచి అమరావతి వరకూ అంతర్గత జల రవాణా మార్గాలతో అనుసంధానించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల శాఖ ఆధీనంలో ఉన్న భూముల్ని సద్వినియోగం చేసుకునే అవకాశాలను అధ్యయనం చేయాలని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయటంతో పాటు నిర్వాసితుల సమస్యల్ని కూడా మానవతా దృక్పథంతో పరిష్కరించాలన్నారు. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోకా పూర్తి చేయాలన్నారు. దీనికోసం నెల వారీ లక్ష్యాలను నిర్దేశించు కోవాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఆయకట్టుకు నీరిచ్చే అంశాన్ని కూడా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ, సీఈలు హాజరయ్యారు.

## సంపాదకీయం

### దేశవిభజన ఒక చీకటి అధ్యాయం !


స్వాతంత్ర్యం తెచ్చామని కాంగ్రెస్ నేతలు ఇప్పటికీ చంకలు గుద్దుకుంటుంటారు. స్వాతంత్ర్య పోరాటంలో తామే పాల్గొన్నామన్న భావన వ్యాప్తి చేయడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలనుకుంటారు. నిజానికి ఎందరో మహానుభావులు ఉద్యమించారు. లక్షల మంది అసువులు బాసారు. అన్నింటికి మించి కాంగ్రెస్ చేసిన దుర్మార్గం కారణంగా దేశం రెండు ముక్కలయ్యింది. లక్షలాది మంది శవాల మీద జెండా ఎగరేశారు. ఓ రకంగా ఆగస్ట్ 14 , 1947 కాళరాత్రి అని చెప్పకతప్పదు. 1947 ఆగస్టు 14 ఉదయం. ఒకవైపు కరాచీలో పాక్ అనే కొత్త దేశం పురుడుపోసుకుంటోందన్న సంబరాలు, మరోవైపు ఢిల్లీలో దశాబ్దాల పారతంత్రం వీడి స్వాతంత్ర్యపు వెలుగులు విరజిమ్మబోతున్నాయన్న సంబరం..కానీ, పంజాబ్, బెంగాల్‌లలోని లక్షలాది ఇళ్లలో మాత్రం హర్షాతిరేకాలు లేవు.. కేవలం కంటిమీద కునుకు లేని భయం, గుండెల్ని పిండేసే అనిశ్చితి మాత్రమే అక్కడి ప్రజల్లో కనిపించింది. దానికి కారణం తెల్లారితే తమ ఊరు, తమ ఇల్లు ఏ దేశంలో ఉంటాయో అక్కడ ఎవరికీ తెలియని దుర్భరమైన పరిస్థితి. సరిహద్దులను నిర్ణయించే బాధ్యతను బ్రిటీష్ న్యాయవాది జాన్ రెడ్‌క్లిఫ్‌కు అప్పగించినప్పటికీ, ఆయన గీసిన ఆ వినాశకరమైన గీత ఆగస్టు 14న బయటకు రాలేదు. ఆ తుది నిర్ణయాన్ని ఆగస్టు 17 వరకు దాచిపెట్టారు. అంటే అర్ధరాత్రి రెండు దేశాలు స్వతంత్రంగా మారినప్పటికీ, వేలాది కుటుంబాలకు తమ సొంత ఇల్లు భారత్‌లో ఉందో, పాకిస్థాన్‌లో ఉందో తెలియని ఒక విచిత్రమైన, విషాదకరమైన పరిస్థితిలో7 ఉండిపోయారు. విభజన ప్రకటన ఇరు ప్రాంతాల ప్రజల్లో తీవ్ర ఆవేదన, ఆందోళన నింపింది. అందుకే ఆగస్టు 14 భారత దేశానికి ఒక చీకటి రోజుగా పరిగణిస్తారు. ఇది స్వాతంత్ర్యం తీసుకుని వచ్చిన దానికన్నా పెను విషాదాన్ని నింపింది. ఒక రకంగా చెప్పాలంటే 1947 ఆగస్టు 14 రాత్రి కేవలం భారత్‌ను చీల్చడానికి ఉద్దేశించిన రోజుగానే చూడాలి. దేశాలను విభజించడానికి గీసిన గీతకు ఆనాటి పెద్దలు అంగీకారం తెలపడం నేటికీ జీర్ణించుకోలేని చరిత్రగా మిగిపోతుంది. విభజనకు గీసిన ఒక గీత మధ్య అసలు మనిషి ఎక్కడ నిలబడ్డాడనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలి పోయింది. ఈ చారిత్రక ఘట్టాన్ని అర్థం చేసుకోవాలంటే ముందుగా ఆగస్టు 14న కరాచీలో ఏం జరిగిందో చూడాలి. ఆ రోజు ఉదయం 9 గంటలకు సింధ్ అసెంబ్లీ భవనం బయట ఉత్సాహంతో జనం కిక్కిరిసిపోయారు. మహమ్మద్ అలీ జిన్నా, లార్డ్ మౌంట్‌బాటన్ ఒకే రాచరికపు బగ్గీలో అక్కడికి చేరుకున్నారు. కరాచీలోని రాజ్యాంగ పరిషత్ ప్రత్యేక సమావేశంలో అధికార మార్పిడి పక్రియ అధికారికంగా ముగిసింది. అయితే, మౌంట్‌బాటన్‌కు అక్కడ ఎక్కువ సేపు గడిపే వ్యవధి లేదు. మధ్యాహ్నం 2 గంటలకే ఆయన ఢిల్లీకి పయనమయ్యారు. ఎందుకంటే అదే రోజు అర్ధరాత్రి భారత్ స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన పాల్గొనాల్సి ఉంది. ఇక, కరాచీలో సంబరాలు ముగిసి ఢిల్లీలో అర్ధరాత్రి వేడుకలకు వేదిక సిద్ధమవుతుంటే, పంజాబ్‌లో మాత్రం సరిహద్దు రక్తసిక్తమయ్యింది. విభజన వార్త కేవలం పత్రికలకే పరిమితం కాకుండా ప్రజల గుమ్మాల ముందుకు వచ్చింది. హిందువులు, ముస్లింలు, సిక్కులు తమ ఇళ్లను వదిలి వెళ్లాలో వద్దో తెలియక కొట్టుమిట్టాడారు. పంజాబ్‌లో రైళ్లు నడుస్తున్నాయి, కానీ అవి కేవలం ప్రయాణికులను మాత్రమే కాక, ముక్కలైన జీవితాలను మోసుకెళుతున్నాయి. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 8 మధ్య దాదాపు ఏడు లక్షల మంది శరణార్థులు రైళ్ల ద్వారా సరిహద్దులు దాటారని అంచనా. కానీ, అసలు భయానక దృశ్యం ఆగస్టు 17 తర్వాత మొదలైంది. రెడ్‌క్లిఫ్ లైన్ బహిర్గతమయ్యాక, తమ ఊరు పరాయి దేశంలోకి వెళ్లిపోయిందని తెలిసిన దాదాపు 1.5 కోట్ల మంది ప్రజలు కాలినడకన, బస్సుల్లో, రైళ్లలో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని సరిహద్దులు దాటడం ప్రారంభించారు. మార్గమధ్యంలో శరణార్థుల కాఫిలాలు, రైళ్లపై దాడులు జరిగాయి. దహనమైన, నిశ్శబ్దంగా శవాల దిబ్బగా మారిన రైళ్లు స్టేషన్లకు చేరుకున్నాయి. ఈ హింసలో 5 నుంచి 10 లక్షల మంది లేదా కొన్ని అంచనాల ప్రకారం 15 నుంచి 20 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 75 వేల మంది మహిళలు కిడ్నాప్‌లు, లైంగిక హింసకు గురయ్యారు. దేశమంతా ఒకవైపు పండుగ వాతావరణం, మరోవైపు రక్తపాతంతో అల్లకల్లోలంగా ఉంటే, మహాత్మా గాంధీ మాత్రం ఈ వేడుకలకు చాలా దూరంగా కలకత్తాలోని బెలియాఘాటాలో ఉన్న హైదరీ మంజిల్‌లో ఉన్నారు. కలకత్తాలో ఆగస్టు 16-18 మధ్య జరిగిన హింసలో 4,000 మందికి పైగా చనిపోయిన వేళ, గాంధీ అక్కడే ఉండి శాంతి కోసం నిరాహార దీక్షలు చేపట్టారు. బ్రిటిష్ పాలన అధికారికంగా అంతమై, కొత్త పతాకం ఎగిరింది. కానీ, ఆ వెలుగుల వెనుక దట్టమైన చీకటి దాగి ఉంది. ఒకవైపు అధికార మార్పిడి, మరోవైపు కోట్ల మంది నిరాశ్రయుల కాళ్ల నడకలు..శాల దిబ్బలు వంటివన్నీ కళ్లముందు కదలాడాయి. జిన్నా ఎత్తులకు లొంగిపోవడంతో దేశం భారీ మూల్యం చెల్లించుకుంది. గాంధీ, నెహ్రూలు ప్రేక్షకపాత్ర వహించారు. మారణహోమాన్ని ఆపలేక పోయారు. ప్రజలను నడివీధుల్లో నిరాశ్రయులను చేశారు. ఇప్పటికీ అనేక కుటుంబాలు ఆ క్షోభ నుంచి కోలుకోలేదు. స్వాతంత్ర్యం తెచ్చామని ప్రగల్భాలు పలుకుతున్న నేటి కాంగ్రెస్ నేతలు ఆనాటి మారణహోమానికి సమాధానం చెప్పగలరా? ఈ విభజన కేవలం కాంగ్రెస్ లొంగుబాటు తీరు వల్లే అని ప్రపంచానికి తెలియదా? దేశాన్ని ఐక్యంగా ఉంచడంలో విఫలమైన ఆనాటి కాంగ్రెస్ నాయకత్వాన్ని ఏమనాలి? ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలుగానే ఉన్నాయి.

# హద్దులు దాటొద్దు, భాష జాగ్రత్త!

ఈ మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో, ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న తరుణంలో పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా వ్యవహరించాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాలో మాట్లాడే సమయంలో పార్టీ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

**జనసేన శ్రేణులు పాటించాల్సిన 9 మార్గదర్శకాలు :**

1. వ్యక్తిగత విషయాలు, వ్యక్తిగత దూషణల జోలికి వెళ్లవద్దు.
2. పార్టీల సిద్ధాంతాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా స్పందించాలి.
3. ఏదైనా విషయం మీద మాట్లాడే సమయంలో ఆవేశాలకు లోను కావద్దు. అసభ్య పదజాలాన్ని వాడవద్దు.
4. మహిళలను గౌరవించి మాట్లాడాలి.
5. పార్టీ అంతర్గత అంశాల పట్ల సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారం



మాట్లాడరాదు. పార్టీ భావజాలాన్ని కించపరిచేలా మాట్లాడే వారిని పార్టీ ఉపేక్షించదు.

6. పార్టీ క్రమశిక్షణకి విఘాతం కలిగించేలా, జనసైనికుల్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండండి. వారి ప్రభావానికి లోను కావొద్దు.
7. కూటమి ప్రభుత్వ స్ఫూర్తిని నిలబెట్టేలా మాట్లాడాలి.
8. రాజకీయ శత్రువుల సోషల్ మీడియా ప్రచార వలలో పడొద్దు. పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించే కుట్రలను తిప్పికొట్టాలి.
9. పార్టీ అభ్యున్నతి, పార్టీ కోసం కష్టించి పనిచేసే జన సైనికులు, వీర మహిళల సంక్షేమం ఎల్లప్పుడూ అధ్యక్షుల వారి దృష్టిలో ఉంటుంది. సోషల్ మీడియాలో రకరకాల విష ప్రచారాలను తిప్పి కొట్టండి.

రాజకీయ ప్రత్యర్థులు సోషల్ మీడియా ద్వారా పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించేందుకు చేసే ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి కుట్రలను తిప్పికొట్టాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. పార్టీ క్రమశిక్షణే అత్యంత కీలకమని, దానికి విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఈ ప్రకటన ద్వారా పార్టీ అధిష్ఠానం గట్టి హెచ్చరికలు పంపింది.ఇటీవల ఒంగోలులో టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డిల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం నడిచిన నేపథ్యంలో, పవన్ కల్యాణ్ తాజా మార్గదర్శకాలు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.



## సీదిరి అప్పలరాజుకు భారీ ఊరట..

ఈ కేసు విచారణలో భాగంగా జులై 22న పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. దాదాపు 23 రోజుల పాటు ఆయన జిల్లా జైల్లోనే రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ మధ్య కాలంలో పలుమార్లు బెయిల్ పిటిషన్ విచారణకు వచ్చినప్పటికీ కోర్టు తీర్పును వాయిదా వేస్తూ వచ్చింది. అలాగే కాశీబుగ్గ పోలీసులు ఆయన్ను విచారణ నిమిత్తం కస్టడీకి కోరగా న్యాయస్థానం ఆ విజ్ఞప్తిని నిరాకరించింది. తాజాగా సోంపేట కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో దాదాపు మూడు వారాల తర్వాత ఆయన బయటకు రానుండటంతో వైసీపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

# అగ్నిమాపక శాఖకు అధునాతన వాహనాలు

ప్రమాద ప్రాంతాలకు వేగంగా చేరుకుని తక్షణమే అగ్నిమాపక సేవలు అందించేలా రూ.18.68 కోట్ల విలువైన 25 అధునాతన అగ్నిమాపక వాహనాలు అందుబాటులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. పెద్ద అగ్నిప్రమాదాల సమయంలో నిరంతర నీటి సరఫరాకు ఉపయోగపడేలా రూ.14.79 కోట్ల విలువైన 20 వాటర్ బౌజర్లను సిద్దంగా ఉంచుకున్నామని సీఎంకు అధికారులు చెప్పారు. ఒక్కో వాటర్ బౌజర్ 14 వేల లీటర్ల నీటిని తరలించే సామర్థ్యం కలిగి ఉంటాయని... పట్టణ, పారిశ్రామిక ప్రాంతాల్లో మంటలను అదుపు చేయడంలో ఇవి కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. ఇరుకైన, రద్దీగా ఉండే ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకునేలా రూ.6.37 కోట్ల విలువైన 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్ ఫైటింగ్ వాహనాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మొత్తం రూ.252.86 కోట్ల వ్యయంతో దశలవారీగా ఆధునిక వాహనాలు, పరికరాలను సమకూరుస్తున్నాం. తొలిదశలో రూ.33 కోట్ల వ్యయంతో 65 అగ్నిమాపక వాహనాలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చాం. రెండో దశలో రూ.40 కోట్లతో 58 వాహనాలను ఇప్పుడే ప్రారంభించుకున్నాం. ఇక త్వరలో మూడో దశలోనూ మరిన్ని అగ్నిమాపక వాహనాలు, ఫైర్ ఫైటింగ్ పరికరాలను అందుబాటులోకి తీసుకురానున్నాం. వీటితో పాటు ఫైర్ స్టేషన్లల్లో మౌలిక వసతులపైనా ప్రత్యేక దృష్టి సారించాం. రాష్ట్రంలో 17 కొత్త ఫైర్ స్టేషన్ భవనాల నిర్మాణం జరుగుతుండగా, ఒక్కో భవనానికి రూ.2.25 కోట్ల చొప్పున ఖర్చు



పెడుతున్నాం. వీటిలో ఆరు భవనాల నిర్మాణం పూర్తయింది. మరో 36 ఫైర్ స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా అగ్నిమాపక సేవల మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులపై 'స్మార్ట్' రాజకీయం..




వస్తుందని వ్యాఖ్యానించారు. ఎంపీ రఘునందన్‌రావు సైతం ప్రధాని ఫొటో లేకుండా కార్డుల పంపిణీ నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

**సంగారెడ్డి సభపై ఉత్కంఠ :** ఒక్కో లబ్ధిదారుడికి అందే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం ఇస్తోందని రఘునందన్‌రావు పేర్కొన్నారు. మోదీ ఫొటో లేకపోవడం కేంద్రాన్ని అవమానించడమేనని ఆరోపించారు. సంగారెడ్డి సభలో నిరసనల నేపథ్యంలో ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే బీజేపీని బాధ్యులను చేయొద్దని హెచ్చరించారు. దీంతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.

# తమిళనాడు ప్రభుత్వం, సీఎం విజయ్‌కి సుప్రీంకోర్టులో బిగ్ రిలీఫ్!

- కరూర్ తొక్కిసలాట ఘటనలో పలువురి మృతి
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని విజయ్ ప్రభుత్వ నిర్ణయం
- ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేస్తూ మద్రాస్ హైకోర్టు తీర్పు
- హైకోర్టు తీర్పును తప్పుబట్టిన సుప్రీంకోర్టు

**తమిళనాడు :** తమిళనాడులోని కరూర్ తొక్కిసలాట దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేస్తూ గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు తాజాగా స్టే విధిస్తూ కీలక



ఆదేశాలు ఇచ్చింది.మద్రాస్ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ పార్డీవాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ... ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలను ప్రశ్నించడానికి పిటిషనర్లకు గల హక్కును నిలదీసింది. దారుణమైన ఘటనలో కుటుంబానికి ఆసరాగా ఉండే ఏకైక వ్యక్తి చనిపోయినప్పుడు, వారి పిల్లలకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వడంలో ఎలాంటి తప్పు లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ స్టే ఉత్తర్వులతో బాధితుల కుటుంబాలకు ఉద్యోగాలు అందించే ప్రక్రియకు మళ్లీ మార్గం సుగమమైంది, ఇది ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వానికి పెద్ద ఊరటగా నిలిచింది.

## విద్యుత్ దీపాల అలంకరణతో నగరంకు మరింత శోభ

వివిధ రకాల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో భవన సముదాయం విద్యుత్ కాంతులతో మిరుమిట్లు గొలుపుతోంది. అసెంబ్లీ, సచివాలయ ప్రాంగణాల్లోని రహదారులకు ఇరువైపులా, సెంట్రల్ పార్కులో వివిధ రంగులతో కూడిన ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. దీంతో మొత్తం ప్రాంగణం విద్యుత్ వెలుగులతో శోభాయమానంగా మారి పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. విజయవాడలోని లోక్ భవన్, ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, ప్రకాశం బ్యారేజ్, ప్రఖ్యాత ఉండవల్లి గుహలు, ఇతర చారిత్రక ప్రాముఖ్యత కలిగిన భవనాలు, ప్రముఖ కట్టడాలను సైతం విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఈ ప్రత్యేక విద్యుత్ అలంకరణలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ, సచివాలయ భవనాలకు మరియు నగరానికి మరింత శోభను తీసుకువచ్చాయి.



# ఢిల్లీ హైకోర్టు, విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌తో పాటు విమానాశ్రయ అధికారులకు వచ్చిన ఈ బెదిరింపు లేఖలతో పోలీసులు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లు, డాగ్ స్క్వాడ్‌లు వెంటనే రంగంలోకి దిగాయి. హైకోర్టు ఆవరణ, విమానాశ్రయ ప్రాంగణాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తూ సోదాలు చేపట్టాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇప్పటికే రాజధాని వ్యాప్తంగా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేయగా, ఈ బెదిరింపులతో సున్నితమైన ప్రభుత్వ భవనాలు, ఎయిర్‌పోర్ట్, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రాంతాల వద్ద నిఘాను మరింత కట్టుదిట్టం చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యగా అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో తనిఖీలను తీవ్రతరం చేసినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు.

## నిబంధనల ప్రకారమే శ్రీశైలం నీటి వినియోగం

ప్రకారమే రెండు రాష్ట్రాలు పరస్పరం వ్యవహరించాలని సూచించారు. ఇదే క్రమంలో గోదావరి – కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టుపై కూడా ఆయన మాట్లాడారు. ఈ అనుసంధానానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని అన్నారు.



# పెడదోవ పట్టిన కన్నకొడుకులు

**తట్టుకోలేక మాతృమూర్తి ఆత్మహత్య**

రంగారెడ్డి, నగరంలోని కూకట్‌పల్లిలో విషాద ఘటన చోటు చేసుకుంది. కన్న కొడుకులిద్దరూ పెడదోవ పట్టడంతో ఆ తల్లి తీవ్ర మానసిక వేదనకు గురై బలవన్మరణానికి పాల్పడ్డారు. ఒక కొడుకు తండ్రిని చంపి జైలులో ఉండగా, మరో కొడుకు గంజాయికి బానిసయ్యాడు. ఇలా చేతికి అందివచ్చిన కొడుకులిద్దరూ పెడదోవ పట్టడంతో తట్టుకోలేక పోయిన తల్లి ఆత్మహత్య చేసుకుంది. రంగారెడ్డి జిల్లా జన్వాడకు చెందిన తిరుపతి రవీందర్ భార్య సుధ. కేపీహెచ్‌బీ సర్దార్ పటేల్ నగర్‌లోని ఓ ప్రైవేటు హాస్టల్‌లో హౌస్ కీపింగ్‌లో పనిచేస్తున్న సుధ.. అక్కడే ఓ గదిలో నివాసం ఉంటోంది. ఈమెకు ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు కొన్నేళ్ల కిందట తండ్రిని చంపిన కేసులో చర్లపల్లి జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. అలాగే చిన్న కొడుకు గంజాయికి బానిసై నిత్యం తల్లిని వేధింపులకు గురిచేసేవాడు. దీంతో మనోవేదనకు గురైన సుధ ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమాజంలో చెడు వ్యసనాలు, పెడదోవ పడుతున్న యువత వల్ల కుటుంబాలు ఏ విధంగా కూలిపోతున్నాయో చెప్పడానికి ఈ ఘటన ఒక సజీవ సాక్ష్యం. కన్నబిడ్డల బాధ్యతారాహిత్యం, మత్తు పదార్థాల మహమ్మారి ఒక అమాయక తల్లి ప్రాణాన్ని బలితీసుకోవడం సమాజ నైతికతకే తీరని కలంకమై నిలిచింది

# అర్జీల పరిష్కారం పై నిరంతర పర్యవేక్షణ




## ప్రత్యేక గ్రీవెన్స్ తో సమస్యలకు సత్వర పరిష్కారం

### వత్సవాయి లో నియోజకవర్గ స్థాయిపి జి ఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

జగ్గయ్యపేట, ప్రజాభూమి

ప్రజలకు చేరువగా వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపించేందుకు నియోజకవర్గ స్థాయి ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) దోహదం చేస్తోందని.. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాలు విజయవంతంగా ముందుకెళ్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగ్గయ్యపేట నియోజకవర్గంలో వత్సవాయి శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో ప్రత్యేక గ్రీవెన్స్ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, స్థానిక శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. స్థానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి.. వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ప్రతిసోమవారం కలెక్టరే ట్‌లో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని.. అయితే అక్కడికి వివిధ కారణాల వల్ల రాలేనివారికి ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా మేలు జరుగుతోందన్నారు. 22ఏ నుంచి తొలగింపు వంటి వ్యక్తిగత సమస్యలతో పాటు మంచి నీటి సరఫరా, శ్మశాన వాటిక వంటి సమాజ శ్రేయస్సుతో ముడిపడిన అంశాలకు సంబంధించి అర్జీలు వస్తున్నాయని.. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశ గడువులోగా పరిష్కరించడం జరుగుతోందన్నారు. అర్జీల పరిష్కారంపై నిరంతర పర్యవేక్షణ ఉంటోందన్నారు. ఈ రోజు జరిగిన గ్రీవెన్స్‌లో 106 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 68, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 9, సర్వేకు సంబంధించి 8 అర్జీలు ఉన్నాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ మాట్లా డుతూ జిల్లా కలెక్టర్ స్వయంగా మండల కేంద్రాలకు వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకోవడం వల్ల వాటిని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించే అవకాశం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్థిక భారం లేని సమస్యలు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం వంటి అంశాలతో పాటు రెవెన్యూ సంబంధిత సమస్యలైన భూముల కొలతలు, రికార్డుల్లో తేడాలు, ఇతర రెవెన్యూ సమస్యలపై అధికారులు ప్రత్యక్షంగా స్పందించే అవకాశం ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు కూడా ఈ కార్య క్రమం ద్వారా పరిష్కారమవుతున్నట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో జి.అనిల్ కుమార్, పీజీఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్




ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అవని గడ్డ ఎమ్మెల్యే, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం అవనిగడ్డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలందరికీ 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎనభై ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దేశం మనకు ఏమిచ్చింది? అన కుండా దేశానికి మనం ఏమిచ్చాము? అని ఆలోచించాలన్నా రు. పేదరిక నిర్మూలన దేశ ప్రగతికి కీలకంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు చేపట్టిన పీ-4 కార్యక్రమం ద్వారా దాతలు పేదలకు సహాయం చేసి పేదరిక నిర్మూలనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వగ్రామానికి, చదువుకున్న పాఠశాలకు ప్రతి ఒక్కరూ తాము చేయగలిగిన మేలు చేసి దేశ ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య స్వగ్రామం చల్లపల్లి మండలం యార్లగడ్డ కాగా, జన్మస్థలం పెద్దకళ్లేపల్లి కావటం, జెండా వీరుడు తోట నరసయ్య నాయుడు స్వగ్రామం చల్లపల్లి మండలం పాగోలు కావటం స్వాతంత్ర్య దినోత్సవ శుభ సమయాన గర్వకారణంగా నిలుస్తుందన్నారు. ఎంతోమంది త్యాగధనుల త్యాగ ఫలితంగా సిద్ధించిన స్వాతంత్య్ర ఫలాలు ప్రజలందరికీ అందేలా, త్యాగధనుల త్యాగాలు స్మరించుకుంటూ, మహనీయుల ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ దేశం కోసం పని చేయాలని సూచించారు. మహనీయుల ఆశయ సాధనకు దేశం, రాష్ట్రం, గ్రామం అభివృద్ధికి మనల్ని మనం పునరంకితం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## గాజుల అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారు



జగ్గయ్యపేట, ప్రజాభూమి


జగ్గయ్యపేట పట్టణ సమీపంలోని వి ఎస్ పి క్వార్టర్స్ వద్దగల శ్రీ నాగ సత్తెమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణమాస తొలి శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి గాజులతో ప్రత్యేక అలంకారాన్ని నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచా మృత అభిషేకం అనంతరం గాజులతో ప్రత్యేక అలం కారాన్ని ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు టి ఎల్ ఎన్ ఆచార్యులు, కృష్ణ భరద్వాజ్, సంపత్ జానకిరాముల ఆధ్వర్యంలో నిర్వహించారు. వి.ఎస్.పి పూర్వ ఉద్యోగులు, జె వి ఎస్ డి ప్రసాద్, పి ఆర్ కె రాజు ల ద్రవ్య సహాయంతో అమ్మవారికి గాజుల అలంకారం నిర్వహిం చారు..వి.ఎస్.పి జేవిఎల్ఎం ఇం చా ర్జ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్ల ను చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ఉదయం పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు వి ఎస్ పి జేఎల్ఎం పూర్వ ఉద్యోగి జి బ్రహ్మం దంపతుల నిర్వహించారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు ఆప్రాన్లు అందజేసిన బ్యాంకు సుబ్బారావు

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ



నిరంతరంగా, అవనిగడ్డ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు, బ్యాంక్ సుబ్బారావు ఆప్రాన్ లను అందచేశారు. ఈ సమావేశానికి అవనిగడ్డ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యువకుమార్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. గత చాలా కాలంగా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలను గమనిస్తున్నానని, వారితో కలిసి కార్యక్రమాలలో తాను కూడా పాల్గొనాలని ఎంతో ఉత్సాహం ఉన్నప్పటికీ వృత్తి పరంగా ఉన్న ఒత్తిడి వలన వీలుకావడం లేదని. వారు చేస్తున్న కార్యక్రమాలకు స్పందించి,వారికి రెడ్ క్రాస్ వారు ధరించే ఆప్రాన్లు బహుమతి గా ఇచ్చిన అద్దంకి (బ్యాంక్) సుబ్బారావు దాతృత్వాన్ని ఆయన అభినందించారు. ఆదివారం మొక్కలు నాటుదాం అనే కార్య క్రమం పర్యావరణ పరిరక్షణ కు ఎంతో దోహదం చేస్తుందని,వీలు చూసుకుని ఆ కార్యక్రమం లో తాను కూడా పాల్గొంటానని ఆయన హామీ ఇచ్చారు. మరో ముఖ్య అతిధి అవనిగడ్డ గ్రామ పంచా యతీ స్పెషల్ ఆఫీసర్ A. శ్రీనివాసరావు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు చేస్తున్న కృషి ని ప్రశంసించారు. వారి కోరిక మేరకు అవనిగడ్డ గ్రామం లో దోమల నివారణకు ఫాగ్గింగ్ చేయించానని, తద్వారా డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చేయవచ్చని, 2 వ వార్డు లో డ్రైనేజీ నిర్మాణానికి తన వంతు కృషి చేశానని, గ్రామంలో బ్లాక్ స్పాట్స్ గుర్తించానని, అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని, చెత్త రహిత అవనిగడ్డ కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు గతంలో శ్రమదానం చేయడానికి అవసరమగు పరికరాలు ఇచ్చి, ఇప్పుడు రెడ్ క్రాస్ ఆప్రాన్స్ ఇచ్చి, వారిని ప్రోత్సహిస్తున్న బ్యాంక్ సుబ్బారావుని ఆయన ప్రశంసించారు.మరో ముఖ్య అతిధి APSRTC డిపో మేనేజర్ K.హనుమంతరావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ది కి కృషి చేసే వారిని ప్రోత్సాహిస్తున్న బ్యాంక్ సుబ్బారావుని ఆదర్శంగా తీసుకుని దాతలు రెడ్ క్రాస్ సభ్యులకు సపోర్ట్ ఇవ్వాలని కోరారు. రెడ్ క్రాస్ సభ్యులు దాత బ్యాంక్ సుబ్బారావుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి సభ్యులు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఏ సుబ్బారావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ హనుమంతరావు, రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఇంటికీ మంచినీటి కొళాయి అందించడమే లక్ష్యం

### కరగ్రహారం బాబానగర్‌లో రూ.75 లక్షలతో మంచినీటి ఓవర్ హెడ్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని కొళాయి ద్వారా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో తాగునీటి మౌలిక వసతులను బలోపేతం చేస్తూ, రిజర్వాయర్లు, పైప్‌లైన్లు నిర్మించి ఇంటింటికీ నీటి కనెక్షన్లు అందించే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు.శుక్రవారం ఉదయం బాబానగర్‌లో జలజీవన్ మిషన్ నిధులు రూ.75 లక్షలతో నిర్మించ నున్న ఓవర్‌హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్ పనులకు మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, గృహ నిర్మాణం తదితర మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో 100 శాతం సీసీ రోడ్లు పూర్తి చేయడంతో పాటు భవిష్యత్తులో డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరిచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీటి కొళాయి కనెక్షన్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మచిలీపట్నం నియోజకవర్గానికి జలజీవన్ మిషన్ కింద సుమారు రూ.6 కోట్ల నిధులు మంజూరయ్యాయని, బాబానగర్‌లో అంతర్గత పైప్‌లైన్ల కోసం మరో రూ.28.53 లక్షలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణంతో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి గ్రామస్థులకు నిరంతరాయంగా తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.మచిలీపట్నం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు తరకటూరు నుంచి నీటి సరఫరా జరుగుతున్నందున, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక నీటి లైన్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు. పెదయాదర ప్రాంతంలో సుమారు 50 ఎకరాల భూమి అవసరమవుతుందని, ఇందుకు సుమారు రూ.50 కోట్ల నిధులు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు అమలైతే కాలేఖాన్ పేట, గుండెపాలెం, రుద్రవరం, చిన్నాపురం తదితర ప్రాంతాలకు అదనపు నీటి వనరులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.మచిలీపట్నం పట్టణంలో గతంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు 2014-19 మధ్య కాలంలో ఎనిమిది రిజర్వాయర్లు నిర్మించి, ఇంటింటికీ మంచినీటి కొళాయి కనెక్షన్లు అందించినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు.గృహ నిర్మాణానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. మచిలీపట్నంలో గతంలో నిర్మించిన జి+3 గృహ సముదాయాల్లో సుమారు 6,200 ఇళ్లకు చర్యలు చేపట్టి, 4,800 ఇళ్ల నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందించడంతో పాటు కరగ్రహారం పరిసరాల్లోని గృహ కాలనీలకు రహదారులు, ఇతర మౌలిక వసతులు కల్పించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. గృహ నిర్మాణానికి సుమారు రూ.10–12 కోట్ల నిధులు అందించేందుకు చర్యలు జరుగుతున్నాయని తెలిపారు.రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురావడంతో పాటు 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. మచిలీపట్నం పోర్టు పనులు వేగంగా జరుగుతున్నాయని, 2027 మార్చి నాటికి మచిలీపట్నం పోర్టును ప్రారంభించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. పోర్టుకు అనుసంధానంగా మెడికల్ కాలేజీ సమీపం నుంచి రహదారి నిర్మాణం చేపడుతున్నామని, రైతుల సహకారంతో భూసేకరణకు సంబంధించిన ప్రక్రియను ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు.ఫిషింగ్ హార్బర్‌కు సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి, కల్వర్టు నిర్మాణం, విద్యుత్ సరఫరా కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. మచిలీపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత ఆధారంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో సుమారు 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని, ఇందుకోసం ప్రతి సంవత్సరం సుమారు రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, లంకె శేషగిరిరావు తదితర కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పల్లె ప్రాంతాల ప్రజలు మెచ్చేలా కూటమి ప్రభుత్వ పాలన

ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ



పల్లె ప్రాంతాలలోని ప్రజలు మెచ్చేలా కూటమి ప్రభుత్వ పాలన ఉందని తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కొనియాడారు.మోపిదేవి మండల పరిధిలోని బొబ్బర్లంక గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో విక్కుర్తి పాల్గొన్నారు. తొలుత గ్రామంలో కొలువుతీరిన శ్రీ అంకమ్మ తల్లికి విక్కుర్తి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. విక్కుర్తికి ఆలయ అర్చకులు బుల్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ మర్యాదలతో సత్కరించారు. అనంతరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొప్పలపూడి జగదీష్ ఆధ్వర్యంలో విక్కుర్తి శ్రీనివాస్ పంచాయతీ కార్యాలయం సమీపంలోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సీ, బీసీ కాలనీలలో విక్కుర్తి శ్రీనివాస్ స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వ పాలనను గ్రామస్తులకు వివ రించారు. రెండు సంవత్సరాల కాలంలో యువనేత నారా లోకేష్ ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చి, నిరుద్యోగ యువకులకు అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.

ఎస్సీ కాలనీలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి విక్కుర్తి శ్రీనివాస్ పూల మాలతో నివాళి అర్పించారు. కార్యక్ర మంలో దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి స భ్యులు మెడబలిమి మల్లికార్జునరా వు, ఎంపీపీ రావి దుర్గావాణి, తెలు గుదేశం పార్టీ మండల అధ్యక్షులు నడకుదిటి జనార్ధనరావు, సిడిసి మాజీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, విక్కుర్తి రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ కోనేరు నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు దిడ్ల రాణి, కొమ్ము పవన్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రావి రత్నగిరి, యూనిట్ ఇంచార్జ్ దొప్పలపూడి గంగాభవాని, క్లస్టర్ ఇంచార్జ్ కొలుసు శివ రాజేష్, మాజీ




ఉపసర్పంచ్ ముమ్మనేని రాజ్ కుమార్, పరుచూరి దుర్గాప్రసాద్, మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, మాజీ సర్పంచ్ నాగినేని శేషగిరి, కోనేరు చంద్రమౌళి, గవిని శివరామకృష్ణ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు కొల్లి మురళీకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి వెంకటేశ్వరమ్మ, ఉప్పాల యేసు, బాల తేజ, ముమ్మనేని వీరభద్రరావు, బూత్ ఇంచార్జ్ బాల జగన్నాథ నాగేశ్వరరావు, కొల్లూరి అప్పారావు, మద్దిపట్ల జగన్మోహనరావు, డోకిపర్తి బాల కోటేశ్వరరావు లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అవనిగడ్డ దళిత యువతిని చావగొడితే సరైన దిక్కులేదు.?



### హత్యాయత్నం బాదితురాలిని పలకరించి న్యాయం చేసే నాయకుడు లేడు.?

### తీవ్ర గాయాలపాలైన యువతి 11 రోజులుగా వైద్యం పొందుతున్నా ఏ నేతలోను జాలి కనికరం లేదు

### మహిళల రక్షణ అనే మాటలు అదికారం వస్తే గుర్తుండవా అంటూ అధికార ప్రతిపక్ష పార్టీల నేతలకు దోవా సూటి ప్రశ్నలు వేసారు

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

ఈ నెల 2వ తేది రాత్రి అవనిగడ్డ కొత్తపేట గ్రామానికి చెందిన దళితి యువతిని ప్రేమ పేరుతో మోసగించి, మోపిదేవి ప్రాంతంలో దారి మధ్యలో బలవంతంగా అపహరించి తీవ్రంగా గాయపరిచి అత్యాయత్నం చేసి, తన మాట వినకపోతే చంపుతానని బెదిరించిన కేసులో ముద్దాయి కె సంధీప్ పై మోపిదేవి పోలీసులు తీసుకున్న చర్యలు సూన్యమని గోవర్ధన్ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కేసులో పూర్తి వివరాలు సేకరించి సరైన విచారణ చేయకుండా తేలికపాటి కేసు కట్టి ముద్దాయిని తప్పించే ప్రయత్నం జరిగిందని అన్నారు.

ఇప్పటికే కేసు తాలుకా సమాచారం సదరు ఉన్నతాదికారులకు తెలిపామని శుక్రవారంలోపు బాదితురాలికి సరైన న్యాయం చేయకుంటే రేపు శని ఆదివారాల్లో న్యాయంకోసం మోపిదేవి హైవే వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని, అనంతరం జిల్లా ఎస్పీ వారికి ఈ విషయాన్ని తెలియజేస్తామని దోవా గోవర్ధన్ సూచించారు.

ప్రజాభూమి

ఏలూరు,పశ్చిమగోదావరిజిల్లా 4

శనివారం,15,ఆగస్ట్ 2026

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఎస్ఎన్ఎల్ ప్రత్యేక ఆఫర్లు

**ప్రజాభూమి ఏలూరు.**



80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఎస్ఎన్ఎల్ ఏలూరు పరిధిలో వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లు, రాయితీలు అందిస్తున్నట్లు జనరల్ మేనేజర్ సి.వి. రామరాజు తెలిపారు.రూ.1,999తో 248 రోజుల పాటు 100 ఎంబీపీఎస్ వేగం, అపరిమిత కాల్స్, డేటా సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు.రూ.2,399 పథకానికి అదనంగా 47 రోజుల కాలపరిమితి కల్పించి మొత్తం 412 రోజుల సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ఆఫర్లు సెప్టెంబర్ 12 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.కొత్త ఫైబర్ కనెక్షన్లకు ఏర్పాటు రుసుము లేకుండా, మొదటి మూడు నెలలు నెలకు రూ.100 తగ్గింపు కల్పిస్తున్నట్లు చెప్పారు. రూ.1,199 ఫైబర్ పథకంలో 200 ఎంబీపీఎస్ వేగం, 5,000 జీబీ డేటా, 16 ప్రముఖ వినోద వేదికల సేవలు అందిస్తున్నట్లు వివరించారు.మొబైల్ వినియోగదారులకు స్వీయ సేవా అనువర్తనం ద్వారా ఉచిత వినోద కార్యక్రమాలు,మారుమూల ప్రాంతాల్లో ఉపగ్రహ ఆధారిత ఫోన్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సి.వి. రామరాజు కోరారు.ం

## 118 అడుగుల జాతీయ జెండాతో స్వాతంత్ర్య వేడుకలు

**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:**



శోభనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శ్రీ భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత 118 అడుగుల జాతీయ జెండాతో గ్రామంలో ప్రదర్శన నిర్వహించి, అనంతరం ప్రధానోపాధ్యాయురాలు యామిని కృష్ణప్రియ అధ్యక్షతన పాఠశాలలో జరిగిన సభలో వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల విద్యార్థులందరికీ పరీక్షా ప్యాడ్లు, స్వీట్లు, వివిధ రకాల కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొవ్వలి అనంత్ కుమార్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ విక్రయాల నిర్వాహకుడు జస్వంత్ కుమార్ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు నక్కబోయిన వేణు, పీఏసీఎస్ అధ్యక్షుడు నలజాల హరిబాబు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ హరి ప్రసాద్, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## మీర్జాపురంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు**



నూజివీడు మండలం మీర్జాపురం ప్రభుత్వం స్కూల్ లో జనసేన పార్టీ మండల అధ్యక్షులు యర్రంశెట్టి రాము మరియు టౌన్ పార్టీ నాయకులు ముమ్మలనేని సునీల్ కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో నూజివీడు అమెరికన్ హాస్పిటల్ వారి సహకారంతో జరిగిన మెగా మెడికల్ క్యాంపును జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మరీదు శివరామకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో వందకు పైగా ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించు కున్నారు. రేపాక.రాజు మీర్జాపురం గ్రామ నాయకులు ,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు.


**ప్రజాభూమి ప్రతినిధి చింతలపూడి** శ్రీకాళహస్తీశ్వర



స్వామి వారి దేవస్థానం శ్రీకాళహస్తి ఈరోజు కూటమి గవర్నమెంట్ లో మాకు అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు చంద్రబాబునాయుడు గారికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి విద్యాశాఖ లోకేష్ బాబు గారికి చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ గారికి మా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారికి ఈరోజు శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నాకు ఇచ్చినందుకు ఇక్కడ టెంపుల్ లో డెవలప్మెంట్ లో మమ్మల్ని బాగా స్వామి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదములు ఈరోజు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నందు అభివృద్ధి కార్యక్రమాలు సుందరీకరణ పనులు ప్రారంభోత్సవము రాహు కేతు పూజ మండపములు నూతన క్యూ కాంప్లెక్స్ శంకుస్థాపన మరియు గేట్ నందు సుందరీకరణ ప్రారంభోత్సవము లోబావి నందు కన్నప్ప గుడి మార్గంలో డ్రోన్ ద్వారా సీడ్ బాల్స్ చెల్లె కార్యక్రమం. పరిపాలన భవనం నందు డోనర్ సెల్ ప్రారంభోత్సవం అనంతరం ట్రస్ట్ బోర్డు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవనీయులైన శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారు దేవస్థాన చైర్మన్ కే సాయి ప్రసాద్నాయుడునిర్వాహణాధికారి బి కే వెంకటేశులు సభ్యులు కోల వైశాలి గారు బీలా ప్రవంతి లక్ష్మీనారాయణ లక్ష్మమ్మ గారు గోపీనాథ్ కుసుమ కుమారి రజని కొప్పెర్ల నాగరాజు హైమావతి విజయమ్మ గారు రాఘవయ్య పగడాల మురళి వాకచర్ల గురప్ప శెట్టి గారు సావిత్రి ప్రధాన అర్చకులు సంబంధిత గురుకుల్ ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కొమ్ముగూడెం గ్రామానికి కొత్త రహదారి.. అభివృద్ధికి మరో ముందడుగు

**ప్రజా భూమి ప్రతినిధి చింతలపూడి**



చింతలపూడి మండలం కొమ్ముగూడెం గ్రామంలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద ?4.57 కోట్ల వ్యయంతో 4.8 కిలోమీటర్ల మేర నిర్మించనున్న నూతన రహదారి పనులకు శంకుస్థాపన జరిగింది.స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తవుతున్నా పూర్తిస్థాయి అభివృద్ధికి నోచుకోని ఈ రహదారికి, శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారి ప్రత్యేక కృషితో ఎట్టకేలకు మహర్దశ పట్టింది. నేడు శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారి చేతుల మీదుగా రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల రాకపోకలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పనకు శాసనసభ్యులు చేస్తున్న కృషికి ఇది మరో నిదర్శనం.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు80 ఏళ్ల ఎదురుచూపులకు తెర.. అభివృద్ధి బాటలో కొమ్ముగూడెం.

## సుబ్రహ్మణ్య శర్మ ఇక లేరు

**ఘన చరిత్ర గల వేద పాఠశాల పునరుద్ధరణలో కీలక పాత్ర**

**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:**



ఆగిరిపల్లిలోని శ్రీ శోభనాద్రి లక్ష్మీనృసింహస్వామి వేద శాస్త్ర పాఠశాల కార్యదర్శి సూరి వెంకట సుబ్రహ్మణ్య లక్ష్మీనారాయణ శర్మ శుక్రవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఘన చరిత్ర కలిగిన వేద పాఠశాలను పునరుద్ధరించి, దాదాపు 12 ఏళ్లుగా దాని అభివృద్ధికి కృషి చేసిన సుబ్రహ్మణ్య శర్మ మృతి పండిత లోకానికి తీరని లోటుగా మారింది. 1912లో ప్రఖ్యాత జ్యోతిష శాస్త్రవేత్త సూరి భాగవతం తండ్రి మార్కండేయ శాస్త్రి ఈ వేద పాఠశాలను ప్రారంభించారు. ఆర్థిక కారణాలతో కొంతకాలం అనంతరం పాఠశాల మూతపడగా, ఇక్కడ దేశ, విదేశాలకు చెందిన పలువురు ఘనాపాఠీలు, పండితులు వేద విద్యను అభ్యసించారు. భారతదేశానికి విశేష కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చిన సూరి భాగవతం కూడా ఈ పాఠశాలలోనే విద్యనభ్యసించారు. పూర్వ విద్యార్థి అయిన సుబ్రహ్మణ్య శర్మ సుమారు 12 ఏళ్ల క్రితం ఉన్నత స్థితిలో ఉన్న పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి పాఠశాలను పునరుద్ధరించారు. అప్పటి నుంచి వేద పాఠశాలతో పాటు గోశాలను అభివృద్ధి చేస్తూ వాటిని వైభవంగా నిర్వహించారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన వేద పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చిన సుబ్రహ్మణ్య శర్మ ఆకస్మిక మృతి పండితులు, వేద విద్యార్థులు, ఆగిరిపల్లి గ్రామస్తులను,పూర్వ విద్యార్థుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది

## పాఠశాల విద్యార్థుల ర్యాలీ.

**ప్రజా భూమి ప్రతినిధి.**



చాట్రాయి. 80 వ స్వాతంత్ర దినోత్సవా న్ని పురస్కరించుకొనిఅనే నేను కార్యక్రమంలో మూడో రోజు భాగంగా శుక్రవారం తుమ్మ గూడెం ఎంపీపీ ఎస్ ఉర్దూ పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ తుమ్మగూడెం వీధులలో ర్యాలీ చేస్తూ బోలో భారత్ మాత కి జై,వందేమాతరం స్లోగన్స్ ఇస్తూ తిరగడం జరిగింది. తుమ్మగూడెం ఊరిలో ఉన్న గాంధీ విగ్రహాన్ని శుభ్రం చేసి పిల్లలు చేత గాంధీ విగ్రహాన్ని పూలమాలతో అలంకరించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంప వెంకట్రావు మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న దేశభక్తిని ప్రత్యక్షంగా పరోక్షంగా చూపిస్తూ వాళ్లలో ఉన్న అంతర్గత నైపుణ్యాన్నివెలికి తీయాలనేది దాని యొక్క భావన. అంతేకాదు ఈ విధంగా ప్రత్యక్షంగా పనులు చేయడం వలన వారిలో దేశ నాయకుల యందు దేశభక్తి పెరుగుతుంది తద్వారా ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ షేక్ హసీనా, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుడు ఎండీ. ఈసా పాల్గొన్నారు.

## చింతలపూడి డిగ్రీ కళాశాల పర్యావరణం పచ్చదనం.

**ప్రజాభూమి ప్రతినిధి చింతలపూడి**



డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, ఏలూరు బి. లత అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు కెవిఎన్ ప్రభు కుమార్ మరియు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఏలూరు జిల్లా ఏ ఆవులయ్య ఆదేశాల ప్రకారం చింతలపూడి ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది కలిసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం మరియు విద్యార్థుల్లో మొక్కల సంరక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కలిసి వివిధ రకాల మొక్కలను నాటి, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు, భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.విద్యార్థులు కూడా మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యతను చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ . పి.అశోక్ తెలిపినారు

## మొక్కల పెంపకంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

**ప్రజాభూమిప్రతినిధిచింతలపూడి,**



ఎనభైవ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యాన్ని చాటిచెప్పే స్ఫూర్తిదాయక కార్యక్రమంలో భాగంగా, ఏలూరు జిల్లా చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, దేశ నిర్మాణం అంటే కేవలం మౌలిక వసతుల అభివృద్ధి మాత్రమే కాదని, స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనం, పర్యావరణ సమతుల్యత, జీవ వైవిధ్య పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు సుస్థిరమైన ప్రకృతి వనరులను అందించడం కూడా దేశ నిర్మాణంలో కీలక భాగమని తెలిపారు."మొక్క నాటడం ఒక రోజు కార్యక్రమం కావచ్చు; మొక్కను పెంచడం జీవితకాల బాధ్యత. ఆ బాధ్యతను స్వీకరించే ప్రతి విద్యార్థి నిజమైన దేశ నిర్మాణ భాగస్వామి" అని కళాశాల జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ ఏ.వి.ఆర్. అన్నార కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, జాతీయ సేవా పథకం వాలంటీర్లు, జాతీయ శిక్షణ దళం కేడెట్స్, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు

## మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించడం మనందరి బాధ్యత

**ప్రిన్సిపాల్ కె విజయబాబు**

**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**



స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయబాబు సూచనలు మరియు కళాశాల ఉన్నత విద్య డైరెక్టర్ ఆదేశాల మేరకు ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం మధు అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కళాశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటారు . ఈ సందర్భంగా కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం మధు స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలకు ప్రతీకగా మొక్కలు నాటడం తో పాటు పరిరక్షించడం మనందరి బాధ్యత అని తెలిపారు. అనంతరం ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ యువత దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే గొప్ప శక్తి కాబట్టి క్రమశిక్షణతో ఉన్నత విద్య అభ్యసించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం దేశ అభివృద్ధికి జాతీయ సమగ్రతకు కట్టుబడి ఉంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం మధు , ఎన్ ఎస్ ఎస్ విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ధారావతు మల్లేష్, ఎస్ సుశ్మిత, ఎం విజయ కృష్ణ, పి కల్యాణ మరియు సిబ్బంది కుమార్ రాజా తో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## "కోట" వైఎస్ఆర్సిపి అత్యవసర సమావేశం

**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**



కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ అధ్యక్షతన రాష్ట్ర కల్చరల్ విభాగ కార్యదర్శి సాయిన కనకరాజు ఆఫీస్ వద్ద అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన చర్చ జరిపారు.మునుముందు ఓటర్ లిస్టులను వెరిఫికేషన్ కోసం గ్రామ అధ్యక్షులకు కి అందించారు. ఈ కార్యక్రమం లో టౌన్ ప్రెసిడెంట్ బొల్లు సత్యనారాయణ , మాజీ టౌన్ ప్రెసిడెంట్ నానది సాగర్ కిరణ్ 1వ సచివాలయం అధ్యక్షులు తమ్మిశెట్టి గిరిజ సుబ్రహ్మణ్యం ,నియోజకవర్గం డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు డాక్టర్. రామకృష్ణ ,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి భీమిరెడ్డి వెంకన్నబాబు , గ్రీవెన్స్ జిల్లా కార్యదర్శి తాళ్లూరి రమేష్ ,నియోజకవర్గం ప్రచారకమిటీ అధ్యక్షులు మెరుగు బాబు రావు ,మండల వైస్ ప్రెసిడెంట్ మేడంకి విజయరావ్ ( చిన్న ) ,మండల స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు యర్ర రాజేష్ , 2వ సచివాలయం అధ్యక్షులు యన్నంశెట్టి భోగయ్య ,2వ సచివాలయం వైస్ ప్రెసిడెంట్ చింతపల్లి యేసుపాదం , కామవరపుకోట మండల సోషల్ మీడియా అధ్యక్షులు యానాద్రి పీటర్ ,రామన్నపాలెం గ్రామ బీసీ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కనూరి రామయ్య , రామన్నపాలెం సోషల్ మీడియా బచ్చు సర్వేశ్వరరావు ,కొక్కొండ శ్రీనివాస్ , తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యకు తక్షణ పరిష్కారం

**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:**



ఆగిరిపల్లి వరాహ పుష్కరిణి సమీపంలోని శ్రీకృష్ణ ఆలయం వద్ద రోడ్డు పెద్ద గుంతలతో అస్తవ్యస్తంగా మారి పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్న సమస్యను గ్రామ కార్యదర్శి వరలక్ష్మి శుక్రవారం పరిష్కరించారు. జేసీబీ సహాయంతో కాలువను తవ్వించి పెద్ద సిమెంట్ తూమును ఏర్పాటు చేయడంతో డ్రైనేజీ నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ పరిమిత సిబ్బందితోనే గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఎక్కడ చెత్త సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పారిశు ద్ధ్య కార్మికులను పంపించి వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. ముఖ్యంగా బస్టాండ్ సమీపంలోని హోటళ్లు, చిరు దుకాణాలు, పండ్ల దుకాణాల నిర్వాహకులు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య కార్మికుల వచ్చినప్పుడు వారికి అందజేయాలని సూచించారు. దుకాణాలను రాత్రివేళ మూసివేసే సమయంలో చెత్తను రోడ్డుపై వేయరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కామవరపుకోట మండలంలో అస్తవ్యస్తంగా విద్యుత్ సరఫరా..

**వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం సిద్ధం**

**ప్రజాభూమి ప్రతినిధి, కామవరపుకోట**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ కామవరపుకోట మండలంలో గత కొన్ని రోజులుగా ముందస్తు ప్రకటన లేకుండా ఇష్టానుసారంగా విధిస్తున్న అనధికారిక విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.మండలంలో పగలు, రాత్రి తేడా లేకుండా అకస్మాత్తుగా కరెంట్ తీసివేయడంతో వృద్ధులు, చిన్నపిల్లలు, రోగులు తీవ్ర అల్లాడిపోతున్నారని తెలిపారు.

**వ్యాపారాలు అస్తవ్యస్తం:**విద్యుత్ కోతల వల్ల మండలంలోని చిన్నతరహా వ్యాపారాలు, కుటీర పరిశ్రమలు మూతపడే పరిస్థితి వచ్చిందని, దీనివల్ల ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**డిమాండ్లు:** సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు మరియు ప్రభుత్వం తక్షణమే స్పందించి, కామవరపుకోట మండలంలో అమలవుతున్న అనధికారిక కరెంట్ కోతలను తక్షణమే నిలిపివేయాలి. మండలంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలకు, వ్యవసాయ రంగానికి నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి. నిర్లక్ష్య వైఖరిని వీడి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకుని తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కల్చరల్ విభాగం కార్యదర్శి సాయిన కనకరాజు , జిల్లా డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు డా. రామకృష్ణ, 1వ సచివాలయం అధ్యక్షులు గిరిజ సుబ్రహ్మణ్యం ,టౌన్ ప్రెసిడెంట్ బొల్లు సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**



భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులలో దేశభక్తిని, జాతీయ సమైక్యతను పెంపొందించే లక్ష్యంతో జి.వి.యస్.వి.ఆర్.ఎమ్. మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' భారీ ర్యాలీని అత్యంత వైభవంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవాని ప్రసాద్ గారి నాయకత్వంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు జాతీయ త్రివర్ణ పతాకాలను చేతబూని ఈ ఊరేగింపులో ఉత్సాహంగా పాఠశాల ప్రాంగణం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ స్థానిక పురవీధుల గుండా సాగింది."భారత్ మాతా కీ జై", "వందేమాతరం" మరియు "హర్ ఘర్ తిరంగా" అనే నినాదాలతో పరిసర ప్రాంతాలన్నీ మార్మోగాయి.ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాను గౌరవప్రదంగా ఎగురవేసి స్వాతంత్ర్య వేడుకల్లో భాగస్వాములు కావాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ "మన జాతీయ జెండా మన స్వేచ్ఛకు, సార్వభౌమత్వానికి మరియు ఐక్యతకు ప్రతీక. చిన్నతనం నుంచే పిల్లల్లో దేశభక్తిని పెంపొందించడం, మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత. ఈ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ పండగను గర్వంగా జరుపుకోవాలి."ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి. నందిని. లీల కుమారి . వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఎస్ఎన్ఎల్ ప్రత్యేక ఆఫర్లు.

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఎస్ఎన్ఎల్ ఏలూరు పరిధిలో వినియోగదారులకు పలు ప్రత్యేక ఆఫర్లు, రాయితీలు అందిస్తున్నట్లు సంస్థ ఏలూరు జనరల్ మేనేజర్ సి.వి. రామరాజు తెలిపారు.ప్రత్యేక ఆఫర్లలో భాగంగా రూ.1,999తో 248 రోజుల కాలపరిమితికి 100 మెగాబైట్ల వేగంతో సేవలు, అపరిమిత కాల్స్, డేటా సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే రూ.2,399 విలువైన పథకానికి అదనంగా 47 రోజుల కాలపరిమితి కల్పించి మొత్తం 412 రోజుల సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్లు సెప్టెంబర్ 12వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.రూ.499 పథకంపై ప్రత్యేక రాయితీతో పాటు కొత్త ఫైబర్ కనెక్షన్లకు ఏర్పాటు రుసుము లేకుండా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కొత్త కనెక్షన్ తీసుకునే వినియోగదారులకు మొదటి మూడు నెలలు నెలకు రూ.100 చొప్పున తగ్గింపు కల్పిస్తున్నట్లు వివరించారు.కొత్తగా, ప్రస్తుతం ఫైబర్ సేవలు వినియోగిస్తున్న వారికి రూ.1,199తో ప్రత్యేక పథకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రెండు వందల మెగాబైట్ల వేగం, నెలకు ఐదు వేల జీబీ వరకు డేటా, పదహారు ప్రముఖ వినోద వేదికల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ పథకంపై మొదటి ఆరు నెలలు నెలకు రూ.88 తగ్గింపు ఉంటుందని తెలిపారు.మొబైల్ వినియోగదారులకు స్వీయ సేవా అనువర్తనం ద్వారా వినోద కార్యక్రమాలను ఉచితంగా వీక్షించే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో సమాచార మార్పిడికి ఉపగ్రహ ఆధారిత ఫోన్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. బీఎస్ఎన్ఎల్ సేవలను మరింత విస్తరించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సి.వి. రామరాజు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రకటించిన ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బడికి రాని టీచర్లపై వేటు.

**ఏడాది అబ్సెంట్ అయితే డిస్మిస్.**

**5 ఏళ్లు దాటితే రాజీనామాగా పరిగణన.**

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.**

ప్రభుత్వ పాఠశాలల్లో విధులకు సక్రమంగా రాకుండా డుమ్మాలు కొడుతున్న టీచర్లు, సిబ్బందిపై విద్యాశాఖ కొరడా ఝుళిపించనుంది. అనుమతి లేకుండా ఏడాది పాటు డ్యూటీకి రాకపోతే నేరుగా ఉద్యోగం నుంచి తొలగించాలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ అన్ని జిల్లాల అధికారులకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

**5 ఏళ్లు దాటితే ఆటో రిజైన్ :**ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ ఉద్యోగికైనా 5 ఏళ్లకు మించి సెలవు ఇవ్వడానికి అవకాశం లేదు. ఈ నేపథ్యంలో ఒకవేళ టీచర్ గానీ, ఇతర సిబ్బంది గానీ ఏడాదికి మించి అనుమతి లేకుండా గైర్హాజరైనా, లేదా 5 ఏళ్లు పూర్తిగా అబ్సెంట్ అయినా వారు ఉద్యోగానికి రాజీనామా చేసినట్లే భావించాలని స్పష్టం చేసింది. విదేశాల్లో ఉండి తిరిగి రాని వారికి కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది.

**ఆకస్మికంగా ఆటంకం:**టీచర్లు అనుమతి లేకుండా డ్యూటీకి రాకపోవడంతో బడుల్లో బోధనకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని గైర్హాజరైన వారిపై తక్షణం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్జేడీలు, డీఈఓలకు ఆదేశాలు వెళ్లాయి. అబ్సెంట్ అయిన ఉద్యోగులకు షోకాజ్ నోటీసు ఇచ్చి, సీసీఏ రూల్స్ ప్రకారం విచారణ మొదలుపెట్టాలని పేర్కొంది.

**అధికారులపైనా నిఘా:**చర్యలు తీసుకోవడంలో జాప్యం చేసిన హెడ్ మాస్టర్లు, ఎంఈఓలు, డీఈఓలను కూడా బాధ్యులను చేస్తామని డైరెక్టర్ నవీన్ నికోలస్ హెచ్చరించారు. ప్రతి డీఈఓ ఆఫీసులో అబ్సెంట్ టీచర్ల రిజిస్టర్ మెయింటెన్ చేయాలని, ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. గైర్హాజరు కాలాన్ని 'డీస్ నన్' గా పరిగణించి ఇంక్రిమెంట్, పెన్షన్లో కోత విధించనున్నారు.

## ఎన్ఆర్ఐలో ఘనంగా హర్ ఘర్ తిరంగా



**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి**

దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించే లక్ష్యంతో డా. ఆర్.వి.ఆర్. ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్, విజయవాడ, విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ కె.ఆర్.ఎస్. సాంబశివరావు మాట్లాడుతూ జాతీయ జెండా దేశ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అన్నారు. యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ వి.వి.ఎన్. ప్రసన్నకుమార్, డిప్యూటీ కమాండెంట్ దిల్బాగ్ సింగ్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

కాకినాడ,తూర్పుగోదావరి,కోనసీమ 5

శనివారం,15,ఆగస్ట్ 2026


## రామచంద్రపురం బ్రాడీపేట అఫీషియల్ కాలనీలో గడపగడపకు వైసిపి.

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణ పరిధిలోని 13వ వార్డ్, బ్రాడీపేట అఫీషియల్ కాలనీలో నిర్వహించిన గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ , రామచంద్రపురం వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వీరు ఆపార్టీ శ్రేణులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు . ఈసందర్భంగా పిల్లి సుభాష్ చంద్రబోస్ , సూర్యప్రకాష్ లు ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వ పాలనకు మధ్య ప్రజలు గమనిస్తున్న తేడాలను తెలుసుకుంటూ ప్రతి కుటుంబంతో సన్నిహితంగా మాట్లాడారు. ప్రజలు తమ సమస్యలను సూర్య ప్రకాష్ దృష్టికి తీసుకురాగా, వాటిని సానుకూలంగా విని పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పించారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ తరపున పోటీ చేసే అభ్యర్థిని ప్రజలు తమ అమూల్యమైన ఓటుతో గెలిపించి, ప్రజల కోసం పనిచేసే నాయకత్వానికి అండగా నిలవాలని సూర్యప్రకాష్ విజ్ఞప్తి చేశారు.ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రజలతో కలిసి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని బోస్ గారు, సూర్యప్రకాష్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ద్రాక్షారామం శ్రీభీమేశ్వర స్వామి సన్నిధిలో పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా.

**ఆలయ మర్యాదలతో ఆహ్వానించిన స్వాగతం.**

**మంత్రి సుభాష్,ఈవో వెంకట దుర్గాభవాని ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.**

**బారీగా తరలివచ్చిన పవన్ కళ్యాణ్ అభిమానులు.**

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం.



శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానాన్ని జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నాలెజినోవా కొణిదెల శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధికి చేరుకుని శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,ఆలయ ఈవో అల్లువెంకట దుర్గా భవాని ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు వేదమంత్రోచ్చా రణల నడుమ స్వాగతం పలికి ఆహ్వానించారు.అనంతరం మంత్రి సుభాష్ ఆలయ మర్యాదలతో అన్నా కొణిదెలను ఆలయంలోకి తీసుకువెళ్లి, శ్రీ మాణిక్యాంబా అమ్మవారు మరియు శ్రీ భీమేశ్వర స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజలు చేయించారు. శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.పూజా కార్యక్రమాల అనంతరం బేడా మండపంలో వేద పండితులు, అర్చకులు అన్నా కొణిదెలకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు సంపత్ దంపతుల కుమారుడికి యక్షిత్ ఓంకార్ గా వారి కోరిక మేరకు అన్నా కొణిదెల నామకరణం చేసి, పసిబాలుడితో ఆప్యాయంగా ముద్దు చేశారు.దేవస్థానానికి విచ్చేసిన అన్నా కొణిదెలకు ఆలయ సంప్రదాయాల ప్రకారం మంత్రి వాసంశెట్టి సుభాష్, దేవస్థానం ఈవో శ్రీమతి అల్లువెంకట దుర్గాభవాని కలిసి పట్టు వస్త్రాలు, శ్రీ స్వామివారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. తొలుత ఆలయం ముఖద్వారం వద్ద జనసేన నాయకులు ఆర్ ఆర్ గ్రాండ్ అధినేత కొండ్రెడ్డి శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవాకు శాలువాను అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దుర్గాభవాని, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, జనసేన నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాస్.ఆలయ అర్చకులు, వేద పండితులు, జనసేన నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్లో అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్


ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం.



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగవంతంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 46 అర్జీలు అందగా, వాటిలో రేషన్ కార్డులు మంజూరు, కొత్త పింఛన్లు, ఇళ్ల స్థలాల కేటాయింపు, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన వినతులు ఉన్నాయి. ప్రతి అర్జీని మంత్రి సుభాష్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి గడపకే పరిపాలన అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం లభిస్తోందని, అందిన ప్రతి అర్జీపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు చేపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

## పుచ్చకాయపై భారత జాతీయజెండా.

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం.



80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రపురం మండలం నరసాపురపుపేట జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గెడ్డం నాగవల్లి పుచ్చకాయ పై మన భారత జాతీయ జెండాను పుచ్చకాయకు ఉండే సహజరంగులను పుచ్చకాయను చాకుతో చెక్కి అశోక--చక్రాన్ని అట్టపై చిత్రించి దానితో పరిపూర్ణ మైన జాతీయ జెండాను తయారు చేసి తన దేశభక్తిని చాటుకుంది. పాఠశాల చిత్రకళా ఉపాధ్యాయుడు రాముడు త్రినాథ ప్రసాద్ సూచనలతో ఈ చిత్రాన్ని చెక్కినట్లు తెలిపింది . నాగవల్లి ని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయిలు లెప్పినెంట్ ఉప్పల పాటి మాచిరాజు, చిత్రకళా ఉపాధ్యాయు -డు రాయుడు త్రినాథ ప్రసాద్ మిగిలిన పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు.

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు అమరావతి ఛాంపియన్ షిప్ జిల్లా స్థాయిలో అమలాపురంలో 12,13 తేదీల్లో నిర్వహించిన కబడ్డీ, బాస్కెట్ బాల్, 400 మీటర్ల 5కె రన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తిరుపతిలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టిబాబు తెలియజేశారు. విద్యార్థులు కళాశాల పేరుని రాష్ట్రస్థాయిలో నిలిపే విధంగా అత్యంత కృషిచేసి ఉన్నతమైన ప్రతిభను కనబరచాలని ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెలియజేశారు. పిజికల్ డైరెక్టర్ పి.నూకరాజు విద్యార్థులకు అత్యంత సద్భావంతంగా కోచింగ్ ఇవ్వడం ద్వారా ఈ విజయం దక్కిందని, రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో, పాల్గొనడానికి అర్హత సాధించినందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థిని ఫిజికల్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ టి .శ్రీనివాస్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ .శ్రీనివాస్ , సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎన్వి. రమణ , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

## అమరావతి చాంపియన్సిప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన పుర్వసింధూజ.

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం.




ఈనెల 12, 13 తేదీలలో అమలాపురంలో జరిగిన జిల్లాస్థాయి అమరావతి చాంపియన్ షిప్ బాలికల కబడి విభాగంలో రామచంద్రపురం మండలం నరసరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దేవుళ్ళ పూర్వపు హింధూజ ఎంపికైయింది. ఈసంర్భంగా డివైఇవో రామలక్ష్మణ మూర్తి,మాజి సర్పంచ్ వీర లక్ష్మి, ఎస్ ఎం సి చైర్మన్ పి.క్రిష్ణ వేణి, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.వీరవెంకటసత్యన్నారాయణహెచ్ ఎం ఉప్పలపాటి మంచిరాజు తదితరులు విజేత క్రీడాకారిణిని ఈసందర్భంగా అభినందించారు.

## పాతమంజేరు స్మశానభూమిలో 3.41 ఎకరాల భూమిలో ఆక్రమణలు తొలగింపు.

**భారీగా మోహరించిన పోలీసు బలగాలు.**

**ఆక్రమణదారులు ఆత్మహత్య యత్నం బెదిరింపులు.**

**పంచాయతీరాజ్, రెవెన్యూ, పోలీసు సమక్షంలో తొలగింపు.**

**ఫిబ్రవరిలోనే ఆక్రమణలు తొలగించాలంటూ హైకోర్టు తుది తీర్పు.**

**ఎట్టకేలకు అక్రమణలు తొలగించి భూమిని స్వాధీనం.**



ప్రజాభూమి ప్రతినిధి,కాజులూరు.

మంజేరు గ్రామ పంచాయతీ పరిధిలో గల పాత మంజేరులో ఆక్రమణదారుల చెర నుండి 3.41 ఎకరాల ప్రభుత్వ స్మశాన భూమిలోగల, సాగుభూమి, పలు అక్రమకట్టడాలను రెవెన్యూ ,పంచాయతీ రాజ్,పోలీసు అధికారులు సమక్షంలో తొలగించి స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు కాజులూరు మండలం మంజేరు గ్రామపంచాయతీ పరిధిలోగల పాత మంజేరులో పటవల వెళ్లే దారిలో రహదారికా అనుకొని ఉన్న సర్వే నంబర్ 207, ఎల్ పి ఎం నెంబర్ 161 లో గల 3.41 ఎకరాల ప్రభుత్వ శ్మశాన భూమిని 18 మంది ఆక్రమించుకుని కొంత భూమిని ఎటువంటి అనుమతులు లేకుండా సాగు చేసుకుంటున్నారు, అలాగే పశువులు పాకలు వేసుకుని తమతమ స్వదీనంలోకి తీసుకుని స్మశాన భూమిని ఆక్రమమించు కున్నారు. అయితే ఆక్రమణ దారులలో 11 మంది హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది.ఆక్రమణలు తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలు మేరకు ఉదయం 6 గంటల నుంచి పంచాయతీ రాజ్ , రెవెన్యూ , పోలీస్ సిబ్బంది సమక్షంలో స్మశాన భూమిలోగల ఆక్రమణలు తొలగించి స్వాధీనం చేసుకున్నారు.

**ఫిబ్రవరిలోనే ఫైనల్ తీర్పు - ఎట్టకేలకు తొలగింపులు.**

ఈ స్మశాన భూమి విషయంలో పలువురు ఆక్రమణదారులు హైకోర్టును ఆశ్రయించడంతో సుప్రీంకోర్టు నిబంధనలు మేరకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్మశాన భూములు ఆక్రమించుకొరాదన్న సూచనలతో గత ఫిబ్రవరి నెలలోనే స్మశాన భూముల్లో ఉన్న ఆక్రమణలు తొలగించాలంటూ అప్పట్లోనే హైకోర్టు ఫైనల్ తీర్పు ఇచ్చిందిదీంతో పంచాయతీ అధికారులు అప్పట్లో హెచ్చరిక బోర్డులు సైతం ఆక్రమణ స్థలంలో ఏర్పాటు చేశారు . అలాగే గత నెల రోజుల క్రితమే పంచాయతీ నుండి అదికారులు ఆక్రమణ దారులకు నోటీసులు సైతం జారీ చేసారు. దీనికి ఆక్రమణలు స్పందించకపోగా ఆభూమిని ఎలాగైనా తమ స్వాధీనంలోనే ఉంచు కునేందుంకు శతవిధాలా విశ్వ ప్రయత్నాలు చేశారు. కాని హైకోర్టు తీర్పు ఉన్న నేపథ్యంలో పైగా స్మశాన భూమి కావడంతో ఆప్రయత్నాలు ఫలించలేదు.

**పలువురు ఆత్మహత్యాయత్నం-భారీగా మోహరించిన పోలీసులు.**

ఇదిలా ఉండగాహైకోర్టు ఆదేశాలతో ఎట్టకేలకు అక్రమలు తొలగించేందుకు పంచాయతీరాజ్ ,రెవిన్యూ, పోలీసు సిబ్బంది రెండు జెసిబిలు, రెండు ట్రాక్టర్లు, సిద్ధం చేసి ఆక్రమణలో తొలగించేందుకు ఉపక్రమించారు. దీంతో విషయం తెలిసిన ఆక్రమణదారులలో పలువురు బెదిరింపు చర్యల్లో భాగంగా ఆత్మహత్యాయత్నం చేసుకునేందుకు ప్రయత్నించగా వాదోపవాదాలు మధ్య అక్కడున్న పోలీసులు అప్రమత్తమై అడ్డుకొని వారిని అక్కడ నుండి తరలించుకుపోయారు. దీంతో రెండు జెసిబిలు సహాయంతో 3.41 ఎకరాల్లో ఉన్న ఆక్రమణలను పూర్తిగా తొలగించి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ముద్రగడ సత్యనారాయణమూర్తి (చంటి) రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు, మంజేరు పంచాయతీ కార్యదర్శి ఎం వీరబాబు, గొల్లపాలెం ఎస్సై ఆర్ వి ఎన్ మూర్తి, కోరంగి ఎస్ఐ సత్యనారాయణ, ఇంద్రపాలెం ఎస్సై శ్రీనివాస్, కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ సర్కిల్ నుండి సుమారు 50 మంది పోలీసు సిబ్బంది , ప్రత్యేక బలగాలు పాల్గొని ప్రత్యేక హోదా ఇక్కడ ఆక్రమణ తొలగింపులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడగలిగారు. ఏది ఏమైనా ప్రభుత్వ భూమిని ఎలాంటి వ్యక్తులైన అనుమతి లేనిదే ఆక్రమించుకోవడం చట్టరీత్యా నేరమనేటువంటి సాంకేతం ఇక్కడ గురువారం జరిగిన ఆక్రమణ తొలగింపుతో ప్రభుత్వ భూములు ఆక్రమణదారులకు ఒక హెచ్చరిక అని చెప్పవచ్చు.

## ద్రాక్షారామంలో స్కూలు విద్యార్థులతో హార్ ఘర్ తిరంగా ర్యాలీ.



**జెండా ఊపి ప్రారంభించిన అమృత రక్ష హాస్పిటల్ అధినేత రాంబాబు .**

**మనదేశం- మన గర్వం అనే దేశభక్తిని చాటే నినాదాలతో ర్యాలీ.**

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం.

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ద్రాక్షారామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల(నున్న వారి స్కూల్) నుండి విద్యార్థులతో కలిసి ప్రధాని మోదీ పిలుపు మేరకు బిజెపి మండల అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా 150 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

జాతీయతా భావాన్ని, దేశభక్తి స్ఫూర్తిని ప్రజల్లో మరింతగా పెంపొందించాలనే లక్ష్యంతో జరిగిన ఈ ర్యాలీని అమృత రక్ష హాస్పిటల్ కూటమి నాయకులు డా:మరకా రాంబాబు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు,విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు."మన జెండా -- మన గౌరవం, మన దేశం -- మన గర్వం" అనే నినాదాలతో దేశభక్తిని చాటారు.బిజెపి నాయకులు మాట్లాడుతూ జాతీయ జెండా మన స్వాతంత్ర్యానికి, త్యాగాలకు,ఐక్యతకు ప్రతీక అని అన్నారు.ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు,సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ,దేశ ఐక్యత,సమగ్రత,అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు,హర్ ఘర్ తిరంగా జిల్లా కో కన్వీనర్ తలాటం అమ్మాజీ బి.ఎల్.ఏ.కన్వీనర్ సలాది శేఖర్,అల్లం రామకృష్ణ,జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు అవసరాల వెంకట రమణమూర్తి, కొట్టువాడ హరిబాబు,బిజెపి యువమోర్చ జిల్లా అధ్యక్షులు గానాల కల్యాణ్,ప్రధాన కార్యదర్శి తోలేటి సూర్య గంగాధర్,ఉపాధ్యక్షులు మణికంఠ, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి,అయ్యప్ప, ఉపాధ్యక్షులు దక్షిణా మూర్తి,జిల్లా కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు సలాది రాజకృష్ణ,మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు రాయుడు వీరవేంకట రామకృష్ణ,జిఓ.బి.సి. అధ్యక్షులు ఇంధన సత్యనారాయణ,మహిళా మోర్చ నాయకులు వి.రాజేశ్వరి,బి.పద్మావతి,ఆర్. ఎస్.ఎస్.నాయకులు బి వి బి ఎల్ నారాయణ,ఆళ్ల నారాయణ, బుల్లెబ్బాయి,కార్యకర్తలు, యువత, మహిళలు, ప్రజలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో సైబర్ మోసాలు.. అప్రమత్తంగా ఉండాలి

**అనకాపల్లి ఎస్పీ**

ప్రజా భూమి ప్రతినిధి:-అనకాపల్లి,



ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న కొత్త తరహా సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ హెచ్చరించారు. ఇటీవల "క్వాంట్ వెస్ట్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (క్యూవీఎస్ఈ)", దానికి సంబంధించిన వెబ్‌సైట్, "గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్" మరియు "బాన్‌చాట్" అనే ప్రైవేట్ సందేశాల యాప్‌ను ఉపయోగించి భారీ స్థాయిలో పెట్టుబడి మోసాలు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిపారు.స్టాక్ మార్కెట్, క్రిప్టో ట్రేడింగ్ పేరుతో తక్కువ సమయంలో భారీ, గ్యారెంటీ లాభాలు వస్తాయని నమ్మించి అమాయకుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. సాధారణంగా ఉపయోగించే సందేశాల యాప్‌లకు బదులుగా, అనుమానం రాకుండా ఉండేందుకు "బాన్‌చాట్" అనే ప్రత్యేక యాప్ ద్వారా మాత్రమే బాధితులతో సంప్రదింపులు కొనసాగిస్తున్నారని చెప్పారు.అంతేకాకుండా స్థానికంగా సమావేశాలు, సెమినార్లు నిర్వహించి, కొత్త సభ్యులను చేర్చితే బోనస్‌లు వస్తాయని ఆశ చూపిస్తూ స్నేహితులు, బంధువుల ద్వారా తమ వల విస్తరిస్తున్నారని వివరించారు. పెట్టుబడి చేసిన తర్వాత నకిలీ యాప్‌లలో ప్రతిరోజూ భారీ లాభాలు వచ్చినట్లు చూపించినా, డబ్బు వెనక్కి తీసుకోవాలని ప్రయత్నించినప్పుడు పన్ను, ప్రాసెసింగ్ రుసుము పేరుతో అదనపు నగదు డిమాండ్ చేయడం లేదా ఖాతాలను నిలిపివేయడం వంటి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు.ప్రజలు గుర్తింపు లేని ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ పెట్టుబడులు పెట్టవద్దని ఎస్పీ సూచించారు. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థకు భారత సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు (సెబీ) లేదా భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) గుర్తింపు ఉందో లేదో తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని చెప్పారు. తెలియని వ్యక్తులు పంపే లింక్‌లను తెరవకూడదని, గుర్తింపు లేని సందేశాల యాప్‌లలో సంభాషణలు చేయకూడదని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రచారాలు లేదా స్థానిక సమావేశాలను నమ్మి పెట్టుబడులు పెట్టవద్దని హెచ్చరించారు.సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 ఉచిత హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే, మోసపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయని ఎస్పీ తెలిపారు. అలాగే ప్రజల్లో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు.

## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి 'ఎస్పీ-సంపర్క్' కార్యక్రమం విజయవంతం

ప్రజాభూమి ప్రతినిధి:-అనకాపల్లి



అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖలో పోలీస్ సిబ్బంది సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన 'ఎస్పీ-సంపర్క్' ఫోన్-ఇన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక శాఖ సీఐ ఎస్. బాల సూర్యారావు స్వయంగా ఫోన్ కాల్స్ స్వీకరించి క్షేత్రస్థాయి సిబ్బంది సమస్యలను ఆలకించారు.జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీస్ సిబ్బంది ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 93469 12011 నంబర్‌కు కాల్ చేసి బదిలీలు, పోస్టింగులు, సెలవులు, ఉద్యోగానికి సంబంధించిన అంశాలు, కుటుంబ ఆరోగ్య సమస్యలు తదితర విషయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అందిన ప్రతి ఫిర్యాదును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ప్రత్యేక శాఖ సీఐ ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును పూర్తిగా గోప్యంగా ఉంచుతామని సిబ్బందికి హామీ ఇచ్చారు.ప్రతి శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. అందిన ఫిర్యాదులను డిజిటల్ నమోదు పుస్తకంలో నమోదు చేసి, పరిష్కారం అయ్యే వరకు నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రత్యేక శాఖ-2 సీఐ టి. లక్ష్మి, కార్యాలయ సూపరింటెండెంట్ దేవరాజుతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటుతూ.. దేశభక్తిని చాటుతూ హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:



నూజివీడు పట్టణంలోని కొప్పుల వేలంపేటలో గల హనుమాన్ నగర్ పార్కు వద్ద శుక్రవారం సబ్‌కలెక్టర్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ "ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలి. పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం హనుమాన్ నగర్ పార్కులో మొక్కలు నాటి, అక్కడి నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఘర్ ఘర్ తిరంగా ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు




80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో మంత్రివర్యులు కార్యాలయం నుండి కూటమి నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ క్యాంపు ఆఫీసు నుండి ప్రారంభమై నగర పురవీధులలో కార్యకర్తలు నాయకులు విద్యార్థులు అత్యంత కోలాహలంగా భారత్ మాతాకీ జై భారత్ మాతాకీ జై అనే నినాదంతో నగర వీధుల్లో దద్దరిల్లే లా తమ యొక్క దేశభక్తిని చాటుకున్నారు చివరగా చిన్న గాంధీ బొమ్మ సెంటర్ కు చేరుకుని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించిన కూటమి నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ మరియు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంతోమంది దేశ నాయకులు ప్రాణ త్యాగాల ఫలితంగా మనకు స్వతంత్రంలభించిందన్నారు. స్వతంత్రానికి ముందు బ్రిటిష్ వారి పాలనలో మన భారత దేశ ప్రజలు దుర్భర జీవితం గడిపారని కంటి నిండా కొనుకు కడుపునిండా తిండి లేక బానిస బ్రతుకు బతకారని బానిస బ్రతుకుల నుండి స్వతంత్రం లభించి నేటికీ 80సంవత్సరాలు పూర్తయిందని దీని వెనుక అనేకమంది నాయకులు కృషి పట్టుదల ప్రాణ త్యాగాలు ఉన్నాయని అన్నారు. వారిని మనమందరం స్మరించుకుని గుర్తు చేసుకోవాలని ఘన నివాళులర్పించాలన్నారు. ముఖ్యంగా మహాత్మా గాంధీ భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు సుభాష్ చంద్రబోస్ ఇలా అనేకమంది ప్రాణ త్యాగాలు, వేలమంది పోరాటాల ఫలితం మనకీ స్వతంత్రంలభించిందన్నారు. మనం ఈ రోజు స్వతంత్రంగా స్వేచ్ఛ వాతావరణంలో స్వేచ్ఛగా ఆనందంగా బ్రతుకుతున్నామంటే అనేకమంది ప్రాణ త్యాగాల ఫలితం అన్నారు. ఇంతటి మహానుభావులను మనం స్మరించుకొని వారి యొక్క ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలని స్వేచ్ఛ స్వతంత్రం ఆర్థిక సమానత్వం రాజకీయ సమానత్వం అందరికీ సమానంగా అందినప్పుడే మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మనకి పూర్తి స్వతంత్రం వచ్చినట్లు అని ఆయన అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలతో మన భారతదేశం శ్రీ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమంలో ఎంతో పురోగతి సాధించిందని అన్నారు.అభివృద్ధి చెందిన దేశాలతో దీటుగా అనేక పరిశ్రమలు ఆర్థిక సంస్కరణలు చేపట్టి అభివృద్ధిలో ప్రపంచంలోనే నెంబరు 1 దేశంగా ముందుకుదూసుకెళుతుందని,మనదేశం సాంఘిక సంక్షేమ ఆర్థిక సాంకేతిక విజ్ఞానంతో పాటు అనేక రంగాలలో ప్రపంచ దేశాలకు ఒక పెద్దన్నలా ముందుకుదూసుకుపోతుందని అన్నారు. ఇంతటి గొప్ప స్వతంత్రం సాధించిన ఎంతోమంది మహానుభావులకు మనందరం జీవితాంతం రుణపడి ఉండాలని. వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఘన నివాళులర్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాసు రఘు వేణు మధు కూటమి నాయకులు పెద్దలు మహిళలు విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని ర్యాలీని విజయవంతం

# రైతు, కార్మిక,కర్షక,సమస్యల పరిష్కారము కొరకు 17 చలో కలెక్టరేట్ కదలిరండి

### కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు



ప్రజాభూమి, పుట్లూరు.

17న అనంతపురముకలెక్టర్ కార్యాలయముదగ్గర జరిగేమహదర్నాకు తరలి రావాలని, పుట్లూరు మండల కేంద్రము లోని ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో గల హోటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈసందర్భంగా కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వి.టి.రామాంజినేయులు మాట్లాడుతూ అనావృష్టివలన గ్రామీణ ప్రాంతాలలో రైతులు,కౌలురైతులు, వ్యవసాయకూలీలు.ఉఫాదీ శ్రామికులు, జీవనోపాధి లేక అష్ట కష్టాలు పడుతున్నారువేసిన పంటలు ఎండిపోతున్నాయి వేయని బీడు భూములు వర్షం కోసం బిక్కు బిక్కు మనిచూస్తున్నాయి వ్యవసాయ కూలీలు, ఉఫాదీ శ్రామికులు, పనులు లేక అవస్థలు పడుతున్నాయి అందుకోసం ప్రభుత్వం తక్షణమే జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించి మండలాల్లో కరువు సహాయక చర్యలు చేపట్టాలని రైతులకు పంట నష్టపరిహరము, పంటల బీమా అందించాలని, గ్రామాల్లో త్రాగునీటి సమస్యలపై దృష్టి పెట్టాలని మరియు వలసలు పోకుండా గ్రామీణ ప్రాంతాల్లో పనులు కల్పించాలని పంటపోలాలు కరువు చాయలు నెలకొన్నందున తక్షణమే రెండు లక్షల వరకుపంట రుణాలు మాఫీ చేయాలి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని రైతులను,కౌలురైతులను కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని రేపు 17వ తారీఖున పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే మహా ధర్నాకు అన్నివర్గాలవారు హాజరుకావాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతుల సంఘాల ద్వారా పిలుపునివ్వడమైనది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు బుసగాని చిన్న కృష్ణడు యాదవ్, మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్, మండల అధ్యక్షుడు ఎన్.గోపాలకృష్ణ, మండల నాయకులు పూలరంగడు, సత్తార్ రమణయ్య యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.చిన్నకుళ్ళాయప్ప,రైతులు చిన్న ఓబుళపతి, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టకు దీపికా వేణురెడ్డికి ఆహ్వానం



ప్రజాభూమి,
హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని తిరిగి కాలనీలో నూతనంగా రూపుదిద్దుకున్న ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు వైకాపా సమన్వయకర్త దీపికా వేణు రెడ్డిలను నిర్వాహకులు ఆహ్వానించారు. శుక్రవారం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామంలో ఏర్పాటు చేసిన సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ఈనెల 15, 16వ తేదీలలో జరుగుతుందని, హాజరుకావాలని కమిటీ ప్రతినిధులు ఆహ్వాన పత్రిక అందజేశారు.లిఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంజునాథ్, ఉపసర్పంచ్ నరేంద్ర, పార్టీ నాయకులు రంగయ్య, హేమంత్ రెడ్డి, ప్రభాకర్, రామాంజి, గోపాల్, ప్రశాంత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాతో సైకిల్ ర్యాలీ

### -హిందూపురంలో హర్ ఘర్ తిరంగా



ప్రజాభూమి, హిందూపురం టౌన్

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా హిందూపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున స్వయంగా సైకిల్‌పై విద్యార్థులు, అధికారులు, సిబ్బందితో కలిసి ఉత్సాహంగా ముందుకు సాగారు. జాతీయ జెండాలను చేతబట్టి నిర్వహించిన ఈ ర్యాలీ దేశభక్తి స్ఫూర్తిని చాటిచెప్పింది. కమిషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఎంజీఎం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ఉద్దేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్, డీఎంసీ ఎల్. గంగులయ్య, సీవోలు సదానంద, నాగేంద్ర, చిన్న నరసింహులు, డీఈవో ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

### -ఇన్‌క్రెడిబుల్ ఇండియా క్విజ్ పోటీల ప్రారంభంలో గుళ్ళం సుధాకర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

క్విజ్ పోటీలు విద్యార్థుల్లో సమయస్ఫూర్తి, పోటీ తత్వాన్ని పెంపొందించడంతో పాటు సాధారణ జ్ఞానాన్ని విస్తృతం చేస్తాయని భారత వైమానిక దళ మాజీ నాన్ కమిషన్డ్ ఆఫీసర్ గుళ్ళం సుధాకర్ పేర్కొన్నారు. విద్యార్థులు దేశ చరిత్ర, సంస్కృతి, విజ్ఞానం, సమకాలీన అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించేలా విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరచుకోవాలని ఆకాంక్షించారు. హిందూపురం కిరికెర గ్రామంలోని ఎల్.ఆర్.జి. పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా' పేరుతో సీబీఎస్ఈ అంతర్ పాఠశాల క్విజ్ పోటీలను శుక్రవారం ఎల్.ఆర్.జి. ఆడిటోరియంలో నిర్వహించారు. హిందూపురం చరిత్రలోనే తొలిసారిగా నిర్వహించిన ఈ క్విజ్ పోటీలకు వివిధ ప్రాంతాలకు చెందిన సీబీఎస్ఈ పాఠశాలల విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి హాజరైన గుళ్ళం సుధాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేందుకు ఎంతోమంది మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగానే దేశ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన 79 సంవత్సరాల్లో భారతదేశం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని కొనియాడారు. విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విస్తృతమైన జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. క్విజ్ పోటీలు విద్యార్థుల్లో వేగంగా ఆలోచించి నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని పెంచుతాయని, పోటీ తత్వంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఇటువంటి పోటీల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల్లో సాధారణ జ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించినట్లు ఎల్.ఆర్.జి. పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తెలిపింది. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రశ్నలకు సమయస్ఫూర్తితో సమాధానాలు ఇస్తూ ఆకట్టుకున్నారు. క్విజ్ పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు గుళ్ళం సుధాకర్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఏవో సంజీవరెడ్డి, డైరెక్టర్ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ భారతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# జెండా వేడుకల్లో జాతీయ భావం ఉట్టి పడాలి

## -ఏర్పాట్లు పక్కాగా జరగాలి : జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

జిల్లాస్థాయి 80భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించే క్రమంలో ప్రతి హృదయంలో జాతీయ భావం ఉట్టిపడేలా ఆయా ఏర్పాట్లను పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ వివిధ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం అనంతపురం పోలీస్ పెరేడ్ మైదానంలో జరుగుతున్న ఆయా ఏర్పాట్ల ముందస్తు పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ పయ్యావుల కేశవ్ జెండా వందనం గావిస్తారని దీనికి సంబంధించి పెండింగ్ పనులను శుక్రవారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రముఖులు, న్యాయాధికారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలు తదితరులు వచ్చే మార్గాలను స్థలాలను ఈ సందర్భంగా పరిశీలించారు. కార్యక్రమం ప్రారంభం నుండి జాతీయ గేయం ముగింపు వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళిక బద్ధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని ఆయా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రోటోకాల్ ను తప్పకుండా అమలు చేయాలని పెరియడ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశాలు ఉంటాయని అందుకు తగిన విధంగా కూర్చునే ప్రదేశాలు, త్రాగునీరు, మరుగుదొడ్ల వంటి సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పార్కింగ్ ప్రదేశము, వాహనాల రద్దీ ట్రాఫిక్ మళ్లింపులు పక్కాగా ఉండాలని, నిరంతర విద్యుత్సరఫరా, పారిశుద్ధ్య పనులు, మొబైల్ టాయిలెట్ల ఏర్పాట్లు, వైద్య ప్రథమ చికిత్స శిబిరం ఏర్పాటు, పి.టి.సి. బ్యాండ్ ఏర్పాటు, ప్రభుత్వ విధుల్లో విశిష్ట సేవలు అందించిన వారికి, సామాజిక కార్యకర్తలకు సంబంధించిన ప్రశంసాపత్రాల ప్రధానం తదితర అంశాలపై ఆయా శాఖ అధికారులు పనులను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఆయా శాఖలు తమ ప్రగతిని ప్రదర్శించే శకటాలు తయారీ పూర్తి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు తెలియజేసే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. అలాగేహర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి హృదయం దేశభక్తితో ఉప్పొంగే విధంగా విద్యాశాఖ ద్వారా విద్యార్థుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పంద్రాగస్టు వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఈ నేపథ్యంలో వేడుకలకు అవసరమైన అన్ని పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో ప్రేమంత కుమార్ , మున్సిపల్ కమిషనర్ జస్వంత్ , ఏ ఎస్ పిలు (ఏ ఆర్) షేక్ ఇలియాస్ భాష, నీలకంఠేశ్వర్ రెడ్డి, డీఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున రెడ్డి, రామ్మోహన్, కిరణ్మయి, శ్రీమతి పద్మావతి డిపిఎం, డీఈవో అయూబ్ హుస్సేన్, డిఐపిఆర్ఓ బాల కొండయ్య, ఎస్ ఈ ఏపీఎస్పీడీసీఎల్ శేషాద్రి, ఆర్టీవో సురేష్ నాయుడు డి ఎం హెచ్ ఓ డా. వెంకటేశ్వర్లు, డిపిఓ నాగరాజు నాయుడు, ఆర్టీవో డి ఆర్ డి ఎ పి డి శైలజ, పవర్ సరఫరాల శాఖ మేనేజర్ రమేష్ రెడ్డి, జిల్లా చేనేత శాఖ అధికారి బసవరాజు, డిఎస్ఓ శోభారాణి, ఐ సి డి ఎస్ పి డి సాజిదున్నిసా, తాసిల్దార్ లు రాజా, ఉదయ భాస్కర్ మోహన్ కుమార్, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణీకులు, మహిళలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న 12 మంది అంతర్ జిల్లా ముఠా సభ్యుల అరెస్ట్






ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

రూ. 46 లక్షల విలువ చేసే 313.14 గ్రాముల బంగారు, 100 గ్రాముల వెండి ఆభరణాలు, రూ. 2.50 లక్షల నగదు స్వాధీనం. వృద్ధులు, మహిళలే టార్గెట్... ధ్యాస మళ్లించి బస్సులు, ఆటోలలో దొంగతనాలు ప్రస్తుతం అరెస్టయిన వీరంతా సమీప కుటుంబ సభ్యులు కావడం గమనార్హం. అనంతపురం టూటౌన్, రూరల్ పోలీసు స్టేషన్ల పరిధిలో ఇదివరకు జరిగిన మొత్తం 8 కేసుల ఛేదింపు సొత్తు రికవరీ ఈ ముఠా అరెస్ట్ స్వాధీనంకు సంబంధించిన వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్. అరెస్ట్ అయిన నిందితుల మొత్తం 12 మంది ఏడుగురితో పాటు మరో 5 మంది మైనర్లను అదుపులోకి తీసుకుని జువైనల్ కోర్టు ముందు హాజరుపరచనున్నారు. రికవరీ చేసిన సొత్తు బంగారు ఆభరణాలు 313.14 గ్రాముల వెండి ఆభరణాలు 100 గ్రాములు 2,50,000/- మొత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు 46,00,000/- అనంతపురం టౌన్ రూరల్ పరిధిలోని 8 కేసులు. ఈ ముఠాలోని సభ్యులందరూ ఒకే కుటుంబానికి చెందినవారు. బస్ స్టాండ్లు, రద్దీగా ఉండే సెంటర్లు, ఆటోల్లో ప్రయాణించే మహిళలు, వృద్ధులే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడేవారు. ప్రయాణికుల్లా నటిస్తూ బస్సులు, ఆటోలు ఎక్కి గుట్టుచప్పుడు కాకుండా పర్సులు, బ్యాగు కొట్టేసేవారు, తోటి ప్రయాణికుల దృష్టి మళ్లించి లేదా కాళ్లతో తొక్కుతూ ఆటంకం కలిగిస్తూ హ్యాండ్ బ్యాగుల్లోని విలువైన బంగారు ఆభరణాలను దోచుకునేవారు. తీగలాగితే డొంక కదలిన చందం నేరం వెలుగులోకి వచ్చిన విధానం అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లికి చెందిన ఓ మహిళ ఆటోలో అనంతపురం వస్తుండగా, ఈ ముఠా మహిళలు ఆటో ఎక్కి ఆమె దృష్టి మళ్లించి హ్యాండ్ బ్యాగ్ లోని 25 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అనంతపురం 2- టౌన్ పోలీస్ స్టేషన్లో 240/2025 u/o 303(2) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకున్నారు. తీగలాగితే డొంక కదలిన చందంగా మిగతా కేసులు పరిష్కారమయ్యాయి. నేర చరిత్ర నిందితులకు గతంలో ప్రకాశం జిల్లాలో- 01 కేసు, కడప-02 కేసులు, బనగానపల్లె-01 కేసు, జమ్మలమడుగు-03 కేసులు, తిరుపతి-02 కేసులు, నెల్లూరు-02 కేసులు ఈ ఆ జిల్లాల్లో దొంగతనాలు చేసి జైలుకు వెళ్లొచ్చిన నేర చరిత్ర ఉంది. అనంతపురం అర్బన్ డీఎస్పీ చంద్రశేఖర్ పర్యవేక్షణలో అనంతపురం 2-టౌన్ సీఐ పుల్లయ్య వారి సిబ్బంది కేసును దర్యాప్తు చేశారు. అరెస్ట్ సమయం శుక్రవారం 10:00 గంటలకు నిందితులను అరెస్ట్ చేసి సొత్తు రికవరీ చేశారు. పోలీస్ సిబ్బందికి అభినందనలు కేసును ఛేదించి సొత్తును రికవరీ చేసిన అనంతపురం 2-టౌన్ సీఐ పుల్లయ్య, ఎస్సైలు, రుషేంద్ర బాబు, రామకృష్ణ, కరిమ్, పీసీలు, అంజన్ కుమార్, సుధాకర్, సుధాకర్, రామాంజనేయులు, పాండవ, ఇతర హెచ్సీలు, మహిళా సిబ్బందిని జిల్లా ఎస్పీ పి. జగదీష్, ప్రత్యేకంగా ప్రశంసించారు.

# వందేళ్ల ఆస్తిపై వివాదం..! -బోరు తవ్వకంతో కలకలం

### -రూ.20 కోట్ల భూమిపై నకిలీ పత్రాల ఆరోపణలు -కోర్టులో వివాదం ఉండగానే భూమిలో పనుల పట్ల అభ్యంతరం





ప్రజాభూమి, హిందూపురం టౌన్

వందేళ్లుగా తమ కుటుంబ ఆధీనంలో ఉన్న విలువైన భూమిపై వివాదం ముదిరింది. తమ పూర్వీకుల ఆస్తిని నకిలీ పత్రాలు సృష్టించి ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని భూపాలం లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కోర్టులో వివాదం కొనసాగుతుండగానే శుక్రవారం సదరు భూమిలో బోరుబావి తవ్వేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీనిని భూపాలం లక్ష్మీనారాయణ, పురిడి దేవరాజు, కుటుంబ సభ్యులు, మరికొందరు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మోతుకుపల్లి గ్రామానికి చెందిన భూపాలం లక్ష్మీనారాయణ 1937లో ఈ భూమిని కొనుగోలు చేసినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అప్పటి నుంచి తరతరాలుగా తమ కుటుంబమే భూమిని అనుభవిస్తూ వస్తోందని తెలిపారు. ముదిరెడ్డిపల్లి మెయిన్ రోడ్డు నుంచి మోతుకుపల్లి వెళ్లే మార్గంలో ఉన్న సుమారు ఆరు ఎకరాల భూమి ప్రస్తుత మార్కెట్ విలువ రూ.20 కోట్ల వరకు ఉంటుందని బాధితులు పేర్కొంటున్నారు. ఈ విలువైన భూమిపై కొందరు రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని నకిలీ పత్రాలు, తప్పుడు రెవెన్యూ రికార్డులు సృష్టించి ఇతరుల పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా చిలమత్తూరు ప్రాంతానికి చెందిన వ్యక్తి పేరుతో పట్టాదారు పాస్‌బుక్ సృష్టించి, దాని ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత రిజిస్ట్రేషన్, రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. భూమి హక్కుల విషయంలో తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించామని, తమకు అనుకూలంగా తీర్పు కూడా వచ్చిందని భూపాలం లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ పరిస్థితుల్లో వివాదాస్పద భూమిలోకి వచ్చి బోరుబావి తవ్వేందుకు ప్రయత్నించడం వెనుక అధికార బలమే కారణమని ఆరోపించారు. కోర్టులో ఉన్న ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయించడంతో పాటు భూమిలో పనులు చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. మొత్తం వ్యవహారం వెనుక ఓ ముఖ్య నేత ఉండి నడిపిస్తున్నారని ఆరోపించారు. అలాగే రిజిస్ట్రేషన్ చట్టబద్ధత, రెవెన్యూ రికార్డులు, భూమిపై హక్కులు తదితర అంశాలపై అధికారిక విచారణలోనే వాస్తవాలు తేలాల్సి ఉంది. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఈ వ్యవహారం గురించి పూర్తి సమాచారం లేదని, వాస్తవాలు ఆయనకు తెలిస్తే తమకు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందని, ఎమ్మెల్యే స్వయంగా ఈ వ్యవహారంపై దృష్టి సారించి పాత రికార్డులు, కోర్టు పత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించి అసలు నిజాలను వెలుగులోకి తీసుకురావాలి అని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. తమ కుటుంబానికి చెందిన పాత దస్తావేజులు, అడంగల్, 1-బి, పట్టాదారు పాస్‌బుక్‌లు, మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ పత్రాలు సహా అన్ని ఆధారాలను అధికారులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు భూమిలో బోరు తవ్వకాలు, నిర్మాణాలు, విక్రయాలు లేదా ఇతర బదలాయింపులు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ భూమికి సంబంధించిన వందేళ్ల నాటి రికార్డుల నుంచి ఇటీవల జరిగిన రిజిస్ట్రేషన్ వరకు ప్రతి అంశాన్ని ఉన్నతస్థాయి అధికారులు నిష్పక్షపాతంగా పరిశీలించాలని బాధితులు కోరుతున్నారు. నకిలీ పత్రాలు, తప్పుడు రెవెన్యూ రికార్డులు లేదా అక్రమ రిజిస్ట్రేషన్ జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు వందేళ్లుగా తమ కుటుంబం అనుభవిస్తున్న ఆస్తిని కాపాడుకోవాలని బాధితులు ఆందోళన చేస్తుండగా.. మరోవైపు భూమిలో బోరు తవ్వేందుకు జరిగిన ప్రయత్నం వివాదాన్ని మరింత తీవ్రతరం చేసినట్లయింది. దీంతో ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ ఎప్పుడు జరుగుతుంది, అసలు భూమి హక్కులు ఎవరివి, రిజిస్ట్రేషన్ ఏ ఆధారాలతో జరిగింది, అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఈ వివాదంపై స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బాధిత కుటుంబం కోరుతోంది.

# శింగనమల నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించండి

### భారతీయ జనతా పార్టీ, శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి.



ప్రజా భూమి పుట్లూరు.

పుట్లూరు మండల కేంద్రంలోఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ శింగనమలనియోజకవర్గం కో కన్వీనర్ కుందు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూఅనంతపురం జిల్లాలోని శింగనమల నియోజకవర్గంలో ప్రస్తుతం ఎదురవుతున్న తీవ్రమైన కరువు పరిస్థితిపై సమావేశంలో చర్చించారు. శింగనమల నియోజకవర్గం ఈ ఏడాది సరైన వర్షాలు లేకపోవడంతో శింగనమల నియోజకవర్గంలోని రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఫలితంగా పంటలు వేయడం సాధ్యం కావడం లేదు. సమావేశంలో ముఖ్యంగా నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఈ పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరుగుతున్నది. శింగనమల నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. ఈ నియోజకవర్గానికి ప్రత్యేకంగా క్రాఫ్ బుకింగ్ నిర్వహించాలని పంట వేయని, పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే కరువు సహాయం అందించాలని కోరారు. ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని ఎమ్మెల్యే ని బీజేపీ నాయకులు కోరారు ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు రామ్మోహన్, శ్రీనాథ్ యాదవ్, రామిరెడ్డి నరసింహా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఉత్తమ రెడ్డి, రామనాథ రెడ్డి,రామశేఖ రెడ్డి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూనియర్ డాక్టర్ల న్యాయమైన స్టైపెండ్ పెంపు డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## -మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల : ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ డాక్టర్లు, పీజీ వైద్య విద్యార్థులు, ఇంటర్న్‌లు, రెసిడెంట్ డాక్టర్లు స్టైపెండ్ పెంపు కోసం చేపడుతున్న ఆందోళనకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల్లో పనిచేస్తున్న పీజీ వైద్యులు, జూనియర్ డాక్టర్లు ప్రతిరోజూ అనేక గంటలు విధులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అత్యవసర విభాగాలు, జనరల్ వార్డులు, ఐసీయూలు, ఆపరేషన్ థియేటర్లు, ప్రసూతి మరియు ఇతర అత్యవసర వైద్య సేవల్లో రెసిడెంట్ డాక్టర్ల సేవలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థకు రెసిడెంట్ డాక్టర్లు వెన్నెముక లాంటివారు. వారి కష్టానికి, బాధ్యతలకు, పని భారానికి అనుగుణంగా స్టైపెండ్ ఉండాల్సిన అవసరం ఉంది" అని డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అన్నారు. స్టైపెండ్ సవరణ చాలా కాలంగా పెండింగ్‌లో ఉండటంతో వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు మరియు రెసిడెంట్ డాక్టర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయాలు, వసతి మరియు విద్యా ఖర్చులు, అలాగే వైద్యులపై పెరుగుతున్న పని ఒత్తిడిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. జీవో 287 ప్రకారం స్టైపెండ్ సవరణను వెంటనే అమలు చేయడంతో పాటు, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కనీసం 30 శాతం స్టైపెండ్ పెంపును ప్రభుత్వం మంజూరు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా, 2026 జనవరి 1వ తేదీ నుంచి సవరించిన స్టైపెండ్‌ను అమలు చేసి, అప్పటి నుంచి రావాల్సిన బకాయిలను కూడా పూర్తిగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.



జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఆందోళనను కేవలం సమ్మెగా చూడకుండా, తమ న్యాయమైన హక్కులు మరియు సంక్షేమం కోసం వారు చేస్తున్న ప్రజాస్వామ్య పోరాటంగా ప్రభుత్వం అర్థం చేసుకోవాలని డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అన్నారు. సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎపిజెయుడిఎ ప్రతినిధులతో వెంటనే అర్థవంతమైన చర్చలు జరిపి, వారి డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అత్యవసర వైద్య సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తూనే, జూనియర్ డాక్టర్ల న్యాయమైన డిమాండ్లను గౌరవించి ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యుల సంక్షేమం అనేది కేవలం వైద్యుల సమస్య కాదు. వైద్యుల సంక్షేమమే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి, ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి పునాది" అని డాక్టర్ కళ్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. జూనియర్ డాక్టర్లు, పీజీ వైద్య విద్యార్థులు, ఇంటర్న్‌లు మరియు రెసిడెంట్ డాక్టర్ల న్యాయమైన స్టైపెండ్ పెంపు డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే ఆమోదించి, 2026 జనవరి 1 నుంచి అమలు చేయాలని, పెండింగ్ బకాయిలను చెల్లించాలని ఆయన స్పష్టంగా డిమాండ్ చేశారు.

# పోరుమామిళ్లలో ఘనంగా అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబివిపి తిరంగా ర్యాలీ-అంబరాన్ని అంటిన విద్యార్థుల దేశభక్తి!





ప్రజాభూమి పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబివిపి పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో,భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రోజున అత్యంత వైభవంగా 'తిరంగా ర్యాలీ' నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానికంగా అద్భుతమైన స్పందనను సంతరించుకుంది.?దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, నేటి యువతలో దేశభక్తిని మరియు జాతీయ భావాలను మరింత పెంపొందించే ఉద్దేశంతో ఈ భారీ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు, యువకులు ఉత్సాహంతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ర్యాలీ ప్రధాన ఆకర్షణగా నిలిచిన 80 మీటర్ల భారీ జాతీయ జెండా అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులందరూ జెండాను అత్యంత గౌరవప్రదంగా చేబూని, "భారత్ మాతా కీ జై", "వందేమాతరం" అనే ప్రతిధ్వనులతో పట్టణ వీధులను హోరెత్తించారు.దేశభక్తి నినాదాలతో పోరుమామిళ్ల పట్టణమంతా దేశభక్తి వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకుడు అఖిలాష్ మాట్లాడుతూ... "స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని, దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. రేపటి భారతదేశాన్ని బలమైన శక్తిగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత నేటి యువతపై ఉంది" అని పిలుపునిచ్చారు.?ఈ తిరంగా ర్యాలీ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్క విద్యార్థికి, ఏబీవీపీ కార్యకర్తలకు, స్థానిక ప్రజలకు మరియు మీడియా మిత్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ రాష్ట్ర నాయకులు,బిజెపి రాష్ట్ర నాయకుడు బసిరెడ్డి మనోహర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుప్రజ, నాగేంద్ర, రమణాచారి, పందిరి, రామ సుబ్బారెడ్డి, సిఐ హేమ సుందర్ రావు,ఎంఈఓ ఓబులేసు, ఎంపీడీవో ఉపేంద్ర, ఏబీవీపీ నాయకులు చంద్ర,కార్తీక్, హర్ష,శివ,బ్రహ్మయ్య, ముని, సతీష్, జైచంద్ర,రవీంద్ర,యాసిన్,రితీష్,దినేష్ మరియు వివిధ పాఠశాల కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయ వ్యవస్థ కనుమరుగు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల : గ్రామ సచివాలయ వ్యవస్థ కనుమరుగు .పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి.మాజీ పంచాయతీరాజ్ ఢ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు. ముందుగా రేపు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపు ప్రజలందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బావూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకురావడం జరిగింది. నేను ప్రభుత్వ సలహాదారునిగా పదవి చేపట్టినప్పటినుండి రాష్ట్రంలోని 17 జిల్లాల్లో పర్యటించి. పరిశీలించడం జరిగింది. సచివాలయ వ్యవస్థ పనితీరు బాగా ఉందని ప్రజలు చెప్పేవారని. దేశంలో ఏ రాష్ట్రంలో కానీ ఇటువంటి సౌకర్యం లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15004. సచివాలయాలను నిర్మించి ఒకేసారి ఒకే నోటిఫికేషన్ తో దాదాపు ఒక లక్ష 40 వేల. ఉద్యోగాలను నిరుద్యోగ యువతకు కల్పించారని. 50 కుటుంబాలకు ఒకరి చొప్పున వాలంటీర్లను . 2 లక్షల 50 వేల మందిని నియమించారని. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అదే విధంగా చేశారని. సచివాలయ వ్యవస్థలో, 536. రకాల సేవలను తీసుకురావడం జరిగిందని. అలాగే రైతు భరోసా కేంద్రాలను. ఆరోగ్య కేంద్రాలను. డిజిటల్ లైబ్రరీలను. పాల కేంద్రాలను. వక్క భవనాలను వేలకోట్ల రూపాయలతో ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగిందని. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు ఎరువులు. సలహాలు. సూచనలు. ఇవ్వడమే కాక. గిట్టుబాటు లేని పంటలకు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేశారని. ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రతి ఇంటికి పోయి బీపీ షుగరు మందులు ఇవ్వడమే కాక ప్రతిరోజు వారిని పరీక్షించే వారిని. సచివాలయం ద్వారా. బస్సు టికెట్లు, రైల్వే టికెట్లు. ఫ్లైట్ టికెట్లు. చేసుకునే అవకాశం కల్పించారని. అలాగే భూముల రిజిస్ట్రేషన్ సదుపాయాలు కూడా కల్పించే వారని.ఇప్పుడు కూటమి ప్రభుత్వం చంద్రబాబు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత అవన్నీ కూడా కనుమరుగయ్యాయని. గతంలో ప్రతి సచివాలయంలోనూ 10 నుంచి 13 మంది సిబ్బంది ఉండేవారని ఇప్పుడు కేవలం నలుగురు ఐదుగురు మాత్రమే సిబ్బంది ఉన్నారని. రాబోయే రోజుల్లో సచివాలయ వ్యవస్థ కనుమరుగయ్యే పరిస్థితి కనపడతావుందని. అందుకే ప్రజలు సచివాలయ వ్యవస్థ . పూర్వపు వైభవం రావాలంటే .జగన్ అన్న. ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని నాగార్జునరెడ్డి అన్నారు.



# ఎన్డీఏ కూటమి విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి : యల్లటూరు



ప్రజాభూమి, సిద్ధవటం: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్‌చార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు పిలుపునిచ్చారు. సిద్ధవటం మండలం భాకరాపేటలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ మాజీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ సీనియర్ టీడీపీ నేత పుత్తా రామచంద్రయ్య ఏర్పాటు చేసిన తేనీటి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు శ్రీనివాసరాజును ఆత్మీయంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి శ్రేణులు ఐక్యంగా, సమష్టి కృషితో పనిచేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేస్తూ స్థానిక సంస్థల్లో ఎన్డీఏ కూటమి జెండా ఎగురవేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కొమరా వెంకట నరసయ్య, మామిళ్ల ఈశ్వరయ్య, కిరణ్ స్వామి, రామ్మోహన్ నాయుడు, పాములూరు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు రెడ్డి, కృష్ణారెడ్డి, బాషా, సుధీర్ రాయల్, పుత్తా బాలయ్య, కడితం రామ మోహన్ నాయుడు, పుత్తా చలపతి, పుత్తా ఎల్లయ్య, పుత్తా శివానంద, సత్తార్ బాషా, జబల బాబు గౌడ్, బాలచంద్ర, పుల్లయ్య, సుబ్బయ్య, గంగాధర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# భవితా కేంద్రంలో స్క్రైబ్‌లకు ఘన సన్మానం

## - దివ్యాంగ విద్యార్థులకు పరీక్షల్లో సహకరించిన విద్యార్థులకు బహుమతులు



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక భవిత దివ్యాంగుల విద్యా వనరుల కేంద్రంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు స్క్రైబ్‌లుగా సహకరించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. భవిత కేంద్రం పరిధిలో పదో తరగతిలో నలుగురు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎనిమిది మంది, రెండో సంవత్సరంలో ఒక విద్యార్థి ఉత్తీర్ణత సాధించారు. పరీక్షల సమయంలో వారికి సహకరించిన స్క్రైబ్‌ల సేవలను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమగ్ర శిక్షా అభియాన్ సమన్వయకర్త వెంకటసుబ్బయ్య, ఎంఈఓలు వెంకటరామిరెడ్డి, స్టాలిన్ బజాక్, జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఖయ్యూమ్, జూనియర్ కళాశాల అధ్యాపకురాలు షాహిదా భాను హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధికి భవిత కేంద్రం సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం ఎంఈఓ వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ పద్మావతమ్మ, సాగర్ రాజు భవిత కేంద్రానికి ఒపెన్ ర్యాక్, ఫ్యాన్లు అందించడం అభినందనీయమన్నారు. అలాగే ఎంఈఓ స్టాలిన్ బజాక్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. షాహిదా భాను మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులకు డిగ్రీ ప్రవేశాలకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పీ సర్సనిలుజ, ఐఈఆర్టీలు యశోద, సుజాత, సీఆర్పీ సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇండిపెండెన్స్ డే సందర్భంగా

# విద్యార్థుల్లో దేశభక్తిని అలవర్చాలి-కరస్పాండెంట్ రామకృష్ణ





ప్రజాభూమి పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులతో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆట పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాలు, సాధారణ జ్ఞానం, సమయస్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకులు, భారత రాజ్యాంగం తదితర అంశాలపై తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపల్ కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యతో పాటు దేశం పట్ల బాధ్యతను కూడా ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వం, ఆత్మవిశ్వాసం, సమయస్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి చేశారు.

# సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలి

## - రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి వినతిపత్రం అందజేత



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని పులివెందుల రోడ్డులోని గురుమూర్తితోట, బైట్ మాల వీధుల్లో నూతన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కోరారు. శుక్రవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా సంయుక్త కార్యదర్శి, ఫిజియోథెరపీ వైద్యుడు డా. యోగీశ్వర్‌బాబు, ఆ ప్రాంత వాసి నేతి శంకర్‌తో పాటు పలువురు మంత్రిని కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. గత 17 ఏళ్ల క్రితం నిర్మించిన సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నదని, తాగునీటి పైప్‌లైన్ కోసం రోడ్లు తవ్వడంతో పరిస్థితి మరింత అధ్వానంగా మారిందని మంత్రికి వివరించారు. తమ నివాస ప్రాంతాల నుంచి ప్రధాన రోడ్లకు చేరుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వర్షాకాలంలో ఆ సమస్యలు మరింత ఎక్కువవుతున్నాయని, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్ల పరిసరాల్లోనే మురుగునీరు నిలిచిపోతున్నదని పేర్కొన్నారు. మంత్రి చొరవ చూపి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఎల్లారెడ్డి, బయపు రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాధవరం-1లో జగనన్న కాలనీ వాసుల అవస్థలు

## - ముళ్ళ పొదల్లో రోడ్డు కనిపించక విద్యార్థులు, ప్రజలకు ఇబ్బందులు - రాత్రివేళల్లో విషపురుగుల భయం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ సమీపంలో నిర్మించిన జగనన్న హౌసింగ్ కాలనీలో మౌలిక వసతుల కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీకి వెళ్లే రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు పెరిగిపోవడంతో రహదారి సరిగా కనిపించక, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడుతున్నారని కాలనీ వాసులు తెలిపారు. రాత్రివేళల్లో విద్యుత్ దీపాలు లేకపోవడంతో విషపురుగుల సంచారం పెరిగి భయాందోళనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి ముళ్లపొదలు తొలగించడంతో పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసయ్యను వివరణ కోరగా, మాధవరం హౌసింగ్ కాలనీలో రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను తొలగించే విషయాన్ని స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# ఓటరు జాబితాలో తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలి



ప్రజాభూమి, సిద్ధవటం: ఓటరు జాబితాలో నమోదైన వివరాలను పరిశీలించుకుని, ఏవైనా తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని సిద్ధవటం తహసీల్దార్ విజయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం భాకరాపేట గ్రామ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకుని, తప్పులు ఉన్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించి సవరణలు చేసుకోవాలని తెలిపారు. కొంతమంది ఓటర్లకు నోటీసులు జారీ చేశామని, వారు తమ చిరునామాకు సంబంధించిన ధ్రువపత్రాలను సమర్పించి ఓటు హక్కును పొందాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మాధవీలత, వీఆర్వోలు కేశవులు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్‌తో 14 వేల సీడ్ బాల్స్ చల్లింపు



ప్రజాభూమి, సిద్ధవటం: కడప ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని సిద్ధవటం మండలం బాకరాపేట ఫారెస్ట్ బీట్ పరిధిలో తోలగుంట బావి రాస్తా, పాలకొండలు సమీప అటవీ ప్రాంతంలో గురువారం డ్రోన్ ద్వారా సీడ్ బాల్స్ చల్లారు. కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో మొత్తం 14 వేల సీడ్ బాల్స్‌ను డ్రోన్ ద్వారా అటవీ ప్రాంతంలో విత్తనాలుగా చల్లినట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు తెలిపారు. అటవీ ప్రాంతాల్లో పచ్చని చెట్లను సరికివేయడం నేరమని, అడవులను వచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీవో ఇంద్ర, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులతో 300కుపైగా మొక్కల నాటకం

## -వచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు పెంచాలి



ప్రజాభూమి, సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారి పరిధిలోని సిద్ధవటం మండలంలోని జేఎంజే కళాశాల ప్రాంగణంలో గురువారం విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కడప డీఎఫ్ఓ రాజశేఖర్‌బాబు ఆదేశాల మేరకు, కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ సూచనలతో కళాశాల ప్రాంగణంలో 300కుపైగా మొక్కలను నాటినట్లు కళాశాల ప్రిన్సిపల్ రాగిణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు సహకరించాలని సూచించారు. కొండలకు నిప్పు పెట్టడం వల్ల వన్యప్రాణులకు ప్రాణహాని కలిగే అవకాశం ఉందని, ఈ విషయాన్ని విద్యార్థులు తమ గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎఫ్‌బీవో కృష్ణవేణి, అటవీశాఖ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలక్ష్మిగా దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత

## - శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ నేతృత్వంలో శ్రీ వాసవి మాతకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. అనంతరం శ్రీ వాసవి మాతను ఆదిలక్ష్మిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి శ్రీ వాసవి మాతకు పీఠంపై కొలువుదీర్చి భజనలతో మోస్తూ మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లలితా సహస్రనామావళి, వాసవి అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్‌రావు, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు దొంతు సుబ్బారావు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మతో పాటు ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని వారి నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆయనకుసాదరంగా పూలమాల శాలువాతో సత్కరించారు, ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి ని ఘనంగా సత్కరించి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య ప్రతిమను జ్ఞాపికగా బహూకరించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం లోని రాజకీయ సమస్యలపై ప్రస్తావించారు. ఆయనతోపాటు పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి తదితరు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితులపై దాడులు నశించాలి- కాంగ్రెస్ పార్టీ



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.
శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రామ్ లీలా మైదానం వద్ద జరిగిన కార్యక్రమం లో పాల్గొన ప్రాంతాని ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో గంగా జలంతో శుద్ధి చేయడం పై మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వినతి పత్రం అందజేసి నిరసన తెలియజేశారు.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వారు ఖర్గే పాల్గొన సమావేశ ప్రాంతాని గంగా జలంతో శుద్ధి చేయడం, దళితుల పట్ల ప్రత్యక్షంగా చూపిన కుల వివక్ష కి, అంటరానితనానికి నిదర్శనం అని, దళితులు వెనుకబడిన వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ,కేకేసీ నియోజకవర్గ అధ్యక్షులు ఫక్రుదీన్,నాగరాజు, మహేష్, దిలీప్,వెంకటరత్నం, మాస్,చరణ్,జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబియులో మువ్వెన్నల జెండా రెపరెపలు..!

### తిరంగా ర్యాలీలో భారీగా పాల్గొని దేశభక్తిని చాటుకున్న విద్యార్థులు..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తిరుపతిలోని ప్రముఖ విద్యాసంస్థ మోహన్ బాబు యూనివర్సిటీలో శుక్రవారం కళ్ళు మిరుమిట్లు గొలిపే విధంగా భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ కలెక్షన్ కింగ్ డాక్టర్ మంచు మోహన్ బాబు మార్గదర్శకత్వంలో, ప్రో" చాన్సలర్ మంచు విష్ణు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం క్యాంపస్ పరిసరాల్లో అపూర్వమైన దేశభక్తి వాతావరణాన్ని నింపింది. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది వేలాదిగా తరలివచ్చి ఈ వేడుకను ఒక మహోత్సవంగా మార్చారు. ర్యాలీ ప్రారంభానికి ముందే క్యాంపస్ అంతా భారత్ మాతా కీ జై, వందేమాతరంనినాదాలతో మారుమోగిపోయింది. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకున్న వేలాది మంది విద్యార్థులు క్రమశిక్షణతో సుదీర్ఘమైన మానవహారంగా ఏర్పడి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ యాజమాన్యం ప్రత్యేకంగా రూపొందించిన వందల అడుగుల పొడవైన భారీ జాతీయ పతాకం ఈ ర్యాలీకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ఆ భారీ త్రివర్ణ పతాకాన్ని అత్యంత గౌరవపూర్వకంగా చేతబూని నడుస్తుండగా, క్యాంపస్ ప్రాంగణం అంతా త్రివర్ణ శోభితమై దేశభక్తి సంద్రంగా మారింది.?ఈ సగర్వ క్షణాల్లో ప్రో" చాన్సలర్ మంచు విష్ణు మాట్లాడుతూ, విద్యార్థుల్లో కేవలం సబ్జెక్టు జ్ఞానాన్ని మాత్రమే కాకుండా, దేశం పట్ల బాధ్యతను, జాతీయ భావాన్ని పెంపొందించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, నవభారత నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. దేశభక్తి గీతాల ఆలపనల మధ్య సాగిన ఈ తిరంగా ర్యాలీ.. విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని రగిలించడమే కాకుండా, చూసే ప్రతి ఒక్కరిలోనూ అమితమైన గర్వాన్ని, స్ఫూర్తిని నింపింది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సారథి, వైస్ ఛాన్సలర్ రమణ, పిఆర్వో రవిశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆధ్వర్యంలో రేపు (ఆగస్టు 15) తిరుపతి పోలీస్ మైదానంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి ఈరోజు రిహార్సల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ రిహార్సల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు,హాజరై వేడుకల ఏర్పాట్లు, పరేడ్ నిర్వహణ, భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా పరేడ్ కమాండర్ ద్వారా జిల్లా ఎస్పీ కి వందనం సమర్పించారు. అనంతరం పరేడ్ బృందాల కవాతును జిల్లా ఎస్పీ పరిశీలించారు.



వేడుకల్లో పాల్గొనే పోలీస్ సిబ్బంది కవాతు, క్రమశిక్షణ, సమన్వయం, భద్రతా ఏర్పాట్లు, వేదిక నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటున్న పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. గత కొంతకాలంగా వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, వాటిని పకడ్బందీగా మరియు సమర్థవంతంగా నిర్వహిస్తున్న అధికారులను అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లా పోలీస్ శాఖ క్రమశిక్షణ, సమన్వయం, అంకితభావాన్ని ప్రతిబింబించేలా ఎలాంటి లోపాలకు తావులేకుండా అత్యంత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రేపటి వేడుకల్లో రిహార్సల్‌లో చూపిన క్రమశిక్షణ, సమన్వయం, అంకితభావాన్ని కొనసాగిస్తూ విధులు నిర్వహించి తిరుపతి జిల్లా పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీనివాసులు (పరిపాలన), రవి మనోహరాచారి (శాంతిభద్రతలు), శ్రీనివాసరావు (సాయుధ), డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనారోగ్య పాలు

### ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతపై పలు అనుమానాలు.




ప్రజా భూమి ప్రతినిధి తడ.
కాలం చెల్లిన ఫైర్ సిలిండర్లు, హాస్పిటల్ మొత్తం అపరిశుభ్రత.హాస్పిటల్స్ లో అపరిశుభ్రత వల్ల వ్యాధులు సోకే ప్రమాదం.తిరుపతి జిల్లా తడ మండలం లోని ఓబుల్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వాని స్థితిలో ఉంది. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారం రోజుల నుండి శుభ్రం చేయకుండానే వచ్చిన రోగులకు వైద్యం చేయడం ఆస్యాస్పదంగా ఉంది. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులు హాస్పిటల్‌ను చూసి అసహ్యించుకునే స్థితిలో ఉంది. అసలు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ఉన్నారా లేరా అనేటట్లు అనుమానం కూడా కలుగుతుంది. సిబ్బంది ఉన్నట్లయితే హాస్పిటల్ పరిసర ప్రాంతాలను శానిటేషన్ వర్కర్ల ద్వారా శుభ్రం చేయలేని స్థితిలో డాక్టర్లు ఉన్నారా?. ఈ హాస్పిటల్ పై ఉన్నతాధికారులు స్పందించి హాస్పిటల్ క్షుణ్ణంగా పరిశీలించాలని సంబంధిత అధికారులపై తమ చర్యలు తీసుకోవాలని రోగులు తెలియజేస్తున్నారు.

# "సురక్షిత చిత్తూరు - మీ భద్రత మా బాధ్యత"

- ప్రతి ప్రయాణంలో హెల్మెట్ ధరించడం అలవాటు కాదు, బాధ్యత --జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్
- రోడ్డు ప్రమాదం ఒక ప్రాణాన్ని మాత్రమే కాదు ఒక కుటుంబ భవిష్యత్తును మార్చేస్తుంది; -జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్





ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు
రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధారణ ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే ఉద్దేశంతో "సురక్షిత చిత్తూరు -- మీ భద్రత మా బాధ్యత" కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో కార్వేటినగరం మండలం అమ్మపల్లి క్రాస్ వద్ద 1000 మందికి ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేసి, అనంతరం అమ్మపల్లి క్రాస్ నుండి కార్వేటినగరం పోలీస్ స్టేషన్ వరకు 1000 మందితో మెగా హెల్మెట్ బైక్ ర్యాలీ నిర్వహించారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి,ఐపీఎస్అధ్యక్షతన నిర్వహించిన. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐఎస్ఐ, జి.డి. నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు థామస్ హాజరయ్యారు. సందర్భంగా పారిశ్రామికవేత్త మాదిరాజు గణేష్ రాజు కుమార్ రాజు 1000 హెల్మెట్లను ఉచితంగా వితరణ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపిఎస్ మాట్లాడుతూ...– "రోడ్డు ప్రమాదం ఎప్పుడు, ఎలా జరుగుతుందో మనం ముందుగా ఊహించలేం. ప్రమాదం మన తప్పిదం వల్ల మాత్రమే జరగాల్సిన అవసరం లేదు. ఎదురుగా వచ్చే వాహనం నిర్లక్ష్యంగా నడపడం, రోడ్డు పరిస్థితులు సరిగా లేకపోవడం, వర్షం పడుతున్న సమయంలో రహదారిపై జారుడు పరిస్థితులు ఏర్పడటం వంటి అనేక కారణాల వల్ల కూడా ప్రమాదాలు సంభవించవచ్చు. అందుకే ద్విచక్ర వాహనదారులు ప్రతిసారి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ కేవలం తలకు రక్షణ కల్పించే పరికరం మాత్రమే కాదు -- అది మిమ్మల్ని, మీ కుటుంబాన్ని కాపాడే రక్షణ కవచం. హెల్మెట్ ధరించకుండా ప్రమాదానికి గురైతే తలకు తీవ్ర గాయాలు కావడంతో కొన్నిసార్లు కోమాలోకి వెళ్లే పరిస్థితి కూడా ఏర్పడుతుంది. అలాంటి సమయంలో వ్యక్తి ప్రాణాలతో బయటపడినా, కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఒక మంచి హెల్మెట్ కొనడానికి సుమారు రూ.1,000 నుంచి కొంత ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ హెల్మెట్ లేకుండా ప్రమాదానికి గురైతే చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి రావచ్చు. మన జీవితంలో మొబైల్ ఫోన్ ఎంత నిత్యవసరంగా మారిందో, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ కూడా అంతే తప్పనిసరి రక్షణ పరికరంగా భావించాలి. ఇంటి నుంచి బయటకు బైక్‌పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం అలవాటుగా కాకుండా బాధ్యతగా భావించాలి.



ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేసారు. జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్, ఐఎస్ఐ మాట్లాడుతూ... "గత ఐదు సంవత్సరాల రోడ్డు ప్రమాద గణాంకాలను పరిశీలిస్తే చిత్తూరు జిల్లాలో ప్రతి ఏడాది కనీసం 350 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. వీరిలో సుమారు 150 నుంచి 170 మంది వరకు ద్విచక్ర వాహనదారులే ఉన్నారు. ఇది కేవలం ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య మాత్రమే. అదనంగా, ప్రతి ఏడాది సుమారు 400 నుంచి 450 మంది ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడుతున్నారు. వీరిలో చాలామంది చేతులు, కాళ్లు విరగడం, తలకు తీవ్ర గాయాలు కావడం వంటి సమస్యలతో నెలల తరబడి ఆసుపత్రుల్లో చికిత్స పొందాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి ప్రమాదానికి గురై ఆసుపత్రి పాలైతే ఆ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర సంక్షోభంలోకి వెళ్లే అవకాశం ఉంది. అందువల్ల రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. జాతీయ స్థాయిలో కూడా ప్రతి ఏడాది సుమారు 1.6 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతుండగా, సుమారు 5 లక్షల మంది గాయాలపాలవుతున్నారు. వీరిలో కొంతమంది శాశ్వత వైకల్యానికి గురై ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. రోడ్డు ప్రమాదం అనేది కేవలం ఒక వ్యక్తికి జరిగిన విషాదం కాదు. దాని ప్రభావం మొత్తం కుటుంబంపై పడుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ వంటి రక్షణ చర్యలను తప్పనిసరిగా పాటిస్తూ, ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి జాగ్రత్తగా ప్రయాణించాలని తెలియజేసారు." శాసనసభ్యులు థామస్ మాట్లాడుతూ... రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు వేగం కంటే ప్రాణం ముఖ్యమని గుర్తించాలి. హెల్మెట్ ధరించడం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా మన కుటుంబం పట్ల మనకున్న బాధ్యత. చిత్తూరు జిల్లా పోలీసులు 'సురక్షిత చిత్తూరు -- మీ భద్రత మా బాధ్యత' కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు 1000 మందికి ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయం. ఈ కార్యక్రమానికి పారిశ్రామికవేత్త, సమాజ సేవకులు శ్రీ మాదిరాజు గణేష్ రాజు కుమార్ రాజు హెల్మెట్లను వితరణ చేయడం అభినందనీయం. ఇలాంటి సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినిస్తాయి. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా బాధ్యతగా పర్యవేక్షించాలి. మనమంతా కలిసి రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత చిత్తూరును నిర్మిద్దాం." ఈ సందర్భంగా 1000 హెల్మెట్లను అధికారులు, ప్రజాప్రతినిధులు ద్విచక్ర వాహనదారులకు అందజేశారు. అనంతరం హెల్మెట్ ధరించిన 1000 మంది ద్విచక్ర వాహనదారులతో అమ్మపల్లి క్రాస్ నుండి కార్వేటినగరం పోలీస్ స్టేషన్ వరకు మెగా బైక్ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ లను వితరణ చేసిన పారిశ్రామికవేత్త మాదిరాజు గణేష్ రాజు కుమార్ రాజు ని జిల్లా ఎస్పీ కలెక్టర్ మరియు ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగరి ఇంచార్జ్ డి.ఎస్పీ జె.రాంబాబు, కార్వేటినగరం సి.ఐ. హనుమంతప్ప, ఎస్.బి. ఇన్స్పెక్టర్ మురళీ, ఎస్.ఆర్. పురం ఎస్.ఐ. సుమన్, పాలసముద్రం ఎస్.ఐ. రాజశేఖర్ రెడ్డి, కార్వేటినగరం ఎస్.ఐ. తేజస్విని, వెదురుకుప్పం ఎస్.ఐ.నవీన్ బాబు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా భూమి ఎఫెక్ట్.. శెట్టిపల్లి-చెన్నాయగుంట సచివాలయానికి నేమ్‌బోర్డు ఏర్పాటు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
శెట్టిపల్లి--చెన్నాయగుంట గ్రామ సచివాలయ భవనానికి కనీసం పేరుపలక కూడా లేకపోవడంపై ప్రజా భూమిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ప్రజా భూమి కథనం వెలువడిన అనంతరం సచివాలయ భవనం వద్ద పెయింట్‌తో సచివాలయం పేరును స్పష్టంగా కనిపించేలా నేమ్‌బోర్డు తరహాలో ఏర్పాటు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గతంలో సచివాలయ భవనం వద్ద ఎలాంటి గుర్తింపు బోర్డు లేకపోవడంతో ప్రభుత్వ సేవల కోసం వచ్చే ప్రజలు, వృద్ధులు, కొత్తగా గ్రామానికి వచ్చే వారు కార్యాలయాన్ని గుర్తించేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రజా భూమి తన కథనం ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. వివరాలతో కూడిన సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని కూడా స్థానికులు కోరారు.ఈ నేపథ్యంలో ప్రజా భూమి కథనం ప్రభావంతో కనీసం సచివాలయాన్ని గుర్తించేలా పెయింట్‌తో పేరు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజా భూమి న్యూస్ పేపర్ చేస్తున్న సేవలను వారు అభినందించారు.ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా తన వంతు పాత్ర పోషించాలని ప్రజా భూమి యాజమాన్యాన్ని గ్రామస్థులు కోరారు. ప్రజా భూమి కథనంతో సమస్యకు కొంతవరకు పరిష్కారం లభించిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి మరిన్ని మంచి పనులు జరిగేలా చూడాలని గ్రామస్థుడురాజ్‌కుమార్ కోరారు. అదేవిధంగా, సచివాలయంలో పనిచేసే శాఖలు, అందించే ప్రభుత్వ సేవలు, కార్యాలయాల వివరాలతో కూడిన శాశ్వత సూచిక బోర్డును కూడా ఏర్పాటు చేయాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ప్రజలకు సులభంగా గుర్తించేలా ప్రభుత్వ కార్యాలయాల వద్ద అవసరమైన అన్ని సూచికలు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కొల్లడం రెవెన్యూలో చక చక సాగుతున్న సర్వే పనులు



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.
శ్రీ సిటీ విస్తరణకు రైతుల నుంచి సంపూర్ణ సహకారం వస్తుండటంతో భూ సేకరణ పనులు వేగవంతంగా సాగుతోంది. సత్యవేడు మండలం కొల్లడం రెవిన్యూ పరిధిలో సుమారు 35 ఎకరాల భూములు మాదనపాలెం గ్రామస్తుల అనుభవంలో ఉంది. ఈ భూములకు సంబంధించి భూ సేకరణకు గాను ప్రభుత్వ నోటిఫికేషన్ కూడా ఇచ్చిన విషయం తెలిసిందే ఇదిలా ఉండగా శ్రీ సిటీ రావడంతో అనేక విధాలుగా లబ్ధి పొందిన మాదనపాలెం గ్రామస్తులు శ్రీ సిటీ విస్తరణకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఆ మేరకు రికార్డులు ప్రకారం భూ సర్వే చేసుకొని పరిహారం త్వరగా ఇప్పించాలని మాదనపాలెం వాసులు సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి దేవేందర్ రెడ్డిని అభ్యర్థించారు రైతుల అభ్యర్థన మేరకు.. రెవెన్యూ సిబ్బంది భూములను రైతుల సమక్షంలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ వివరాలు ఆరా తీయడం జరుగుతోంది కొల్లడం రెవెన్యూ లెక్క దాఖలు సర్వేనెంబర్ 221 -3 మూడు నుంచి 309 వరకు ఉన్న భూములను సర్వే చేస్తున్నారు రైతులు తమ వద్ద భూములకు సంబంధించి ఉన్న రికార్డులను అధికారులకు చూపించడం, అదే వేగంతో పొలాల సరిహద్దులు పరిశీలించుకుంటూ వస్తున్నారు శ్రీ సిటీ రావడంతో మాదన పాలెం గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోయిందని, ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న పూరి గుడిసెలు పూర్తిగా పెద్దపెద్ద భవంతులుగా ఏర్పడటం, అదే సందర్భంలో ప్రతి ఇంట ఉపాధి, ఆర్థిక ప్రగతి కూడా పొందారు కొత్తగా నిర్మించుకున్న ఇళ్లను అద్దెకిస్తూ.. కొందరు బాగా లాభం పొందుతున్నారు. సి ఎస్ ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌలిక వసతులు కూడా కల్పించడం కూడా తమ కళ్ళు ఎదుటే సాగింది, ఈ నేపథ్యంలో శ్రీ సిటీ విస్తరణకు తమ వంతు సహకారంగా... తమ ఆధీనంలో ఉన్న 35 ఎకరాలను ఇవ్వడానికి ముందుకు రావడం జరిగింది రైతుల సహకారంతో గురువారం నుంచి భూ సర్వే పనులు జోరుగా సాగుతోంది.

## సెప్టెంబర్ 1వ తేదీ సిపిఐ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు కత్తి రవి

### కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.
వెంకటగిరి పట్టణంలోని సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన " మార్పు కావాలి " మార్పు రావాలి" కేంద్ర బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై సెప్టెంబర్ 1వ తేదీ చలో ఢిల్లీ"కార్యక్రమం జయప్రదం చేయాలని బొమ్మిడి కాలువ నుండి పెద్ద మార్కెట్ మీదగా పాదయాత్ర కొనసాగి పోలేరమ్మసర్కిల్ నందు పాదయాత్ర ముగింపు చేయడం జరిగింది సిపిఐ నాయకులు జయకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి మాట్లాడుతూ వెంకటగిరిలో డ్రైనేజ్ సమస్య ప్రజా సమస్యలు త్రాగునీరు ఇంటి స్థలాల్లో ప్రజలకు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నదని , సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి నిరుద్యోగులను మోసం చేశారని, కార్మికులకు కనీస వేతనం చెల్లించకుండా కార్మిక హక్కులను కాల రాస్తున్నారని, మహిళా రిజర్వేషన్లు అమలు చేయకుండా ఢిలిమిటేషన్ బిల్లు అడ్డం తెస్తున్నారని, దళితులు, ఆదివాసీ గిరిజనులు, మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం, చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ చలో ఢిల్లీ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు సిపిఐ కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వరుణ్ కుమార్ ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి సాయి శివ శివ లీల పండు నాని తదితరులు పాల్గొన్నారు




## హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో ఘనంగా తిరంగా యాత్ర



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశంపై ప్రతి ఒక్కరిలో గౌరవభావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా అభియాన్ -- తిరంగా యాత్ర తిరుపతి నగరంలో ఉత్సాహభరితంగా జరిగింది. తిరుపతిలోని కపిలతీర్థం నుంచి అన్నారావు సర్కిల్ వరకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ ఆధ్వర్యంలో ఈ తిరంగా యాత్రను నిర్వహించారు. జాతీయ జెండాలను చేతబూని బీజేపీ సీనియర్ నాయకులు అజయ్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.
ఈ సందర్భంగా జల్లి మధుసూదన్ మాట్లాడుతూ భారత జాతీయ జెండా కేవలం ఒక వస్త్రపు ముక్క కాదని, అది దేశ స్వాతంత్ర్య పోరాటం, త్యాగాలు, సమైక్యత, సార్వభౌమత్వానికి ప్రతీక అని అన్నారు. మూడు రంగుల్లో దేశం యొక్క గొప్ప చరిత్ర, త్యాగం, శాంతి, సత్యం, అభివృద్ధి, ధర్మచక్రం వంటి విలువలు ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు.మన త్రివర్ణ పతాకం ప్రతి భారతీయుడి గుండెల్లో గర్వాన్ని నింపే జాతీయ ప్రతీక అని, జెండాను గౌరవించడం అంటే దేశాన్ని, దేశం కోసం త్యాగం చేసిన మహనీయులను గౌరవించడమేనని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ బాధ్యతా భావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.హర్ ఘర్ తిరంగా అభియాన్ ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి "దేశం ముందు -- మనమంతా ఒక్కటే" అనే స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి భారతీయుడు జాతీయ జెండా కింద ఐక్యంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నార్త్ మండల అధ్యక్షులు శ్రీధర్ ,నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలతో తిరంగా యాత్రను విజయవంతం చేశారు.

# ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాల ఆవిష్కరణ




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు స్థానికి సైదాపురంలోని న్యూ డెమోక్రసీ జిల్లా కార్యాలయంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధమ మహాసభకు సంబంధించిన కర పత్రాలను ఆవిష్కరిచారు. ఆ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కన్వీనర్ బి. మమత మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, అత్యాచారాలు, హత్యలకు వ్యతిరేకంగా గత ఐదు దశాబ్ధాలుగా పోరాడుతున్నది. సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా, స్త్రీ – పురుష సమానత్వం కోసం, సమాన పనికి, సమాన వేతనం కోసం ఉద్యమిస్తున్నది. దోపిడీ, పీడన లేని సమాజం కోసం జరిగే పోరాటాలలో తన వంతు పాత్ర నిర్వహిస్తున్నది. మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నదన్నారు. జిల్లా వ్యాప్తంగా మహిళా, ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలను నిర్వహిస్తున్నదన్నారు. ఈ క్రమంలో మహిళా ఉద్యమ నిర్మాణాన్ని బలోపేతం చేసుకునేందుకు జిల్లా ప్రథమ మహాసభను 2026 ఆగష్టు 31న గూడూరు, మహిళా అమరవీరుల ప్రాంగణం (రిటైర్డ్ అధికారుల భవనం) లో నిర్వహించడం జరుగుతోందన్నారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రతి నెలా మహిళలకు 1500/-రూ.లు జమ చేస్తామనే హామీ ఎండమావిగానే మిగిలిపోయిందన్నారు. పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్య ప్రజలు విలవిలలాడుతున్నా ప్రభుత్వ యంత్రాంగంలో చలనం లేదు అన్నారు. చివరకు నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో వైఫల్యం చెందామని రాష్ట్ర ప్రభుత్వమే ఒప్పుకోవలసివచ్చిందన్నారు. పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, ఆత్మ హత్యలు విలయతాండవం చేస్తున్నా పాలకులకు ఏ మాత్రం పట్టడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం మహిళా సమస్యలపై ఉద్యమించడమే కాకుండా దళిత, ఆదివాసి, పీడిత ప్రజల పోరాటాలకు అండగా నిలబడుతుందన్నారు. ప్రజాస్వామిక పోరాటాలకు చేయూతనిస్తున్నదన్నారు. సామ్రాజ్యవాద, బడా భూర్జువా, బడా భూస్వామ్య వ్యవస్థను నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారా కూల్చటంతో మాత్రమే పీడిత ప్రజానీకానికి, మహిళా లోకానికి విముక్తి లభిస్తుంది అన్నారు. ఆ వెలుగులో మహిళా లోకం ఉద్యమించాలి. జిల్లా వ్యాప్తంగా మహిళా ఉద్యమ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసుకునేందుకు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రథమ మహాసభను 2026 ఆగష్టు 31న, (మహిళా అమరవీరుల ప్రాంగణం) రిటైర్డ్ అధికారుల భవనం, గూడూరులో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళలు ఆ మహాసభలో పాల్గొని సభను విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమములో ప్రగతి శీలా మహిళా నాయకులు పి.ఇంధిరమ్మ, కె. భవాని, గడ్డం జయమ్మ, పద్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడిగా సి. ప్రవీణ్ కుమార్ ఎన్నిక

## శ్రీకాళహస్తి పట్టణ స్థాయి నుంచి జాతీయ స్థాయికి విద్యార్థి నాయకుడి ప్రస్థానం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ లక్నో, ఉత్తరప్రదేశ్:ఏఐఎస్ఎఫ్ 91వ వార్షికోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశంలో తిరుపతి జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సి. ప్రవీణ్ కుమార్‌ను ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడిగా ఎన్నుకోవడం పట్ల ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సమితి, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమితి హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక విప్లవ అభినందనలు తెలిపాయి.

**శ్రీకాళహస్తి నుంచి మొదలై... జాతీయ స్థాయికి!**

శ్రీకాళహస్తి ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శిగా విద్యార్థి ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించిన సి. ప్రవీణ్ కుమార్, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ అంచెలంచెలుగా ఎదిగి నేడు జాతీయ స్థాయిలో బాధ్యతను చేపట్టడం శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా విద్యార్థి ఉద్యమానికి గర్వకారణమని పలువురు విద్యావేత్తలు, మేధావులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం. పేద, మధ్యతరగతి విద్యార్థుల విద్యా హక్కుల కోసం, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఆయన అనేక ఉద్యమాలు నిర్వహించి విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాడారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ముందుండి అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారం కోసం గళమెత్తి పోరాడిన నాయకుడిగా సి. ప్రవీణ్ కుమార్‌కు మంచి గుర్తింపు ఉందన్నారు.

**పేద విద్యార్థులకు అండగా... పోరాటమే మార్గంగా!**

పెద్దలను గౌరవిస్తూ, పేదలను ఆదరిస్తూ, సహాయం కోసం తన వద్దకు వచ్చిన విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా నిలిచే నాయకుడిగా ఆయన ఎదిగారని తెలిపారు. విద్యార్థుల సమస్యలను తన



సమస్యలుగా భావించి, కుటుంబ బాధ్యతలను సైతం పక్కన పెట్టి విద్యార్థి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన ఆయనకు జాతీయ స్థాయి బాధ్యతలు లభించడం తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి విద్యార్థి ఉద్యమానికి గర్వకారణమని అన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం, విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధన కోసం, విద్యారంగంలో పెరుగుతున్న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలను మరింత ఉధృతం చేయాలని ఆకాంక్షించారు.రాజ్యాంగ హక్కుల పరిరక్షణతో పాటు దేశ వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరింత ఉత్సాహంతో పోరాడుతూ, ఏఐఎస్ఎఫ్ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

**విప్లవ అభినందనలు**

సి. ప్రవీణ్ కుమార్‌ను ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడిగా ఎన్నుకున్నందుకు ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితికి, రాష్ట్ర సమితికి శ్రీకాళహస్తి నియోజకవర్గ సమితి తరఫున విప్లవ అభినందనలు తెలిపారు. శ్రీకాళహస్తి వీధుల్లో ప్రారంభమైన విద్యార్థి ఉద్యమ ప్రస్థానం...నేడు జాతీయ స్థాయికి చేరడం ప్రతి విద్యార్థి ఉద్యమ కార్యకర్తకు గర్వకారణం

# ప్రజా దర్బార్ నిర్వహించిన గూడూరు ఎమ్మెల్యే




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, సమస్యలు పరిష్కరించేందుకు నాయకులు కాకుండా ప్రజలు అధికారుల వద్దకు వెళ్ళాలని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సూచించారు. గూడూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ లో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్..ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.వారి సమస్యలు ఆలకించారు.పలు సమస్యలను ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ..వివిధ శాఖల్లో ఉన్న సమస్యలను దాదాపుగా పరిష్కరించామన్నారు. రెవెన్యూ శాఖలో సమస్యలు పరిష్కరించాల్సి ఉందని, అధికారులు పరిశీలించి ప్రజలతో సమస్యల పరిష్కారంపై మాట్లాడాలన్నారు.సమస్యల పట్ల నేరుగా ప్రజలే అధికారులను కలవాలని, నాయకులు కాదన్నారు.ప్రజలను పదేపదే కార్యాలయాలకు తిప్పించుకోకుండా సమస్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జా దారుల పై చర్యలు చేపట్టండి

## -పోటు పాలెం గ్రామస్థులు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, గూడూరు మండల పరిధిలోని పోటు పాలెం గ్రామ పరిధిలోని చిల్లకూరు రెవెన్యూ కి సంబంధించిన సర్వే నంబర్ 1 లోని ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారుల భారీ నుండి రక్షించాలని పోటు పాలెం



గ్రామస్థులు అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి నివసిస్తున్నామన్నారు. పోటు పాలెం గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి సరిహద్దు రాళ్ళు కూడా వేశారని తెలిపారు. దీనితో గ్రామస్థులు భూ కబ్జాదారులు ను అడ్డుకుని , ప్రభుత్వ అధికారులకు తెలియచేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి భూ కబ్జాదారుల చెర నుండి భూమి నీ కాపాడాలని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ సర్వసభ్య సమావేశం రేణిగుంట మండల ప్రజా పరిషత్తు సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీపీ అత్తూరు హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సాధారణ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై, ప్రజా సమస్యల పై ప్రజాప్రతి నిధులు, అధికారులు చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎదురవుతున్న తాగునీటి ఎద్దడి, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, ఉపాధి హామీ పనులు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణ పనులపై అధికారులు నివేదికలను సమర్పించారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సభలో చర్చించిన పలు సమస్యల పరిష్కారానికి, నూతన అభివృద్ధి పనుల మంజూరుకు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి,ఎంపీడీఓ రవిచంద్ర, తహసీల్దార్ శ్రవణ్ కుమార్, వైస్ ఎంపీపీలు సుజాత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# జాతీయ జెండాను ప్రతి ఒక్కరు గౌరవించాలి ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, జాతీయ జెండాను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కోరారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని టిడిపి అద్వర్యంలో చేపట్టిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని టిడిపి అద్వర్యంలో గూడూరు పట్టణంలో జాతీయ జెండాలతో ర్యాలీ జరిగింది.స్థానిక గడియారం స్థంభం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు మోటారు సైకిళ్ళకు జెండాలను కట్టి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ..సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు తిరంగా ర్యాలీ చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవించాలని సూచించారు.స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగుర వేయాలని కోరారు. కూటమి పాలనలో రెండేళ్ళలో ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. శనివారం జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.ఇంకా పలువురు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్,బిల్లు చెంచురామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్పు కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యండి-సిపిఐ వై.ఎస్. మణి



ప్రజా ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వై.ఎస్. మణి మాట్లాడుతూ... ప్రజల హక్కుల సాధన కోసం,ప్రజా సమస్యల పరిష్కారానికై 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు పాదయాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మురళి, రజాక్, రమణ, సుబ్బరాజు, తరుణ్, సల్వా తదితరులు పాల్గొన్నారు .

# అంతర్జాతీయ తపాలా సేవలను సద్వినియోగం చేసుకోండి

## గూడూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్. కృష్ణమూర్తి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

విదేశాల్లో నివసిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులకు పార్సెల్స్‌ను వేగంగా, సురక్షితంగా పంపించేందుకు భారత తపాలా శాఖ అంతర్జాతీయ తపాలా సేవలను అందుబాటులో ఉంచిందని గూడూరు డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ ఎస్. కృష్ణమూర్తి తెలిపారు. ప్రజల వ్యక్తిగత అవసరాలతో పాటు వ్యాపార, వాణిజ్య అవసరాలకు కూడా అంతర్జాతీయ ఉత్తరాలు, పార్సెల్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రస్తుతం రాఖీ పండుగను పురస్కరించుకుని విదేశాల్లో నివసిస్తున్న అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లకు రాఖీలు, రాఖీ కవర్లు, బహుమతులు తదితరాలను సురక్షితంగా పంపించుకునేందుకు అంతర్జాతీయ తపాలా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విదేశాలకు పంపాల్సిన ముఖ్యమైన పత్రాలు, వస్తువులు, రాఖీలు, బహుమతులు తదితరాలను తపాలా శాఖ ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దేశీయ పార్సెల్ సేవలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు, ఇతర ప్రైవేట్ కొరియర్ సేవలతో పోలిస్తే తక్కువ ఖర్చుతో పార్సెల్స్‌ను దేశంలోని వివిధ ప్రాంతాలకు పంపించుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా తపాలా శాఖ దేశీయ పార్సెల్ సేవలను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతర్జాతీయ మెయిల్స్‌ను త్వరితంగా పంపించి, గమ్యస్థానాలకు సకాలంలో చేరేలా సమర్థవంతమైన ప్రసారం, పంపిణీ వ్యవస్థ ద్వారా సేవలను అందించేందుకు తపాలా శాఖ కృషి చేస్తోందని తెలిపారు. ఈ అంతర్జాతీయ తపాలా సేవలు తపాలా కార్యాలయాలతో పాటు బ్రాంచ్ పోస్టాఫీసుల్లో కూడా అందు వాటిలో ఉన్నాయన్నారు. ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా తమకు సమీపంలోని బ్రాంచ్ పోస్టాఫీసును సంప్రదించాలన్నారు.

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి : సిపిఐ




ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్ శ్రీకాళహస్తి మండలం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా జరిగింది ముఖ్య అతిథులుగా జే తులసి రాజన్ మించల శివకుమార్ పాల్గొనే మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై సెప్టెంబర్ ఒకటవ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీరు ఇంటి స్థలాలు స్మశాన స్థలాలు కల్పించాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా పోయిందని అప్పుల పాలయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన చేశారు అనంతరం ఎమ్మార్వో సుబ్రహ్మణ్యం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు రాజయ్య శివయ్య పెద్దమ్మ నాగభూషణ అమ్మ వెంకటమ్మ మనీ తదితరులు పాల్గొన్నారు

# ఏర్పేడులు తెలుగుదేశం పార్టీ ఆఫీసు నుంచి భారీ బైక్ ర్యాలీ - పాల్గొన్న కూటమి నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలతో 'హర్ ఘర్ తిరంగా' బైక్ ర్యాలీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పేడు లో తెలుగుదేశం పార్టీ ఆఫీసు నుంచి'భారీ బైక్ ర్యాలీ' -- కూటమి శ్రేణులు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధనుంజయలు నాయుడు చిత్తూరు జిల్లా గ్రంథాలయం చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి శివశంకర్ రెడ్డి మోహన్ నాయుడు క్లస్టర్ ఇన్చార్జీలు యూనిట్ ఇన్చార్జీలు బూత్ కమిటీ ఇన్చార్జీలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# తిరుపతి నగరంలో బ్యానర్ల నియంత్రణకు మన తిరుపతి ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి పవిత్ర పుణ్యక్షేత్రం దేశ, విదేశాల నుంచి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు తిరుపతికి వస్తుంటారు. భక్తులు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని నగరంలో బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే విధానంపై ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.మన తిరుపతి ప్రెస్ క్లబ్ తరఫున మా ప్రధాన డిమాండ్ ఏమిటంటే---తిరుపతి నగర పరిధిలో, ముఖ్యంగా ప్రధాన రహదారులు, భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో, కనీసం 5 కిలోమీటర్ల పరిధిలో బ్యానర్లు, ఫ్లెక్సీలను నిషేధించేలా కఠినమైన నిబంధనలు అమలు చేయాలి.బ్యానర్లు, ఫ్లెక్సీలు రహదారులపై దృశ్యమానతను తగ్గించడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం, బలమైన గాలులు లేదా ఇతర కారణాల వల్ల కిందపడే ప్రమాదం వంటి సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా భక్తులు, పాదచారులు, వాహనదారుల భద్రతకు ఎలాంటి ముప్పు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం.కాబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జిల్లా మరియు నగర అధికారులు, పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులు, అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, తిరుపతి పవిత్రత, ప్రజల భద్రత, భక్తుల సౌకర్యం మరియు నగర సుందరీకరణకు అనుకూలంగా తగిన చర్యలు తీసుకోవాలని మన తిరుపతి ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి చేస్తోంది. భక్తుల భద్రతే ప్రథమం -- పవిత్ర తిరుపతి పరిశుభ్రత, సుందరీకరణ మనందరి బాధ్యత.

# అనాసంపల్లి చెరువు కట్టకు మరమ్మతు పనులు ప్రారంభించిన టిడిపి యువ నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనల మేరకు రేణిగుంట మండలం అనాసంపల్లి గ్రామ పరిధిలోని చెరువు కట్టకు టీడీపీ నాయకులు మరమ్మతులు చేపట్టారు. వర్షాల నేపథ్యంలో కట్టకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో మట్టితో కట్టను పటిష్టం చేస్తున్నారు.కట్టపై పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లను తొలగిస్తూ కట్ట బలహీనపడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు టీడీపీ నాయకులు మునిరెడ్డి, యువనేత కుమార్‌రెడ్డి తెలిపారు. చెరువులో నీటి మట్టం పెరిగినా కట్టకు ప్రమాదం వాటిల్లకుండాజాగ్రత్తలు చేపడుతున్నట్లు తెలిపారు. అనాసంపల్లి చెరువు రైతులకు, గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, కట్టకు శాశ్వత మరమ్మతులు చేపట్టేందుకు అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని కోరనున్నట్లు తెలిపారు.

# తూర్పుకనుపూరులో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి మహా కుంభాభిషేక మహోత్సవం

## 24 నుంచి ముత్యాలమ్మ మహా కుంభాభిషేక మహోత్సవం!



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, గూడూరు నియోజకవర్గ పరిధిలోని చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో వెలసిన భక్తజన కల్పవల్లి, కొంగుబంగారం శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి మహా కుంభాభిషేక మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. సరిగ్గా 12 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత అత్యంత వైభవంగా నిర్వహించనున్న ఈ మహా సంప్రోక్షణ వేడుకకు ఆలయ ప్రాంగణం ముస్తాబవుతోంది. ఈ నెల 24, 25, 26 తేదీలలో మూడు రోజుల పాటు ఈ వేడుకలు అత్యంత నేత్రపర్వంగా జరగనున్నాయి. అమ్మవారికి ఆగమ శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, హోమాలు, మరియు మహా కుంభాభిషేక కార్యక్రమాలను వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ పవిత్ర ఘట్టాన్ని కనులారా వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ?ఈ మహా కుంభాభిషేక వేడుకల్లో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులై తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా దేవస్థానం చైర్మన్, ధర్మకర్తమండలి సభ్యులు మరియు కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ తెలిపారు. ఉత్సవాల ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షిస్తోందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు వెల్లడించారు.

# చంద్రగిరిలో మెగా డీఎస్సీ మెరిట్ విద్యార్థుల ఆత్మగౌరవ ర్యాలీకి సంఘీభావం తెలిపిన పులివర్తి నాని, వినీల్..!

- డి ఎస్ సిఅభ్యర్థుల కల నెరవేర్చి వారి ప్రతిభకు పెద్దపీట వేసింది కూటమి ప్రభుత్వమే....
- వైసిపి ప్రభుత్వ పాలనలో జగన్ ఇచ్చింది జీరో... కూటమి ప్రభుత్వ పాలనలో లోకేష్ ఇచ్చింది వేళల్లో టీచర్ ఉద్యోగాలు..
- చంద్రబాబునాయుడు ఇచ్చిన డీఎస్సీ ని చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం వైసీపీ నాయకులకు తగదు..

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి : వైసిపి పార్టీ చేస్తున్న అసత్య ఆరోపణలు తిప్పికొడుతూ కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో ఉద్యోగం సాధించినఉపాధ్యాయులు, డిఎస్ సి అభ్యర్థులు చంద్రగిరి నాగలమ్మ మలుపు వద్ద నుండి టవర్ క్లాక్ వరకు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వారి తనయుడు పులివర్తి వినీల్ ఇతర కూటమి నాయకులు వారికి సంఘీభావం తెలియజేశారు. కూటమి ప్రభుత్వం నిష్పక్షపాతంగా నిర్వహించిన డీఎస్సీ పై గొడ్డలి పార్టీ చేస్తున్న అసత్య ఆరోపణలు, దొంగ నిరసనలను తిప్పికొడుతూ శాంతియుత ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ భారీ ర్యాలీలో నియోజకవర్గంలోని డీఎస్సీ అభ్యర్థులు, యువత భారీగా తరలివచ్చి వారి ఐక్యతను చాటుతూ... వైసిపి వారు చేస్తున్న అసత్య ఆరోపణలకు దీటైన సమాధానం చెప్పారు. మా కష్టాన్ని, మేము సాధించుకున్న కలను హేళన చేస్తున్న వైసీపీ పార్టీకి గట్టి బుద్ధి చెబుదాం మంటూ నినదించారు. కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ పై చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని దీనిపై తప్పుడు ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు కూడా చర్చకు సిద్ధమా అంటూ సవాలు విసిరారు. మా కల నెరవేర్చి కూటమి ప్రభుత్వం డీఎస్సీ ని విడుదల చేసి మా



ప్రతిభకు పెద్దపీట వేసిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వ పాలనలో జగన్ ఇచ్చింది జీరో అని తెలిపిన వారు జాబ్ కాలండర్ పేరుతో నిరుద్యోగ యువత మోసం చేసిన ఘనత వైసిపి పార్టీ వారికి దక్కుతుందని అన్నారు. పాఠాలు చెప్పే ఉపాధ్యాయుల మీద పాలిటిక్స్ వద్దని మమ్మల్ని రాజకీయ పావులుగా వాడుకోవద్దని జగన్‌కి , వైసిపి నాయకులకు హితువు పలికారు. వైసిపి వాళ్ళు చేసే విష ప్రచారం వల్ల మా మనోభావాలు మా కుటుంబాలు క్షోభకు గురవుతున్నాయని దయచేసి నిజా నిజాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని వారు తెలిపారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన మెగా డీఎస్సీని చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం వైసీపీ నాయకులకు తగదని మండిపడ్డారు. సంఘీభావం తెలపడానికి వచ్చిన వారందరికీ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మార్కెట్ యార్డ్ లో భోజన వసతిని ఏర్పాటు చేశారు.

## 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు
జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ పెరేడ్ మైదానంలో ఆగస్టు 15న ఘనంగా నిర్వహించే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రత, బందోబస్తు మరియు పోలీసుల కవాతు రిహార్సల్స్ ను ఎస్పీ పరిశీలించారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వేళ చిత్తూరు డిటిసి పెరేడ్ గ్రౌండ్స్ నందు ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించడానికి శుక్రవారం చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపిఎస్ వారి ఆదేశాల మేరకు జిల్లా పోలీసు అధకారులు, సిబ్బంది డిటిసి పెరేడ్ గ్రౌండ్స్ నందు పెరేడ్ రిహార్సిల్స్ నిర్వహించారు. ఏ.ఆర్. డి.ఎస్పీ మహబూబ్ బాష పెరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. ఈ





సందర్భంగా ఎస్పీ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్ ప్రదర్శనను పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ డాగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శనను కూడా ఎస్పీ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ శిక్షణ పొందిన శునకాలతో పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువుల గుర్తింపు, భద్రతా తనిఖీలకు సంబంధించిన ప్రదర్శన నిర్వహించి తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం అనంతరం ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున మరింత ఉత్సాహంతో, క్రమశిక్షణతో కవాతు ప్రదర్శన నిర్వహించాలని సూచించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీస్ కవాతు, శకటాల ప్రదర్శన తదితర కార్యక్రమాలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, బందోబస్తు తదితర అంశాలను సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాన్ కేడర్ ఎస్పీఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మహబూబ్ బాష, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్.షాను, ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ దేవదాస్, ఆర్.ఐ.లు శ్రీ చంద్రశేఖర్, సుధాకర్, వీరేశ్, ఆర్.ఎస్.లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## "ఖర్గేను అవమానించడం కాదు.. రాజ్యాంగాన్నే అవమానించడం: గూడూరు కాంగ్రెస్ ఫైర్"

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
న్యూఢిల్లీలో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే నిలబడిన ప్రదేశాన్ని పాలతో శుద్ధి చేసిన ఘటనను గూడూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని, ఇలాంటి చర్యలు సమాజానికి ఎలాంటి సందేశాన్ని ఇస్తున్నాయో ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గురువం బాబు ఆదేశాల మేరకు గూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కులం, మతం, వర్గం ఆధారంగా ఒక వ్యక్తిని తక్కువగా చూడటం



భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన గౌరవం, సమాన హక్కులు కల్పించిందని, అలాంటి దేశంలో ఒక వ్యక్తి నిలబడిన ప్రదేశాన్ని అతని సామాజిక నేపథ్యాన్ని కారణంగా చూపుతూ శుద్ధి చేయడం వంటి చర్యలు అత్యంత బాధాకరమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. "ఇది కేవలం మల్లికార్జున ఖర్గే అవమానం కాదు.. సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలకు అవమానం. అంబేద్కర్ ఆలోచనలకు సవాలు. రాజ్యాంగ విలువలను విశ్వసించే ప్రతి భారతీయుడి మనసును బాధించే ఘటన" అని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సామాజిక న్యాయం, సోదరభావం, సమానత్వం, సమాన అవకాశాల కోసం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. ద్వేష రాజకీయాలకు తాము వ్యతిరేకమని, ప్రజలను విడదీయడం కాకుండా ప్రేమ, ఐక్యత, సోదరభావంతో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పర్వతాల శ్రీను గౌడ్, తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ నాయకుల ఫయాజ్, గూడూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి. గౌస్ బాషా, గూడూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం, గూడూరు పట్టణ మైనార్టీ అధ్యక్షుడు షేక్ ఖలీల్, గూడూరు నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ ఎండి ఖిజర్ తదితరులు పాల్గొన్నారు. కుల వివక్షకు, అసమానతలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గొంతెత్తాలని, రాజ్యాంగం అందించిన సమానత్వ విలువలను కాపాడుకోవాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.

## విద్యార్థులు,యువతలో దేశభక్తి స్ఫూర్తి పెంపొందాలి - ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి(నాయుడుపేట)
విద్యార్థులు యువతలో దేశభక్తి స్ఫూర్తి పెంపొందించబడాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం నాయుడుపేట పట్టణంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" భారీ ర్యాలీ నిర్వహించారు.గాంధీ మందిరం నుండి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో విద్యార్థులు, యువతీ యువకులు ఉత్సాహంగా,భారీ సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలతో పట్టణంలో దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "దేశ భవిష్యత్తు విద్యార్థులు, యువత చేతుల్లోనే ఉందన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించు



కోవాలన్నారు. ముఖ్యంగా యువత దేశ చరిత్రను తెలుసుకుని,దేశభక్తి, క్రమశిక్షణ,సామాజిక బాధ్యతతో దేశ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలి" అని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. జాతీయ జెండా మన స్వాతంత్ర్యానికి,ఐక్యతకు, సార్వభౌమత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ర్యాలీలో విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. యువతలో దేశభక్తి స్ఫూర్తిని మరింత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్,పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ రఫీ, అవధానం సుధీర్, పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య,తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి,కురుగొండ పిఎసిఎస్ చైర్ పర్సన్ డాక్టర్ దారా అంకయ్య,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,నాయకులు పసల గంగా ప్రసాద్, కరింబాయి చెంచయ్య,పాలేల అంకయ్య,నిత్యా కృష్ణారెడ్డి, మైలారి రాజశేఖర్,పోట్లపూడి రాజేష్, పరసా రాజా,జి.వి.ఆర్ నాయుడు,జువ్వలపాటి మస్తాన్,వలుకూరారు ముత్యాలయ్య,వనల సురేష్,కాంద్ర రమణయ్య,సుంకర కృష్ణయ్య,గూడూరు సుధీర్ రెడ్డి,దాసరి నిరంజన్,ముసులూరు కమలాకర్,కావులూరారు చక్రపాణి,బల్లి ముత్యాలయ్య, వినుకొండ ధనుంజయ, ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, నాగరాజు,బాలు శెట్టి,గిరి, ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు,యువతీ యువకులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సమిష్టిగా మండల అభివృద్ధికి కృషి చేద్దాం

### - ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి

### అనుపల్లెలో తాగునీటి సమస్య పై తక్షణ చర్యలు చేపట్టండి.

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం
రామచంద్రపురం మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ




సమావేశపు మందిరంలో చిట్టచివరి మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనుపల్లి డ్రై ఏరియా..... వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో తాగునీటి బోర్లు అడుగంటిపోయి ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు, వెంటనే చర్యలు చేపట్టి ప్రజలకు తాగునీరు అందించాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ రాజును కోరారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేటట్లు చూడాలన్నారు. గత ఐదేళ్లగా మండల అభివృద్ధిలో నాకు సహాయ సహకారాలు అందించిన ప్రజాప్రతినిధులకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ 23 వరకు ఎంపీటీసీలు, ఎంపీపీ జడ్పీటీసీలు పదవుల్లో కొనసాగుతామని అప్పటివరకు అందరం కలిసికట్టుగా పని చేద్దాం.... మండల ప్రగతిని సాధిద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పులిరాం సింగ్, తహశీల్దార్ యు మధుసూదన్ రావు, ఎంఈఓ మార్కండేయ నాయుడు, డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి, ట్రాన్స్కో ఏ ఈ విగిరి, ఎంపీటీసీలు జ్ఞానమ్మ, మునీంద్ర, మంజుల, కృష్ణవేణమ్మ, కవిత, కో ఆప్షన్ నెంబర్ రాజేంద్ర, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు

## నాయుడుపేటలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

### దేశభక్తి,జాతీయ ఐక్యతను చాటిన కూటమి నాయకులు, జనసైనికులు

ప్రజాభూమి ప్రతినిధి(నాయుడుపేట)
భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కూటమి ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు, నాయుడుపేట పట్టణంలో "హర్ ఘర్ తిరంగా ర్యాలీ"ని ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన నాయకులు,జనసైనికులు,వీర మహిళలు పాల్గొనున్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ మందిరం నుంచి బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేతబూని పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు పాల్గొని దేశభక్తిని చాటారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పాల్గొని జాతీయ జెండాను చేతబూని ర్యాలీలో నడిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ దేశ ఐక్యత, సమగ్రత,అభివృద్ధికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ర్యాలీ సందర్భంగా "వందేమాతరం", "భారత్ మాతాకీ జై"లి వంటి నినాదాలతో నాయుడుపేట పట్టణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ కూటమి నాయకులు,జనసేన నాయకులు బాలు శెట్టి,చరణ్, కుమార్,జ్యోతిష్,దినేష్,వీర మహిళలు రోహిణి,విద్యార్థులు, తదితరులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.



## స్కాలర్షిప్ కు ఎంపికైన జడ్పీ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
గూడూరు పట్టణంలోని జడ్పీ బాయ్స్ హై స్కూల్ గూడూరు నుండి నలుగురు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు సెలెక్ట్ అవ్వడం జరిగింది దీనికి గాను ఉపాధ్యాయులు 2025 జూలై నుండే 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ కి గాను ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగింది ముఖ్యంగా రీజనింగ్, మెంటల్ ఎబిలిటీ,గణితం మరియు అన్ని సబ్జెక్టులకు గాను ప్రత్యేక తరగతులను నిర్వహించడం జరిగింది. దీనికి గాను పాఠశాల హెచ్ఎం గారు ముందుండి అన్ని క్లాసులను పర్యవేక్షించడం జరిగింది 2026 లో ఎన్ఎంఎంఎస్ కు సెలెక్ట్ అయిన మా పాఠశాల విద్యార్థులు పి.సాగర్ కుమార్ డి.వరుణ్ తేజ బి.హేమంత్ కుమార్ ఎస్కే. సిరాజ్‌కు నెలకు 1000 సంవత్సరంనకు 12000 చొప్పున నాలుగు సంవత్సరాలకు గాను దాదాపు 50 వేల రూపాయలు ఒక్కొక్క విద్యార్థికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందజేయబడుతుంది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం యం బి. భారతి, టీచర్లు టి. సురేఖ, ఆర్. హైమావతి, పి. రాధాకుమారి, ఎస్కే. హసీనా, జెవివి అధ్యక్ష ఉపాధ్యక్షులు పి. పురుషోత్తమరావు, ఎస్. చెంచు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెరిటోరియస్ సర్వీస్ మెడల్ - 2025కు ఎంపికైన ఏ ఆర్ ఎస్ ఐ 2861 ఎం. సురేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పతకం అందుకోనున్న ఏ ఆర్ ఎస్ ఐ 2861 ఎం. సురేష్ కుమార్ చిత్తూరు జిల్లా పోలీసు శాఖకు మరో ప్రతిష్టాత్మక గౌరవం లభించింది. చిత్తూరు జిల్లా సాయుధ దళం నందు ఏ ఆర్ హెచ్ సి 2861గా సేవలందించి, ప్రస్తుతం ఏ ఆర్ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎం. సురేష్ కుమార్ పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించినందుకు ప్రతిష్టాత్మకమైన "మెడల్ ఆఫ్ మేరిటోరియఎస్ సర్వీస్ 2025"కు ఎంపికయ్యారు. పోలీసు విధుల్లో అంకితభావం, క్రమశిక్షణ, సమర్థవంతమైన సేవలు మరియు బాధ్యతాయుతమైన పనితీరుకు గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక పతకం లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా ఎం. సురేష్ కుమార్ గారు "మెడల్ ఆఫ్ మెరిట్టోరిస్-- 2025"ను స్వీకరించనున్నారు. పోలీసు శాఖలో నిజాయితీ, అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు విశేష సేవలందిస్తున్న ఎం. సురేష్ కుమార్ కి లభించిన ఈ ప్రతిష్టాత్మక గౌరవం చిత్తూరు జిల్లా పోలీసు శాఖకు గర్వకారణమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, అభినందించారు. ఈ పురస్కారం విధి నిర్వహణలో నిబద్ధతతో, అంకితభావంతో సేవలందిస్తున్న ప్రతి పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలాలు,ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలి-సిఐటియు

ప్రజాభూమి ప్రతినిధి(నాయుడుపేట)



ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలాలతో పాటు ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలని సిఐటియు ఆటో యూనియన్ జిల్లా కమిటి సభ్యులు సతీష్ మస్తాన్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఓజిలి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ఓజిలి ఆటో డ్రైవర్లు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు సతీష్ మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ ఆటో యూనియన్ సిఐటియు అనుబంధ ఉన్న ఆటో డ్రైవర్లు క్రమశిక్షణ కలిగి ఉంటారని తెలిపారు.ఈ యూనియన్ లో ఉన్న డ్రైవర్లు మద్యం సేవించి ఆటో తోలకూడదని యూనిఫామ్ లైసెన్సు రూటు పరిమిషన్లు చట్టపరమైన కాగితాలు కలిగి ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శివకవి ముకుంద మాట్లాడుతూ కష్టాలన్నీ ఆటో కార్మికులకే ఉన్నాయని అన్నారు. పెద్ద చదువులు చదివి ఉద్యోగాలు లేక పట్టకూటి కోసం ఆటో తోలుతున్నారని తెలిపారు.అలాంటి కార్మికులపై ఏ ప్రభుత్వానికి దయా జాలి లేదన్నారు.ఏ ప్రభుత్వం అధికారానికి వచ్చిన భూస్వాములకు, పెట్టుబడుదారులకు అనుకూలంగా ఉంటున్నాయని ఆరోపించారు.ఫ్రీ బస్సులు ఏర్పాటు చేసిన తర్వాత ఆటో కార్మికుల కుటుంబాలు జీవనం సాగటం కష్టతరంగా మారిందని తెలిపారు.ఆటో నిలుపుకోవడానికి స్టాండ్ లేక ఇల్లు లేక ఉన్న చిన్నపాటి ఇంటిలో ఎక్కువమంది నివాసం ఉంటున్నారని అన్నారు.సాగు భూములు లేక అనేక కష్టాలతో సతమతం అవుతున్నారని వెంటనే ఆటో కార్మికులకు ఈ ప్రభుత్వ అధికారులు స్పందించి ఆటో స్టాండ్లు,ఇంటి స్థలాలు, సాగు భూములు ఏర్పాటు చేయాలన్నారు.లేనపక్షంలో పోరాటాలు చేపడుతామన్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ ఏర్పాటు చేశారు.ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా విష్ణు,నజీర్ ట్రెజరర్ ప్రసాదు,మహమ్మద్ సహాయ కార్యదర్శి మస్తాన్,షేక్ జానీ,ఉపాధ్యక్షులు అయ్యప్ప, వెంకటేశ్వర్లు,సభ్యులు వేణు, బాబు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్
శ్రీకాళహస్తిలో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అగ్రిగోల్డ్ బాధితుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాల నాగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ 12 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో ప్రతి బాధితుడు కు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ యాజమాన్యం బినామీ ఆస్తులను కూడా స్వాధీనం చేసుకొని బాధితులు కు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.



శ్రీకాళహస్తి అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం : వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రెడ్డిపల్లి సురేష్, ఉమ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అసోసియేషన్ నాయకులు జనార్దన్, శ్రీనివాసులు, ఉమాశంకర్, సురేష్ మాట్లాడుతూ బాధితులు తరఫున ముప్పాల నాగేశ్వరరావు నాయకత్వంలో అలుపు ఎరగని పోరాటం గత 12 ఏళ్లుగా చేస్తున్నామని, త్వరలోనే అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశా భావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముప్పాల నాగేశ్వరరావు ప్రసంగిస్తూ దేశ చరిత్రలోనే 12 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో ఓ సంస్థ మోసానికి బలైన వారికి న్యాయం జరిగేలా నిర్విరామ పోరాటం సాగిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులు కు న్యాయానికి ప్రత్యేక చర్యలు తీసుకుందని, త్వరగా న్యాయం జరిగేలా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యాచరణ నిర్వహిస్తున్నట్లు వివరించారు. అగ్రిగోల్డ్ యజమాన్యం ఇప్పటికీ బాధితులు కు న్యాయం జరగకుండా మోకాలు అడ్డుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని యాజమాన్యం బినామీ పేర్లపై ఉన్న ఆస్తులు కూడా స్వాధీనం చేసుకొని బాధితులు కు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ అసోసియేషన్ నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై 18న ఆందోళన

### - కడప కలెక్టరేట్ వద్ద నిరసనకు ఏఐటీయూసీ పిలుపు



ప్రజాభూమి, వేంపల్లె
ఏఐటీయూసీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్క రించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయా లని, స్కీం కార్మికులకు కనీస వేత నాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న కడప కలెక్టరేట్ వద్ద నిర్వహించే ఆందోళనను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు, మండల అధ్యక్షుడు దస్తగిరి, కార్యదర్శి సి.బాలాజీ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఆందోళనకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే చెల్లించాలని, ప్రమాదంలో గాయపడిన వారికి రూ.లక్ష, సాధారణ మరణానికి రూ.2 లక్షలు, వివాహానికి రూ.70 వేలు, ప్రసవానికి రూ.50 వేలు చెల్లించాలని కోరారు. పాత పద్ధతిలోనే కార్డులు జారీ చేసి రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేసి రెగ్యులర్ చేయాలని కోరారు. స్కూల్ ఆయాలు, పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, పరిశ్రమల్లో పీఎఫ్, ఈఎస్ఐతో పాటు కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే మరిన్ని పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వల్లెపు బుజ్జి, చలపతి, బాబా ఫకృద్దీన్, గోపాల్, గంగయ్య, నాగరాజు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్థాయికి ప్రభుత్వ బడులు - విద్యలో విప్లవం తెస్తున్న లోకేష్

**-నల్లపురెడ్డివల్లె పాఠశాలలో మంత్రులు బీసీ జనార్దన్, సవిత తనిఖీ**
**-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రులు - సమస్యల పరిష్కారానికి ఆదేశం**



ప్రజాభూమి పులివెందుల
విద్యారంగంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత లు పేర్కొన్నారు.శుక్రవారం పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె ప్రభుత్వ జడ్పీ



ఉన్నత పాఠశాలను మంత్రులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, సిలబస్ పురోగతి, ఉపాధ్యాయుల బోధనపై ఆరా తీశారు. ప్లేగ్రౌండ్, బోర్‌వెల్ మోటార్, పైప్ కనెక్షన్లు, హాస్టల్ ఓపెన్ డార్మిటరీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కిచెన్‌లో ఆహార నాణ్యత పరిశీలించి,సన్నబియ్యం, నిర్దేశిత మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి రుచి చూశారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో నో-వేకెన్సీ బోర్డులు పెట్టే పరిస్థితి తీసుకొచ్చిన ఘనత మంత్రి లోకేష్‌దే అని మంత్రులు అన్నారు.ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గండి రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

### - మంత్రి బీసీ. జనార్దన్ రెడ్డికి వినతిపత్రం అందజేత



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక నాలుగు రోడ్ల కూడలి నుంచి గండి బైపాస్ రోడ్డు వరకు గల గండిరోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ. జనార్దన్ రెడ్డికి బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుష్మా కోరారు. శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి ప్రాంతంలో మంత్రిని కలిసి సంబంధిత వాటిపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఆ ప్రాంత రోడ్డు విస్తరణ పనుల్లో రోడ్డు, డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారిందన్నారు. కొత్త రహదారి మంజూరై, పనులు రద్దు అయినట్లు వివరించారు. దీంతో గండిరోడ్డు మీదుగా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ రోడ్డు గుండా పవిత్ర పుణ్యక్షేత్రం గండి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం, ట్రిపుల్ ఐటీ ఆర్కే వ్యాలీ విద్యాలయాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఆ ప్రాంతంలో కొత్త సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రికి విన్నవించారు. దీనిపై మంత్రి స్పందించిసంబంధిత అధికారులతో వివరాలు తెలుసుకుని, త్వరలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సుష్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మాధవి, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా? జగన్‌కు సవాల్ విసిరిన మంత్రులు

### కూటమి ప్రభుత్వం అంటేనే అభివృద్ధి - బీసీ జనార్దన్, సవిత



ప్రజాభూమి,పులివెందుల
కూటమి ప్రభుత్వం అంటే అభివృద్ధి. అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వం అని రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు.శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పులివెం దుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఒకపక్క అమరావతి, మరోపక్క పోలవరం. రాష్ట్రమంతా అభివృద్ధి బాటలో నడుస్తోంది"లి అన్నారు. వైకాపా పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తోందని, డీఎస్సీపై కోర్టు కూడా క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు.వైకాపా 5 సంవత్సరాల పాలనలో ఒక ఉద్యోగమైనా ఇచ్చారా? 175 సీట్లు సాధించి 11 సీట్లకే పరిమితమైనా వారికి మార్పు రాలేదు అని ఎద్దేవా చేశారు.సమస్యలపై పోరాడాలంటే అసెంబ్లీకి రావాలని, వైఎస్ జగన్‌కు అసెంబ్లీకి రావడానికి భయం ఎందుకు అని ప్రశ్నించారు.తప్పులు చేసిన వారిపై చర్యల కోసమే రెడ్ బుక్ ప్రవేశపెట్టామన్నారు.గొడ్డలి పార్టీ పని అయిపోయింది" అంటూ అవుకు రిజర్వాయర్ నుంచి సింహాద్రిపురానికి, హంద్రీనీవా నుంచి ఎర్రబల్లె చెరువుకు నీరు తెచ్చిన ఘనత సీఎం చంద్రబాబు దేనని తెలిపారు. పులివెందు ల నియోజకవర్గంలో రూ.10.55 కోట్లతో 9 రోడ్ల పనులు చేపట్టగా, ఇప్పటికే 5 పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. కడపలో స్టీల్ ప్లాంట్, పరిశ్రమలతో ఉపాధి కల్పిస్తున్నామన్నారు.జగన్‌కు దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రావాలిఅని మంత్రులు సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విందూరు రోడ్డు లేఔట్ లో ఎలాంటి ఫిర్యాదులు లేవు కమిషనర్ వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
విందూరు రోడ్డులో 2021లో లే అవుట్ ఏర్పాటైందని, అప్పటి నుండి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని పురపాలక కమిషనర్ మల్లికార్జున రావు తెలిపారు.ఇటీవల సీపీఐ, తదితర సంఘాల నాయకులు లే అవుట్ లో అక్రమాలు జరిగాయని, టిపివో ప్రకాష్ బాబుపై చర్యలు తీసుకోవాలని నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో అధికారులు స్పందించారు.ఈ మేరకు గూడూరులోని పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మల్లికార్జున రావు మాట్లాడుతూ..తాజాగా అందిన ఫిర్యాదుల మేరకు పరిశీలించగా...ఆ లేఅవుట్ లో డీవియేషన్ ఉందని అనిపించలేదన్నారు.విమర్శలు వచ్చిన తరువాత సమాధానం చెప్పాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన తెలిపారు.అలాగే టిపివో ప్రకాష్ బాబు తదితరులు మాట్లాడారు.

## పెండింగ్ రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలి

### - మంత్రులు సవిత, బీసీ జనార్దన్ రెడ్డి



ప్రజాభూమి పులివెందుల:
పులివెందుల పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో రహదారుల నిర్మా ణంపై మంత్రులు సవిత, బీసీ జనార్దన్ రెడ్డి అధికారులతో సమీక్షసమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనుల విషయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షలో పాల్గొన్న ఆర్ అండ్ బి అధికారులు జిల్లాలో చేపట్టిన రహదారుల అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఉమ్మడి కడప జిల్లాలో రూ.182.74 కోట్లతో 586 కి.మీ రోడ్లు అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఇందుకు మంత్రులు మాట్లాడుతూ రూ.10.55 కోట్లతో పులివెందుల నియోజకవర్గ పరిధిలో రోడ్ల అభివృద్ధి జరుగుతోందని, ఆర్ అండ్ బి రోడ్లకు ఇప్పటికే బిల్లులు చెల్లించినక్రమంలోపెండింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్ నినో పరిస్థితులను సానుకూలంగా మార్చుకుని పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు మంత్రులు ఆదేశించారు. ఆర్థిక ఇబ్బందులున్నా రహదారుల నిర్మాణానికి సీఎం చంద్రబాబు ప్రాధాన్యం ఇస్తున్నారు. పనులు ఎక్కడా నిలబడేందుకు వీలులేదు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవు అని మంత్రులు సవిత, జనార్దన్ రెడ్డి అధికారులను హెచ్చరించారు.

## ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే పోలీసుల లక్ష్యం



ప్రజాభూమి,పులివెందుల
సామాన్యుల సేవలకు ప్రాధాన్యతనుస్తూ పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. శుక్రవారం పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ కు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ పోలీస్ కార్యాలయానికి వచ్చిన వారి బాధితుల వివరాలను ఎంతో సహనంతో వింటూ సమస్యలను తెలుసుకుని న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుండడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ శ్రీరామ్ మాట్లాడుతూ న్యాయానికి ధర్మానికి లోబడి చట్టబద్ధంగా సామాన్య ప్రజలకు పోలీసుల సేవలు అందించేందుకు అన్ని విధాలుగా సహకరిస్తూనే ఉంటా అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ప్రజలు కూడా సమ సమాజ నిర్మాణానికి బాధ్యత గల పౌరులుగా అసాంఘిక కార్యక్రమాల వివరాలను పోలీసులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భవనాల శాఖ మంత్రి జనార్దన్ రెడ్డిని కలిసిన జనసేన అధ్యక్షుడు



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన రోడ్లు భవనాల శాఖ మంత్రి జనార్దన్ రెడ్డిని, పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవిని పులివెందుల జనసేన తాలూకా ఇన్చార్జి భరత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారిని దృశ్యాలు వాళ్ళతో పూలహాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లారు. ఇందుకు ఆయన స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పటికీ ముందుంటుంది అన్నారు. నువ్వు చెప్పిన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జెసి దివాకర్ రెడ్డి కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.



ప్రజా భూమి శింగనమల
తాడపత్రి కేంద్రంలో మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది వారి ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు. అలాగే జేసీ ప్రభాకర్ రెడ్డి ని కలిసి, తాడిపత్రి నియోజకవర్గంలో మహిళా సాధికారత కోసం చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలు, మహిళల ఆర్థిక స్వావలంబన,స్వయంఉపాధి అవకాశాలు, మహిళలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి చర్చించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. మహిళా సాధికారతతోనే కుటుంబాలు, సమాజం మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిస్థితిపై చర్చించారు.

## డ్రగ్స్, గంజాయిని సమూలంగా నిర్మూలిద్దాం

### -అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్




ప్రజాభూమి, హిందూపురం టౌన్
మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో భాగంగా శుక్రవారం హిందూపురం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రసంగ పోటీలు నిర్వహించారు. దాదాపు 30 పాఠశాలలు, మదరసాలకు చెందిన విద్యార్థులు పాల్గొని యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో మన బాధ్యత అనే అంశంపై ప్రసంగించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభావం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యతతో పాటు డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థుల పాత్రపై చైతన్యపరిచేలా సందేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూల డ్రగ్స్ వద్దు, జీవితం ముద్దు, యువతను కాపాడితేనే దేశ భవిష్యత్తును కాపాడినట్లవుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్, గంజాయికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న 30 మంది విద్యార్థులకు అడిషనల్ ఎస్పీ మహేష్, అధికారులు, పురప్రముఖుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, జామియా మసీదు ముతవల్లి జానీ, డా. అఫ్తాబ్, రూరల్ సీఐ ఆంజనేయులు, లైఫ్ వరల్డ్ ఉదయ్‌కుమార్, మౌలానా తంజీల్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనంత గోపాల్ క్రిష్ణ , ముస్తఫా అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వరుస చోరీల కలకలం

### పెద్దమ్మ తల్లి ఆలయంలో గంట చోరీ



ప్రజా భూమి శింగనమల
శింగనమల మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో వెలసిన పెద్దమ్మతల్లి ఆలయంలో శుక్రవారం,తెల్లవారుజామున చోరీ జరిగింది. ఆలయంలో ఉన్న సుమారు 8 కిలోల బరువున్న ఇత్తడి గంటను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు సమాచారం. అయితే అమ్మవారి విగ్రహానికి సంబంధించిన వస్తువులు, ఇతర విలువైన సామగ్రి చోరీకి గురికాలేదని గ్రామస్థులు తెలిపారు. గ్రామ ప్రజలు అమ్మవారి భక్తులు మనోభావాలు దెబ్బతింటున్నాయని గతంలో ఇదే ఆలయంలో చోరీ జరిగిందిహాసీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఫోటో పోలీసులకు సవాల్ గా విసురుతున్న దొంగలు కొద్దిరోజుల క్రితం శోధన పల్లి గ్రామంలో అమ్మవారి ఆలయంలో వెండి కిరీటం చోరీ గురి కావడం జరిగింది చోరీ ఘటన తేలిక ముందే మరో చేరి కావడం మండల ప్రజలలో కలకలం రేపుతోంది

## ప్రజా దర్బార్‌లో అర్జీల స్వీకరణ.. సమస్యల పరిష్కారానికి హామీ - బీసీ జనార్దన్ రెడ్డి,భూపేష్ రెడ్డి,బీటెక్ రవి

**పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్**
**- అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలకు ఆదేశం**



ప్రజాభూమి,పులివెందుల
కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తెలిపారు. శుక్రవారం పులివెందుల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షులు భూపేష్ రెడ్డి లతో కలిసి బీటెక్ రవి పాల్గొన్నా రు.ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించిన బీటెక్ రవి, న్యాయబద్ధమైన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు న్యాయం జరిగేలా పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో అధికారుల చుట్టూ తిరిగినా పనులు కాలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శక పాలనతో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నాం. సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాం అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు ఇంటి వద్దకే అందించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ఎవరికీ ఎలాంటి అన్యాయం జరగకుండా అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని బీటెక్ రవి పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి - బీటెక్ రవి

### -నల్లపురెడ్డిపల్లె జడ్పీ పాఠశాలలో మంత్రులతో కలిసి ఆకస్మిక తనిఖీ



ప్రజాభూమి,పులివెందుల
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య త ఇస్తోందని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తెలిపారు. శుక్రవారం పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె ప్రభుత్వ జడ్పీ పాఠశాలను ఆయన రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, జిల్లా టీడీపీ అధ్యక్షులు భూపేష్ రెడ్డి లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మమేకమైన బీటెక్ రవి, విద్యాబోధన, సిలబస్ పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్లేగ్రౌండ్ అభివృద్ధి, బోర్‌వెల్‌కు మోటార్, పైప్ కనెక్షన్లు, హాస్టల్‌లో ఓపెన్ డార్మిటరీ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కిచెన్‌ను పరిశీలించిన అనంతరం మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు.విద్యారంగంలో మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిద్దే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని బీటెక్ రవి అన్నారు.

## శ్రీ రామ టెంపుల్, నగరిగుట్ట స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో మంత్రులతో కలిసి బీటెక్ రవి ఆకస్మిక తనిఖీ

### ప్రజా సమస్యలపై అధికారులకు ఆదేశాలు



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల నియోజకవర్గంలోని శ్రీ రామ టెంపుల్, నగరిగుట్ట స్వర్ణ గ్రామ కార్యాలయాలను శుక్రవారం పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి మంత్రులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పాల్గొన్నారు.గ్రామ కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్న బీటెక్ రవి, పట్టణంలో డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదేవిధంగా తల్లికి వందనం' నిధులు అందలేదని లబ్ధిదారులు తెలియజేయడంతో, ఎంఈవో ను ఫోన్‌లో సంప్రదించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా నిరంతరం పర్యవేక్షిస్తాం అని బీటెక్ రవి తెలిపారు.

## శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు

### - 29న స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం



ప్రజాభూమి, వేంపల్లె
శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే. శుభాష్ తెలిపారు. ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఉన్న శ్రీ స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆగమ సాంప్రదాయం ప్రకారం శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయంలో ఉంచి నిత్యపూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. అన్నప్రసాద వితరణకు సహకరించిన దాతల వివరాలను దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన బోర్డుపై నమోదు చేసి, వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి సత్కరించనున్నారు. శ్రావణమాసం సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. శ్రావణమాసం మూడో శనివారం అయిన ఆగస్టు 29న శ్రీ స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. ఎద్దుల కొండ మెట్ల మార్గాన్ని దాతల సహకారంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ పీవీ. రమణ, సభ్యులు రామయ్య, జ్యోతి, వెంకటసుబ్బమ్మ, వరలక్ష్మి, దేవస్థానం ముఖ్య అర్చకులు హరిప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్
శనివారం, ఆగష్టు 15, 2026


# మంగినపూడి బీచ్ తీరంలో 63 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహం పనుల పరిశీలన

**రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు పనుల పురోగతి పరిశీలన**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

వినాయక చవితి సందర్భంగా మంగినపూడి బీచ్ సాగర తీరంలో ఏర్పాటు చేస్తున్న 63 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహం పనులను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పరిశీలించారు.మహాగణపతి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించడానికి ముందు మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్, జిల్లా ఎస్పీ ఆర్. విద్యాసాగర్ నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ తదితరులతో కలిసి శుక్రవారం మంగినపూడి బీచ్ తీరాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న గణపతి విగ్రహ నిర్మాణ పనులను, పరిసర ప్రాంతాల్లో చేపడు తున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర విగ్రహ నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకా శం ఉన్నందున విగ్రహం ఏర్పాటు ప్రాంతంలో భద్రతా ప్రమాణాలు పాటించాలని, భక్తులకు ఎలాం టి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.63 అడుగుల ఎత్తైన మట్టి గణప తి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, పార్కింగ్, ట్రాఫిక్, భద్రత, అగ్నిమాపక తదితర ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ విగ్రహ నిర్మాణం, ఏర్పాటు ప్రాంతంలో నిర్మాణ భద్రత, భక్తుల రాకపోకలు, పారిశుద్ధ్యం తదితర అంశాలను ముందుగానే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూ చించారు.జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, భక్తుల రద్దీకి అనుగుణంగా భద్రత, ట్రాఫిక్ నియం త్రణ, పార్కింగ్, క్యూ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై పోలీస్ శాఖ తరపున చేపట్టనున్న ఏర్పాట్లను



వివరించారు.మహాగణపతి ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ పరిశీలనలో బందరు ఆర్డీఓ కే సాంబశివరావు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెహర్ బాబా ప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## మచిలీపట్నం ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో పెడన విద్యార్థులకు చేయూత

**80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా యూనిఫాం, క్రికెట్ కిట్ పంపిణీ**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

పెడన పట్టణంలోని బొడ్డు నాగయ్య జూనియర్ కళాశాల లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ భాగంగా మచిలీపట్నం ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు విద్యార్థులకు సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు.కళాశాల స్థల దాతలు బొడ్డు శ్యామల రావుగారి కోరిక మేరకు ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూర రామాంజనేయులు, కొప్పర్తి రవిశంకర్, పెరుమాళ్ళ మురళీధర్, బలభద్ర ప్రసాద్, సూరత్ శివ, మానేపల్లి పూర్ణ, మాటూరు పూర్ణ, సామా కిషోర్, ఉదయగిరి సతీష్, కాకరపర్తి అమర్, తమ్మన సోమనాథ్, ఆచారి, చలువది సుధీర్, తమ్మన విజయ, తమ్మన వినోద్, కంతేటి కిరణ్ కృష్ణ మోహన్ తదితర సభ్యులు హాజరై, సుమారు 25 వేల రూపాయల విలువ గల యూనిఫాంలుమరియు *క్రికెట్ కిట్ ను కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మీరు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. మీ విజయమే మాకు గర్వకారణం అని ఆకాంక్షించారు. సమాజానికి సేవ చేయడమే తమ లక్ష్యమని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బందరులో ఘనంగా 'హర్ గర్ తిరంగా' ర్యాలీ

**శ్రీ వాసవి ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో 100 అడుగుల భారీ జెండాతో ర్యాలీ**

**దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలన్న మంత్రి కొల్లు రవీంద్ర**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఈ రోజు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్న ప్రతి పౌరుడూ.. దేశ సమగ్రతకై కట్టుబడి ఉండాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలో శ్రీ వాసవి ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో 100 అడుగుల భారీ జెండా ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు గారు, కుంచె దుర్గాప్రసాద్ గారు ఇతర నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ పౌరులందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటం.. వేలాది మంది ప్రాణ త్యాగాల ఫలితం ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం. భారత దేశంలో స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్న ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్యం కోసం ఊపిరి వదిలిన వారికి కృతజ్ఞత చాటుకోవాలి. ప్రతి నిత్యం వారి పోరాటాన్ని గుర్తు చేసుకోవాలి. గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ లాంటి ఎంతో



మంది వీరుల త్యాగాలు స్మరించుకోవాలి. భవిష్యత్ తరాలకు ఆయా పోరాటాల గురించి వివరించాలని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## వెల్లివిరిసిన శ్రావణమాస వైభవం

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాస వైభవం వెల్లువిరిసింది. పార్వతీదేవి శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవార్లు కన్నుల పండుగగా దర్శనమిచ్చారు. అమ్మవార్లను రంగురంగుల పూలమాలలు ఆభరణాలతో అలంకరించారు. సామూహిక కుంకుమార్చనలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మవారికి ప్రీతికరమైన శ్రావణమాసంలో మొదటి శుక్రవారం కారణంగా మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఆలయ పాలకవర్గ అధ్యక్షులు మామిడి మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, ఉపాధ్యక్షులు సామా వెంకటలక్ష్మి కాంతారావు, కోశాధికారి ఉడత్తు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బైసాని హయగ్రీవ రావు అన్ని ఏర్పాట్లు చేశారు.





## అజాగ్రత్త నిర్లక్ష్యం అతివేగం వలనే అధిక రోడ్డు ప్రమాదాలు

**చల్లపల్లి సిఐ ఈశ్వరరావు**

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

రోడ్డు ప్రమాదాల కు ప్రధాన కారణం అజాగ్రత్త నిర్లక్ష్యం అతివేగమే కారణమని చల్లపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈశ్వరరావు తెలిపారు శుక్రవారం చల్లపల్లి విజయ క్రాంతి కాలేజీలో ఫ్రెషర్స్ డే నిర్వహించగా ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని సిఐ ఈశ్వరరావు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తెలియజేస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ వినియోగించాలని తెలుపుతూ హెల్మెట్ యొక్క ఉపయోగాలను తెలిపారు హెల్మెట్ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు రక్షణగా నిలుస్తుందని తెలుపుతూ బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు అజాగ్రత్త నిర్లక్ష్యం అతివేగమే రోడ్డు ప్రమాదాలు కారణమని తెలుపుతూ అధిక రోడ్డు ప్రమాదాలు నిర్లక్ష్యం అతివేగం వలన జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిఐ ఈశ్వరరావు ఘంటసాల ఎస్సై చందన చల్లపల్లి ఎస్సై దుర్గ ఆంజనేయులు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో నిలవడంతోపాటు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో నిలవాలి

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ



విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో నిలిచి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో నిలవాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు శుక్రవారం చల్లపల్లి విజయ క్రాంతి కాలేజీ లో ఫ్రెషర్స్ డే ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో నిలవడం ద్వారా చదువుకున్న కళాశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గౌరవం లభిస్తుందని తెలిపారు విద్య ఉంటేనే గౌరవం ఉంటుందని తెలుపుతూ ఎక్కడైనా ఉండగలుగుతారని చెప్పారు చెడు అలవాట్లను అలవర్చుకోకుండా క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగా ప్రతి ఒక్కరు ఎదగాలని సూచించారు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలను అలవర్చుకోవడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని వారు పేర్కొన్నారు.

సెల్ ఫోన్ అవసరానికి మాత్రమే వినియోగించాలని తెలుపుతూ సెల్ఫోన్ వలన కలుగు ప్రమాదాలను వివరించారు విద్యార్థినిలు తెలియని కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులకు సమాచారం అందించాలన్నారు నేడు జరుగుతున్న మహిళలపై దాడులు అత్యాచార సంఘటనలను తెలియజేస్తూ విద్యార్థినులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు యువత గంజాయి మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని తెలుపుతూ వాటికి బానిసలైన ఎందరో ఎదుర్కొను ఇబ్బందులను వివరించారు ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలను ప్రదర్శించారు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి చల్లపల్లి మాజీ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ఏఎంసి చైర్మన్ కనకదుర్గ చల్లపల్లి జడ్పీటిసి



రాజులపాటి కళ్యాణి చల్లపల్లి ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీరామ్ అశ్విని కుమార్ చల్లపల్లి సిఐ ఈశ్వర రావు ఘంటసాల ఎస్సై చందన చల్లపల్లి ఎస్సై దుర్గ ఆంజ నేయుల ను విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఉమా మహేశ్వరరావు చల్లపల్లి విజయ క్రాంతి కాలేజ్ ప్రిన్సిపాల్ దుట్ట శివరాం ప్రసాద్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మంగినపూడి బీచ్‌లో మహాగణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించిన మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మంగినపూడి బీచ్ సాగర తీరంలో 63 అడు గుల ఎత్తైన మహాగణపతి విగ్రహంతో నిర్వ హించను న్న ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదే శించారు.శుక్రవారం మధ్యాహ్నం మచిలీపట్నంలోని రహదారులు, భవనాల అతిథి గృహం లో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్‌తో కలిసి దేవాదాయ, రెవెన్యూ, జిల్లా పంచాయతీ, మున్సి పల్, ఆర్‌డబ్ల్యూఎస్, గృహ నిర్మాణ, మత్స్య, విద్యుత్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఉత్సవాల ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్షించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో మంగినపూడి బీచ్ తీరంలో 63 అడుగుల ఎత్తైన మహాగణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉత్స వాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఇది అత్యంత ఎత్తైన మహాగణపతి విగ్రహంగా నిలవ



నుందని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్యం, తాగునీరు, పార్కింగ్, భద్రత, నిరంతరాయ విద్యుత్ సరఫరా, అగ్ని మాపక తదితర అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచిం చారు.జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్ మాట్లా డుతూ భారీగా భక్తులు తరలివ చ్చే అవకాశం ఉన్నందున ఈ కార్యక్రమాన్ని సాధారణ పండుగగా కాకుండా పర్యాటక కార్యక్రమంగా భావించి సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమానికి ముందు, కార్యక్రమం జరిగే సమయంలో, అనంతరం కూడా బీచ్ పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు.మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలు సమన్వయంతో పనిచేస్తూ బీచ్ క్లీనింగ్ డ్రైవ్ తరహాలో ప్రత్యేక పారిశుద్ధ్య బృందాలను ఏర్పాటు చేయాలని, ఉత్సవాలు జరిగే కనీసం ఏడు రోజుల వ్యవధిలో చెత్తను ఎప్పటికప్పుడు సేకరించి తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా డస్ట్‌బిన్లు, పారిశుద్ధ్య సిబ్బంది, అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.

## భారత్ అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోంది: విక్కుర్తి





ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

మోపిదేవి ఎంపీపీ రావి దుర్గవాణి, మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం మోపిదేవి ప్రధాన వీధుల్లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓ రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో మోపిదేవి జడ్పీ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, మండల పరిషత్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాలను చేతబూని దేశభక్తి గీతాలు ఆలపిస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొ న్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు పాల్గొని ప్రసం గించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ



స్మరించుకోవాలని అన్నారు. మహోన్నతులైన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభిం చిందని విక్కుర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. వారి స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నేడు భారతదేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తూ అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోంద న్నారు.యాపిల్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత దిగ్గజ సంస్థల్లో భారతీయులు ఉన్నత స్థానాల్లో రాణించడం దేశ ప్రజల ప్రతిభ, మేధస్సుకు నిదర్శనమని అన్నారు. భారతీయుల ప్రతిభకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని పేర్కొన్నారు.భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం యువతకు గొప్ప ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని దేశ ప్రగతికి తోడ్పడాలని సూచించారు. ప్రపంచంలోనే గొప్ప నాగరికత, ఘనమైన చరిత్ర కలిగిన దేశాల్లో భారతదేశం ఒకటని, భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశం గొప్పతనమని అన్నారు.శాంతి, సాంకేతికత, ఆర్థికాభివృద్ధి, విజ్ఞాన రంగాల్లో భారత్ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుంటోందని విక్కుర్తి శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విక్కుర్తి రాంబాబు,ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, ఎండీఓ జంగం స్వర్ణభారతి, మండల టీడీపీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్‌రావు, ఎంఈఓ గోపాల్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చందన రంగారావు, డోకిపర్తి బాలకోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి, ఎస్ఐ పామర్తి గౌతమ్‌కుమార్, నీటి సంఘం అధ్యక్షులు వేములపల్లి పిచ్చేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు కొమ్ము పవన్‌కుమార్, టీడీపీ నాయకులు పరుచూరి దుర్గాప్రసాద్, తెలుగు మహిళ నాయకురాలు వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677